సంపుటి-7, సంచిక-4
15వ శాసన సభ
సమావేశము-VII

వెల : రూ.17-00
18 నవంబర్, 2021
గురువారం
(శక సంవత్సరము-1943
కార్తీకం-14)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT
విషయ సూచిక

క్రమసంఖ్య విషయం పేజీ నం.

1. సభ ప్రారంభం (ఉ. గం. 9.00 లకు) ... 01-01
2. శ్రీమతి దాసరి సుధచే ప్రమాణ స్వీకారం ... 01-01
3. సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు ... 02-05
4. సభా కార్యక్రమం - వాయిదా తీర్మానం ... 05-05
5. సంతాప ప్రతిపాదనలు ... 06-08
6. మహిళా సాధికారతపై లఘు చర్చ ... 08-72
7. సభ వాయిదా (సా.గం. 4.18 ని.లకు) ... 72-72

J.No. 66-21

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి : శ్రీ తమ్మినేని సీతారాం

గౌరవ ఉప సభాపతి : శ్రీ కోన రఘుపతి

కార్యదర్శి : శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు

ఉప కార్యదర్శులు : శ్రీ ఎం. విజయరాజు
: శ్రీ పి.వి. సుబ్బారెడ్డి
: శ్రీ కె. రాజకుమార్
: శ్రీమతి ఆర్. వనితా రాణి

సహాయ కార్యదర్శులు : శ్రీ కె. వెంకటేశ్వరరావు
: శ్రీ డి. జగన్‌మోహన్‌రావు
: శ్రీమతి కె. భారతి
: శ్రీమతి డి. విజయ కుమారి
: శ్రీమతి జి. భారత లక్ష్మి
: శ్రీ ఆర్. శ్రీనివాసరావు
: శ్రీమతి వై.వి. రజని
: శ్రీ వి. విశ్వనాథం
: శ్రీ ఎం. ఈశ్వరరావు
: శ్రీమతి ఎన్. ఇందిరా కుమారి

చీఫ్ రిపోర్టర్ : శ్రీమతి ఆర్. ఎస్. శైలజ

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

VELAGAPUDI, AMARAVATI

Thursday, the 18th November, 2021

***

(The House assembled at 9.00am with the Hon'ble Speaker in the Chair)

(Before the commencement of the Proceedings of the House, the National Anthem was played and the entire House stood in respect)

***

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): కడప జిల్లా, బద్వేలు నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపొందిన శ్రీమతి దాసరి సుధ ఇప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారు.

శ్రీమతి దాసరి సుధ (SMT. DASARI SUDHA) (బద్వేలు): దాసరి సుధ అనే నేను శాసనసభ సభ్యురాలిగా ఎన్నిక అయినందున, శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతాననీ, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడుతాననీ, నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధా సక్తులతో నిర్వహిస్తాననీ, దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యురాలినైన దాసరి సుధ అనే నేను సభ నియమాలకు కట్టుబడి ఉంటానని, వాటిని అనుసరిస్తానని, సభ మర్యాదలను పాటిస్తానని, సంప్రదాయాలను గౌరవిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

(అనంతరం ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): కంగ్రాట్యులేషన్స్.

(సభ్యుల పేర్ల పట్టికలో సంతకం చేసిన పిమ్మట శ్రీమతి దాసరి సుధ గౌరవ సభాపతి వద్దకు వెళ్లి అభివాదం చేశారు)

MR.SPEAKER: All the Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. A copy of the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.20 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.15 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

3. The copies of:

i) The Andhra Pradesh Agricultural Land (Conversion for NonAgricultural Purposes) (Amendment) Ordinance, 2021 (A.P.Ordinance No.7 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

ii) The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Ordinance, 2021 (A.P.Ordinance No.8 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

iii) The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.16 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

4. The copies of :

i) The Andhra Pradesh Panchayat Raj (Amendment) Ordinance, 2021 (A.P.Ordinance No.9 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

ii) The Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.18 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

5. The copies of :

i) The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.10 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

ii) The Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.11 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

iii) The Andhra Pradesh Education (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.12 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

6. The copies of :

i) The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.13 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

ii)The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.14 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

7. A copy of the Andhra Pradesh Bovine Breeding (Regulation of Production & Sale of Bovine Semen and Artificial Insemination Services) Ordinance, 2021 (A.P.

Ordinance No.17 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

8. A copy of the Municipal Corporations (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.19 of 2021), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

9. The copies of the 2nd and 3rd Annual Reports of the Andhra Pradesh State Beverages Corporation Limited for the years 2016-17 and 2017-18, as required under section 101(1) of the Companies Act, 2013.

10. A copy of the Annual Report of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year 2019-2020, as required under section 395 (1)(3) of the Companies Act, 2013.

11. The copies of:

i) 43rd Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2019-20, as required under section 394 of the Companies Act, 2013.

ii) 51st Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year 2019-20, as required under section 394 of the Companies Act, 2013.

12. The copies of

i) 22nd, 23rd, 24th and 25th Annual Reports of the Andhra Pradesh Urban Finance and Infrastructure Development Corporation Limited for the Financial Years 2014-15, 2015-16, 2016-17 and 2017-18 as required under section 395 of the Companies Act, 2013, along with reasons for delay.

ii) Audit Reports on the Accounts of the Andhra Pradesh Real Estate Regulatory Authority (AP RERA) for the Financial Years 2017-18 and 2018-19, as required under section 78 of the Real Estate (Regulation and Development) Act, 2016.

13. The copies of the 44th and 45th Annual Reports of the Andhra Pradesh State Police Housing Corporation Limited for the years 2014-15 and 2015-16, as required under section 619A(3) of the Companies Act, 1956, along with reasons for delay.

14. The copies of the Notifications of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017, as required under sections 166 & 172(2) of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017:

1	G.O.Ms.No.371 Revenue (CT-II) Department Dt. 15.12.2020
2	G.O.Ms.No.376 Revenue (CT-II) Department Dt. 17.12.2020
3	G.O.Ms.No.377 Revenue (CT-II) Department Dt. 17.12.2020
4	G.O.Ms.No.396 Revenue (CT-II) Department Dt. 29.12.2020
5	G.O.Ms.No.06 Revenue (CT-II) Department Dt. 07.01.2021
6	G.O.Ms.No.19 Revenue (CT-II) Department Dt. 04.02.2021

7	G.O.Ms.No.20 Revenue (CT-II) Department Dt. 04.02.2021
8	G.O.Ms.No.21 Revenue (CT-II) Department Dt. 04.02.2021
9	G.O.Ms.No.22 Revenue (CT-II) Department Dt. 04.02.2021
10	G.O.Ms.No.31 Revenue (CT-II) Department Dt. 15.02. 2021
11	G.O.Ms.No.32 Revenue (CT-II) Department Dt. 15.02. 2021
12	G.O.Ms.No.60 Revenue (CT-II) Department Dt. 08.03.2021
13	G.O.Ms.No.67 Revenue (CT-II) Department Dt. 16.03. 2021
14	G.O.Ms.No.68 Revenue (CT-II) Department Dt. 16.03. 2021
15	G.O.Ms.No.83 Revenue (CT-II) Department Dt. 01.04.2021
16	G.O.Ms.No.84 Revenue (CT-II) Department Dt. 01.04.2021
17	G.O.Ms.No.126 Revenue (CT-II) Department Dt. 15.06.2021
18	G.O.Ms.No.127Revenue (CT-II) Department Dt. 15.06.2021
19	G.O.Ms.No.128 Revenue (CT-II) Department Dt. 15.06.2021
20	G.O.Ms.No.129 Revenue (CT-II) Department Dt. 15.06.2021
21	G.O.Ms.No.137 Revenue (CT-II) Department Dt. 18.06.2021
22	G.O.Ms.No.138 Revenue (CT-II) Department Dt. 18.06.2021
23	G.O.Ms.No.139 Revenue (CT-II) Department Dt. 18.06.2021
24	G.O.Ms.No.140 Revenue (CT-II) Department Dt. 18.06.2021
25	G.O.Ms.No.174 Revenue (CT-II) Department Dt. 14.07.2021
26	G.O.Ms.No.179 Revenue (CT-II) Department Dt. 19.07.2021
27	G.O.Ms.No.180 Revenue (CT-II) Department Dt. 19.07.2021
28	G.O.Ms.No.182 Revenue (CT-II) Department Dt. 20.07.2021
29	G.O.Ms.No.183 Revenue (CT-II) Department Dt. 20.07.2021
30	G.O.Ms.No.195 Revenue (CT-II) Department Dt. 27.07.2021
31	G.O.Ms.No.196 Revenue (CT-II) Department Dt. 27.07.2021
32	G.O.Ms.No.202 Revenue (CT-II) Department Dt. 02.08.2021
33	G.O.Ms.No.203 Revenue (CT-II) Department Dt. 02.08.2021
34	G.O.Ms.No.204 Revenue (CT-II) Department Dt. 02.08.2021
35	G.O.Ms.No.205 Revenue (CT-II) Department Dt. 03.08.2021
36	G.O.Ms.No.206 Revenue (CT-II) Department Dt. 03.08.2021
37	G.O.Ms.No.207 Revenue (CT-II) Department Dt. 03.08.2021
38	G.O.Ms.No.208 Revenue (CT-II) Department Dt. 03.08.2021
39	G.O.Ms.No.209 Revenue (CT-II) Department Dt. 04.08.2021
40	G.O.Ms.No.222 Revenue (CT-II) Department Dt. 18.08.2021
41	G.O.Ms.No.223 Revenue (CT-II) Department Dt. 18.08.2021
42	G.O.Ms.No.250 Revenue (CT-II) Department Dt. 17.09.2021
43	G.O.Ms.No.254 Revenue (CT-II) Department Dt. 22.09.2021
44	G.O.Ms.No.255 Revenue (CT-II) Department Dt. 22.09.2021
45	G.O.Ms.No.293 Revenue (CT-II) Department Dt. 25.10.2021
46	G.O.Ms.No.294 Revenue (CT-II) Department Dt. 26.10.2021
47	G.O.Ms.No.298 Revenue (CT-II) Department Dt. 28.10.2021
48	G.O.Ms.No.299 Revenue (CT-II) Department Dt. 28.10.2021
49	G.O.Ms.No.304 Revenue (CT-II) Department Dt. 03.11.2021
50	G.O.Ms.No.305 Revenue (CT-II) Department Dt. 05.11.2021
51	G.O.Ms.No.311 Revenue (CT-II) Department Dt. 08.11.2021

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు, డా. నిమ్మల రామానాయుడు మరి కొంతమంది సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి స్పీకర్‌గారూ, రాష్ట్రంలో పెరిగిపోతున్న పెట్రోలు, డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరల గురించి వాయిదా తీర్మానం ఇచ్చాము సార్, చదవండి సార్ అన్నారు.)

దయచేసి కూర్చోండి. వాయిదా తీర్మానం చదువుతాను, కూర్చోండి.

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు, డా. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ తాము ఇచ్చిన వాయిదా తీర్మానం చదవండి సార్ అన్నారు)

అంటే, మీరు ఏమి చదవమంటే అది చదివి ఇక్కడ నేను బిజినెస్ నడపాలా? మీరు కూర్చోండి.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ సంప్రదాయాలు పాటించండి అన్నారు)

సంప్రదాయాలు నాకు తెలుసు. I know how to observe the conventions and customs on the Floor of the August House, దయచేసి ముందు మీరు కూర్చోండి..

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ వాయిదా తీర్మానం అలౌ చేస్తున్నారా లేదా చెప్పాల్సిన అవసరం ఉంది కదా సార్ అన్నారు)

ముందు మీరు కూర్చోండి, నేను వాయిదా తీర్మానం చదువుతాను అంటున్నాను. ఏంటిది, ఎప్పుడూ లేని ఇలాంటి ఆచారాలు?

(ప్రతిపక్ష సభ్యులు మీకు షరతులు పెడుతున్నారు సార్ అని రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పేర్ని వెంకట్రామయ్య అన్నారు)

(ప్రతిపక్ష సభ్యులు కూర్చున్నారు)

వాయిదా తీర్మానం

రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరల గురించి శ్రీ అనగాని సత్యప్రసాద్ మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(ప్రతిపక్ష సభ్యులు తమ సీట్ల వద్ద నిలబడి ఏంటి సార్ ఇది అంటూ అభ్యంతరం తెలిపారు. అనంతరం, వాయిదా తీర్మానం తిరస్కరించినందుకు నిరసనగా ప్రతిపక్ష సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

సంతాప ప్రతిపాదనలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎం. అబ్దుల్ అజీజ్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ ఎం. అబ్దుల్ అజీజ్ గారు 1978-83 సంవత్సర కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021వ సంవత్సరం మే 21వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎ. రామిరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ ఎ. రామిరెడ్డి గారు 1967-72 సంవత్సర కాలంలో గుంటూరు జిల్లా దుగ్గిరాల శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021వ సంవత్సరం మే 31వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పి. కృష్ణమూర్తి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ పి. కృష్ణమూర్తి గారు 1985-89 సంవత్సర కాలంలో తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021వ సంవత్సరం జూన్ 8వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పి. రంగనాయకులు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ పి. రంగనాయకులు గారు 1983-84 మరియు 2004-2009 సంవత్సరాల కాలంలో అనంతపురం జిల్లా హిందూపూర్ శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021వ సంవత్సరం జూలై 2వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వంకా శ్రీనివాసరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ వంకా శ్రీనివాసరావు గారు 1999-2004 సంవత్సర కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021వ సంవత్సరం జూలై 13వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ టి. వెంకయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ టి. వెంకయ్య గారు 1989-1994 సంవత్సర కాలంలో గుంటూరు జిల్లా తాడికొండ శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021వ సంవత్సరం ఆగస్టు 19వ తేదీన మరణించారు.

ఉ.9.10

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ డి.పేరయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ డి.పేరయ్య గారు 1972-78 సంవత్సర కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా ఉండి శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021వ సంవత్సరం ఆగస్టు 25వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పిన్నెల్లి లక్ష్మారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ పిన్నెల్లి లక్ష్మారెడ్డి గారు 2004-2009 సంవత్సర కాలంలో గుంటూరు జిల్లా మాచర్ల శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021వ సంవత్సరం సెప్టెంబర్ 24వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎం.వి.రమణా రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ ఎం.వి.రమణా రెడ్డి గారు 1983-84 సంవత్సర కాలంలో కడప జిల్లా ప్రొద్దుటూరు శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2021వ సంవత్సరం సెప్టెంబర్ 29వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు డా.ఎస్.పిచ్చిరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ డా.ఎస్.పిచ్చిరెడ్డి గారు 1989-94 మరియు 1999-2004 సంవత్సర కాలంలో ప్రకాశం జిల్లా దర్శి శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2001వ సంవత్సరం అక్టోబర్ 14వ తేదీన మరణించారు.

వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ వారి మృతికి సంతాపంగా కొద్ది సేపు మౌనం పాటిద్దాం.

(అనంతరం సభలోని సభ్యులందరూ తమ స్థానాల నుండి లేచి నిలబడి కొద్దిసేపు మౌనం పాటించారు)

Now the House is adjourned for tea break.

(The House then adjourned at 9.12 AM)

మ.12.10

(స్వల్పవిరామానంతరం సభ తిరిగి మ.12.16 ని.లకు ప్రారంభమైంది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now, let us take up short discussion on Women Empowerment.

శ్రీమతి తానేటి వనిత (SMT. THANETI VANITHA) (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి): అధ్యక్షా, ఈరోజు మహిళా సాధికారతపై మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు మరియు గౌరవ ముఖ్యమంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మహిళా సాధికారత

రాష్ట్రంలోని మహిళలకు ఉపాధి, విద్య, ఆరోగ్యం మరియు మొత్తం ఆర్థికాభివృద్ధిలో మెరుగైన అవకాశాలను అందించడం ద్వారా వారి సంక్షేమం మరియు సాధికారత కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

- అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుని సంతృప్త స్థాయికి చేర్చడమే సంక్షేమ లక్ష్యం.
- ఎంపిక ప్రక్రియలో పారదర్శకత
  - గ్రామ /వార్డు వాలంటీర్లు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికలో పాల్గొంటారు.
  - గ్రామ/వార్డు సెక్రటేరియట్‌లు పౌరుల అవసరాలకు 1 స్టాప్ షాప్‌గా పనిచేస్తాయి.
  - ఎంపికను పర్యవేక్షించడానికి సామాజిక తనిఖీ ప్రక్రియ.
  - నిరంతర సామాజిక తనిఖీ కోసం పథకం మార్గదర్శకాలు మరియు లబ్ధిదారుల జాబితా యొక్క శాశ్వత ప్రదర్శన.
- గత ప్రభుత్వ హయంలో ఎంపికను నిర్దేశించిన జన్మభూమి కమిటీల్లో వలే రాజకీయ జోక్యానికి ఆస్కారం లేదు.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

- లబ్ధిదారుని ఎంపికలో లేదా చెల్లింపులో అవినీతికి ఆస్కారం లేదు, ఎందుకంటే ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (DBT) ద్వారా లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాలో మొత్తం నేరుగా జమ చేయబడుతుంది.
- మతం, కులం, ప్రాంతం లేదా రాజకీయ అనుబంధాల ఆధారంగా వివక్ష లేదు.
- మహిళా సాధికారతను సాధించేందుకు ప్రభుత్వం అనేక ముఖ్యమైన కార్యక్రమాలను అమలు చేస్తోంది.

1. జగనన్న అమ్మఒడి ః

- తల్లిదండ్రుల పేదరికం వారి పిల్లల చదువుకు ఆటంకం కలిగించకుండా చూసేందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "జగనన్న అమ్మఒడి" అనే ప్రత్యేకమైన మరియు వినూత్న పథకాన్ని ప్రారంభించింది.
- "జగనన్న అమ్మఒడి" కింద అన్ని గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలో I నుండి XII వరకు చదువుతున్న ఆ కుటుంబంలోని పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబానికి చెందిన

పేద మరియు నిరుపేద తల్లులు లేదా గుర్తింపు పొందిన సంరక్షకులకు సంవత్సరానికి 15,000 ఇవ్వబడుతుంది.

- ❖ దీని ఫలితంగా మరియు విద్యలో అనేక ఇతర సంస్కరణల ఫలితంగా, పాఠశాలకు వెళ్లే పిల్లల సంఖ్య 73.06 లక్షలకు పెరిగింది. 2.63 లక్షల పెంపు.
- ❖ ఇప్పటివరకు రూ.44.5లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ. 13,022కోట్లు జమ చేయడంతో దాదాపు 84లక్షల మంది చిన్నారులకు లబ్ధి చేకూరుతోంది.

మ.12.20

(2) వైఎస్ఆర్ ఆసరా పథకం

- ➢ "నవరత్నాలు" పథకాల అమలులో భాగంగా, మొత్తం స్వయం సహాయక సంఘాల రుణాన్ని తిరిగి చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాలుగు సమాన వాయిదాలలో తేది:11.04.2019 నాటికి 7.97 లక్షల స్వయం సహాయక సంఘాలలో 78.76 లక్షల సభ్యులకు సంబంధించి రూ.25,516.56 కోట్లుగా నిర్ణయించింది.

(ప్రతిపక్షసభ్యులు శ్రీ అచ్చెన్నాయుడు మాట్లాడుతూ స్టేట్‌మెంట్‌లో ఉన్నదే మంత్రిగారు చదువుతున్నారని అన్నారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): (అచ్చెన్నాయుడు గారిని ఉద్దేశించి) మీకు కొద్దిగా ఓపిక ఉండాలి.

(సభ్యులచే అంతరాయం)

మినిస్టర్‌ను స్టేట్‌మెంట్ ఇవ్వనివ్వరా? వారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మాట్లాడండి.

శ్రీమతి తానేటి వనిత (SMT. THANETI VANITHA): ఈ చర్య మహిళా సాధికారత ప్రయత్నాలను మెరుగుపరుస్తుంది. బలోపేతం చేస్తుంది మరియు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని పేద SHG మహిళల ఆర్థికాభివృద్ధిని బలోపేతం చేస్తుంది.

- ➢ ఈ పథకాన్ని గౌరవనీయులైన ముఖ్యమంత్రి 11 సెప్టెంబర్ 2020న ప్రారంభించారు మరియు మొదటి విడతలో రూ.6,318.76కోట్లు 7.87 లక్షల స్వయం సహాయక సంఘాలకు ప్రయోజనం చేకూర్చాయి మరియు 2వ విడత మొత్తం రూ.6,439.52 కోట్లు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో 7.97 లక్షల స్వయం సహాయక సంఘాలకు ప్రయోజనం చేకూర్చాయి.
- ➢ ఇప్పటివరకు 78.75 లక్షల స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రయోజనం చేకూర్చే 7.97 లక్షల స్వయం సహాయక సంఘాలకు రూ.12,750 కోట్లు విడుదలయ్యాయి.

- నాన్ పెర్ఫార్మింగ్ అసెట్ (NPA) గ్రూపులుగా మారిన సమూహాల శాతం గత పాలనలో 18శాతం అత్యధిక శాతంగా ఉంది మరియు ప్రస్తుతం ఇది 1శాతం కంటే తక్కువకు తగ్గింది. అంటే గత ప్రభుత్వంలో వారు ఋణమాఫీ చేస్తామని చెప్పి చెయ్యలేకపోవడం వల్ల ఈ స్వయం సహాయక సంఘాల యొక్క పరిస్థితి చాలా దారుణంగా పడిపోయింది. ఆ పరిస్థితి నుండి మన ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఋణమాఫీ వలన వాళ్లు మళ్లీ కోలుకోగలిగిన పరిస్థితికి వచ్చారు. ఇది గొప్ప ఘనత.
- గత ప్రభుత్వ విధానం కారణంగా పెద్ద సంఖ్యలో C మరియు D గ్రూపులుగా మారినప్పటికీ వాటి గ్రేడింగ్‌ను మెరుగుపరుచుకోవడం వలన ప్రస్తుతం C/Dలో గ్రూపుల సంఖ్య 1శాతం కంటే తక్కువకు తగ్గింది.

(3) వైఎస్ఆర్ చేయూత పథకం

- వైఎస్ఆర్ చేయూత అనేది ఒక ప్రత్యేక సంక్షేమ కార్యక్రమం. దీని కింద మహిళా లబ్ధిదారులను సామాజిక మరియు ఆర్థిక సాధికారత వైపు మళ్లించేందుకు ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ వర్గాలకు చెందిన 45-60 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు రూ.75,000 (4 ఏళ్లలోపు) అందించబడుతుంది.
- ఈ పథకాన్ని గౌరవనీయులైన ముఖ్యమంత్రి 12 ఆగస్టు 2020న అధికారికంగా ప్రారంభించారు.
- ఇప్పటివరకు 24.55 లక్షల మంది లబ్ధిదారులకు రూ.8,943.53 కోట్లు విడుదలయ్యాయి.
- ఈ పథకం కింద, మొదటి సంవత్సరంలో అమూల్, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్, ITC లిమిటెడ్, ప్రోక్టర్ అండ్ గ్యాంబుల్ వంటి బహుళజాతి కంపెనీలతో డెయిరీ, రిటైల్ వ్యాపారం, శానిటరీ నాప్‌కిన్లు మరియు మాంసం ఎగుమతిలో గుర్తించబడిన లబ్ధిదారులకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం భాగస్వామ్యం కుదుర్చుకుంది. భాగస్వాములు పాడి రైతులకు పశువుల పెంపకం, పాల సేకరణ మరియు ఆరోగ్య సేవలు, కిరాణా షాపుల స్థాపనలో సహాయం చేయడం ద్వారా లబ్ధిదారులకు మద్దతు ఇస్తారు.
- రిటైల్ వ్యాపారం (గ్రామీణ) అమలు స్థితిః
  - రిటైల్ మరియు ఇతరం దుకాణాలు స్థాపనః1,10,000
  - ఆర్థిక మద్దతు అందించబడిందిఃరూ.438.75కోట్లు
- పశుసంవర్ధక స్థితి
  - ఆవు మరియు గేదె యూనిట్లు
    - గ్రౌన్డెడ్ యూనిట్లుః134103
    - ఆర్థిక మద్దతు అందించబడిందిః రూ.757.80కోట్లు

  - సగటు ఒక్కో కుటుంబానికి అదనపు ఆదాయంః రూ.8000/-
  - అదనపు ఆదాయంః రూ.107.28కోట్లు

- ○ గొర్రె మరియు మేక యూనిట్లు
  - గ్రౌన్డేడ్ యూనిట్లుః82556
  - ఆర్థిక మద్దతు అందించబడిందిః రూ.458.82కోట్లు
  - సగటు ఒక్క కుటుంబానికి అదనపు ఆదాయంః రూ.6000/-
  - అదనపు ఆదాయంః రూ.49.53కోట్లు

(4)వైఎస్ఆర్ కాపు నేస్తం

- ప్రతి సంవత్సరం రూ.15,000/- చొప్పున 5 సంవత్సరాల వ్యవధిలో కాపు సామాజిక వర్గానికి చెందిన (కాపు, తెలగ, బలిజ మరియు ఒంటరి ఉపకులాలు) మహిళలకు రూ.75,000/- ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవనోపాధి అవకాశాలు మరియు జీవన ప్రమాణాలను పెంపొందించడం కోసం 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల కాపు స్త్రీలను ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుంది.
- 3,27,862 మంది కాపు మహిళల ప్రయోజనం కోసం రూ.981.88కోట్లు వెచ్చించారు. ఈ విధంగా అగ్రకులాలలో ఉన్న మహిళలకు కూడా సపోర్ట్ ఇవ్వడం జరుగుతుంది.

(5) జగనన్న వసతి దీవెన

- జగనన్న వసతి దీవెన పథకం యొక్క లక్ష్యం అర్హులైన విద్యార్థులకు ఆహారం, ప్రయాణ మరియు హాస్టల్ ఖర్చుల కోసం సహాయం అందించడం.
- దేశంలోనే మొట్టమొదటిసారిగా మా ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రెండు వాయిదాలలో రూ.10,000లు ఐటీఐ విద్యార్థులకు, రూ.15,000లు పాలిటెక్నిక్ విద్యార్థులకు, రూ.20,000లు డిగ్రీ మరియు ఇతర కోర్సులను అభ్యసించే వారికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది.
- కుటుంబంలోని అర్హులైన విద్యార్థులందరికీ వారి సంఖ్యతో సంబంధం లేకుండా ఈ సౌకర్యం వర్తింపజేయబడింది.
- మొత్తం నేరుగా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతుంది.
- అర్హులైన విద్యార్థుల 15,56,956 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.2269.93కోట్లు జమ చేయబడ్డాయి.

(6) జగనన్న విద్యా దీవెన పథకం

- దేశంలోనే మొదటిసారిగా మన రాష్ట్రప్రభుత్వం ప్రతీ పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలనే గొప్ప సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం క్రింద అర్హులైన ప్రతీ విద్యార్థికి సంబంధించిన మొత్తం ఫీజును వారి తల్లుల ఖాతాలలో ఎటువంటి బకాయిలు లేకుండా ప్రతీ మూడు నెలలకు ఒకసారి చెల్లించడం జరుగుతుంది. దీని ద్వారా తల్లిదండ్రులకు తమ పిల్లల చదువులపై బాధ్యతతో పాటు కళాశాలలో ఉండేటటువంటి సౌకర్యాలపై పర్యవేక్షణ కూడా మరింత పెరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ వలన మహానేత దివంగత డా.రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకోవడం జరిగింది. తరువాత కాలంలో తరువాత ప్రభుత్వాలలో ఈ పథకానికి తూట్లు పొడిచి తల్లిదండ్రుల మీద భారం మోపారు.

మ.12.30

అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఫీజు రీయింబర్స్‌మెంటుకి సంబంధించి గత ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1800 కోట్లు కలుపుకుని మొత్తం రూ.5573.12 కోట్లు 18,80,934 మంది లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంటు ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు పెద్ద పెద్ద చదువులు చదువుకుని వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడుతున్నారు.

వైఎస్ఆర్ పెన్షన్ కానుకః

మొత్తం 61.73 లక్షల మంది పెన్షనర్లలో 36.7 లక్షల మంది మహిళా లబ్ధిదారులకు రూ.21,899 కోట్లు ఓల్డేజ్ పెన్షన్, చేనేత కార్మికులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, డప్పు కళాకారులు, అభయహస్తం, కళాకారులకు పెన్షన్లు, సైనిక్ సంక్షేమ పెన్షన్లు, రోగులకు ఆరోగ్య పింఛన్లు మొదలైన వాటికి చెల్లిస్తున్నారు.

వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకంః

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలు తీసుకున్న ఋణాలను సక్రమంగా తిరిగి చెల్లించే విధానాన్ని ప్రోత్సహించడానికి, వారిపై వడ్డీ భారాన్ని తగ్గించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, గౌరవనీయులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఏప్రిల్ 24, 2020న ప్రారంభించడం జరిగింది.

ఇప్పటివరకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి 98 లక్షల స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు గత రెండు ఆర్థిక సంవత్సరాల కాలంలో 2,354.22 కోట్ల రూపాయలను ఈ పథకం క్రింద విడుదల చేయడం జరిగింది.

బ్యాంకు లింకేజీ

ఎస్‌హెచ్‌జి బ్యాంక్ లింకేజ్ ప్రోగ్రాం – పేద కుటుంబాలు తక్కువ వడ్డీ రేటుతో ఎఎస్‌హెచ్‌జిలలో వారి సభ్యత్వం ద్వారా వారి ఇంటి వద్దే తగిన లాంఛనప్రాయ క్రెడిట్‌ను పొందేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్‌హెచ్‌జి బ్యాంకు-లింకేజీ వృద్ధి అసాధారణమైనది. ఎస్‌హెచ్‌జి బ్యాంక్ లింకేజీ ప్రోగ్రామ్ కింద 99 శాతం రికవరీతో 30 శాతం జాతీయ వాటాతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. వార్షిక బ్యాంకు లింకేజీ పంపిణీతో దాదాపు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో రూ.20,000 కోట్లు పంపిణీ చేయడం జరిగింది.

ఫైనాన్షియల్ ఇయర్ 2019-20: 5,98,905 స్వయం సహాయక సంఘాలకు రూ.21,521.94 కోట్లు పంపిణీ చేయబడ్డాయి.

ఫైనాన్షియల్ ఇయర్ 2020-21: 7,18,831 స్వయం సహాయక సంఘాలకు రూ.21,392.41 కోట్లు పంపిణీ చేయబడ్డాయి.

ఫైనాన్షియల్ ఇయర్ 2021-22: అక్టోబర్, 2021 వరకు 2,21,360 స్వయం సహాయక సంఘాలకు రూ.11,129.37 కోట్లు పంపిణీ చేయబడ్డాయి.

మహిళా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద 30.22 లక్షల ఇళ్ల పట్టాలను మహిళా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కుల, మతాలతో సంబంధం లేకుండా దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న ఇళ్లులేని పేదలందరూ ఈ కార్యక్రమం క్రింద ఇంటి స్థలాలకు అర్హులు. హౌస్ సైటు పరిమాణం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు మరియు పట్టణ ప్రాంతాల్లో 1.0 సెంటు.

30,22,834 మంది లబ్ధిదారులు ఇంటి స్థలాల కార్యక్రమం ద్వారా లబ్ధి పొందేందుకు గుర్తించబడ్డారు. వీరిలో 6,20,507 మంది ఎస్సీ, 1,79,161 మంది ఎస్టీ, 16,79,866 మంది బీసీ వర్గాలకు చెందినవారు, అంటే పంపిణీ చేయబడిన మొత్తం పట్టాలలో 82% మంది వెనుకబడిన కులాలకు చెందిన మహిళా లబ్ధిదారులు.

అంటే ఈరోజున ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన మహిళలందరూ ఇంటి స్థలాల పట్టాలు ఉచితంగా పొంది వారి సొంతింటి కలను నెరవేర్చుకునే విధంగా ముఖ్యమంత్రి గారు వారందరికీ పుట్టింటి కానుకను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమం క్రింద మొత్తం 71811.489 ఎకరాల విస్తీర్ణం గల భూమిని గుర్తించడం జరిగింది. ఈ భూమి ఆస్తి విలువ సుమారు అన్ని వర్గాల భూములను కలిపి రూ.27,000 కోట్లు. మొత్తం 17,624 ఇళ్ల స్థలాల లేఅవుట్‌లను అభివృద్ధి చేసి లబ్ధిదారులకు ప్లాట్లు పంపిణీ చేశారు.

వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ ప్లస్ (+) మరియు వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ

గర్భిణులు, పాలిచ్చే తల్లులు మరియు 6 నెలల నుండి 72 నెలల వయస్సు గల పిల్లలలో రక్తహీనత మరియు పోషకాహార లోపం నివారించడానికి, అంగన్‌వాడీల ద్వారా అనుబంధ పోషకాహారం కోసం 2020 సెప్టెంబర్ నుండి వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ ప్లస్ మరియు వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశపెట్టారు. అధ్యక్షా, వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ ప్లస్ మరియు వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ పథకాలు ముఖ్యమంత్రి గారు ఎన్నో సమీక్షలు నిర్వహించిన తరువాత ఏ గర్భిణీ గానీ, బాలింత గానీ ఎక్కడా రక్తహీనతతో ఇబ్బందిపడకూడదు, మాతా శిశు మరణాలనేవి ఎక్కడా సంభవించకూడదు, వారందరూ ఆరోగ్యవంతమైన తరానికి జన్మనివ్వాలని మంచి ఉద్దేశంతో మా శాఖ ద్వారా ఎన్నో కోట్ల రూపాయలను వెచ్చించడం జరుగుతోంది.

7,12,300 మంది గర్భిణులు మరియు బాలింతలు లబ్ధిదారులుగా ఉన్నారు. 15,53,400 మంది 6-36 నెలల వయస్సు గల పిల్లలు మరియు 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు 9,59,500 మంది ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారు. ఈ పథకం కోసం వార్షిక వ్యయం రూ.1956.34 కోట్లు.

వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ ప్లస్ పథకం

ఈ పథకం 8 ఐటిడిఏలు, 52 ఐసీడీఎస్ ప్రాజెక్టులు, 8320 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో 77 గిరిజన షెడ్యూల్డ్ మరియు సబ్ ప్లాన్ మండలాల్లో అమలు చేయబడుతోంది. వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ ప్లస్ అనే పథకంలో గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు 76,200 మంది కవర్ అవుతున్నారు. ఒక్కొక్క లబ్ధిదారునికి ఒక నెలకు రూ.1100 ఖర్చు అవుతుంది. ఈ 76,200 మందికి సంవత్సరానికి రూ.100 కోట్లు ఖర్చవుతుంది. అంగన్‌వాడీ సెంటర్ ద్వారా ఇచ్చే భోజనానికి, న్యూట్రిషన్ కిట్‌కు కలిపి ఈ ఖర్చు అవుతుంది.

మ. 12.40

అలాగే 36 నెలల నుంచి 72 నెలల వయస్సు కలిగిన 1,27,300 మంది పిల్లలకు, ఒక్కొక్క లబ్ధిదారునికి నెలకు రూ.553 చొప్పున సంవత్సరానికి రూ.84.48 కోట్లు ఖర్చు చేస్తున్నాము. 6 నెలల నుండి 36 నెలల మధ్య వయస్సు ఉన్న లబ్ధిదారులు 1,67,200 మంది ఉన్నారు. వీళ్లకు ఒక్కొక్కరికి నెలకు రూ.620 చొప్పున సంవత్సరానికి రూ.124.40 కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఈ విధంగా మొత్తం 3,70,700 మంది లబ్ధిదారులకు సంవత్సరానికి రూ.309.46 కోట్లను ఖర్చు చేస్తున్నాము.

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకంః

ఈ పథకం పైన తెలిపిన 77 గిరిజన షెడ్యూల్డ్ మరియు సబ్‌ప్లాన్ మండలాలను మినహాయించి, మైదాన ప్రాంత మండలాలను కవర్ చేస్తోంది. దాదాపు 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ పథకం

అమలవుతోంది. ఈ పథకం క్రింద గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు 6,36,100 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఒక్కొక్క లబ్ధిదారుకి నెలకు రూ.850 చొప్పున సంవత్సరానికి రూ.648.82 కోట్లను ఖర్చు చేస్తున్నాము. 36 నెలల నుండి 72 నెలల వయస్సు కలిగిన పిల్లలు 8,32,200 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి ఒక్కొక్కరికి నెలకు రూ.350 చొప్పున ఒక సంవత్సరానికి రూ.349.52 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. అలాగే టేక్ హోమ్ న్యూట్రీషన్ కిట్ నిమిత్తం నెలకు 6 నెలల నుండి 36 నెలల వయస్సు కలిగిన 13,86,200 మంది లబ్ధిదారులకు నెలకు రూ.412 చొప్పున సంవత్సరానికి రూ.685.34 కోట్లను ఖర్చు చేస్తున్నాము. ఆ విధంగా మొత్తం 26,36,000 మంది లబ్ధిదారులకు సంవత్సరానికి రూ.1683.68 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ పౌష్టిక ఆహారం పథకం నిమిత్తం గత ప్రభుత్వాలు ఒక సంవత్సరానికి కేవలం రూ.500 కోట్లను మాత్రమే ఖర్చు చేయగా, ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో పని చేస్తున్న ఈ ప్రభుత్వం రూ.1800 కోట్లను ఖర్చు చేస్తోంది. అంటే మహిళల ఆరోగ్యం పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారో మనం అర్థం చేసుకోవాలి.

జగనన్న పాల వెల్లువ పథకంః

'జగనన్న పాల వెల్లువ' పథకం ద్వారా రైతులకు సాధ్యమైనంత మెరుగైన పాల ధరను అందించడం ద్వారా మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన పాలు మరియు పాల ఉత్పత్తులను అందించడం ద్వారా ఏపీలోని పాల ఉత్పత్తిదారుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తేదిః21.07.2020న అమూల్‌తో ఎమ్ఓయులో సంతకం చేసింది. సహకార డెయిరీ రంగాన్ని బలోపేతం చేసే ప్రయత్నంలో పాల ఉత్పత్తి సామర్థ్యం గల ఆర్‌బీకే గ్రామాలలో మహిళా డెయిరీ సహకార సంఘాలను ప్రోత్సహించడానికి మరియు పాల సేకరణను ముమ్మరం చేయడానికి అనుబంధ ఆవాసాలకు పాల సేకరణ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రణాళిక కార్యాచరణ చేయడం జరిగింది. 17,950 గ్రామాలలో ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు మరియు బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు వంటి పాల నాణ్యతను విశ్లేషించడానికి అవసరమైన అదనపు డెయిరీ మౌలిక సదుపాయాలు ప్రతిపాదించబడ్డాయి. మొత్తంగా గుర్తించిన పాల ఉత్పత్తి గ్రామాలలో పాల సేకరణ కేంద్రాల స్థాపన కోసం బిఎమ్‌సియు భవనాల నిమిత్తం రూ.19.05 లక్షలు మరియు ఎఎమ్‌సియు భవనాల నిమిత్తం రూ.11.70 లక్షల ఎమ్‌డిఎస్ఎస్ మద్దతు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంచనా వ్యయం రూ.2,828.53 కోట్లు. అమూల్‌తో ఈ టై-అప్ ఏర్పాటును అనుసరించి, పాడి రైతులకు చెల్లింపులు 10 రోజులకు ఒకసారి ఆన్‌లైన్‌లో నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు విడుదల చేయబడతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేటు డెయిరీలు చెల్లిస్తున్న పాల సేకరణ ధరను అమూల్ ధరతో పోల్చిచూస్తే, రైతులు ప్రైవేటు డెయిరీల నుండి పొందుతున్న దానికంటే మెరుగైన ధరను పాల రకాన్ని బట్టి లీటరుకు రూ.4 నుండి రూ.15 వరకు అదనపు ప్రయోజనం పొందగలిగారు. డిసెంబర్ 2020 నుండి తేదిః31.10.2021వరకు 23,622 మంది మహిళా రైతులు చిత్తూరు, కడప, ప్రకాశం,

గుంటూరు మరియు పశ్చిమ గోదావరి ఈ 5 జిల్లాల నుండి 127.95 లక్షల లీటర్ల పాలను సేకరించి రైతులకు పాల బిల్లులకు రూ.54.40 కోట్లు చెల్లించారు. దీనివల్ల పాలు పోసేవారికి లభించిన అదనపు ప్రయోజనం 31 అక్టోబర్ 2021 వరకు రూ.947/- లక్షలు.

మహిళలకు 50 శాతం రిజర్వేషన్ః

మహిళలను ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేయడం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమైన రెండు చట్టాలను రూపొందించింది. చట్టం నెం.26, 2019 ప్రకారం నామినేటెడ్ వర్క్స్, కాంట్రాక్ట్‌లు మరియు సర్వీస్ కాంట్రాక్ట్‌లలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. ఈ చట్టం నామినేటెడ్ వర్క్స్ కాంట్రాక్ట్‌లు మరియు సర్వీస్ కాంట్రాక్ట్‌లలో మహిళలకు రిజర్వేషన్ అవకాశం కల్పిస్తుంది. 2019 చట్టం నెం.27 ప్రకారం నామినేటెడ్ పోస్టులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. ఈ చట్టం అన్ని నామినేటెడ్ పోస్టులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌ను కొలమానంగా అందిస్తుంది.

నామినేటెడ్ పోస్టుల విషయంలో కూడా మహిళలకు ప్రాధాన్యతనివ్వడం జరిగింది. మొత్తం 202 చైర్మన్ పోస్టులుంటే వాటిల్లో 102 పోస్టులను మహిళలకు కేటాయించడం జరిగింది. డైరెక్టర్లు 1154 ఉంటే 586 పదవులను మహిళలకు కేటాయించడం జరిగింది. పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికైన వారిలో మేయర్లుగా ఎంపికైన వారు 36 మంది ఉంటే వారిలో 18 పదవులను మహిళలకు కేటాయించడం జరిగింది. వార్డు సభ్యులు 671 పదవులు ఉండగా వాటిలో 361 పదవులను మహిళలకు కేటాయించడం జరిగింది. అలాగే మొత్తం 75 పీఠాధిపతుల పదవులు ఉండగా వాటిలో 45 పదవులను మహిళలకు కేటాయించడం జరిగింది. అలాగే మొత్తం 2123 వార్డు సభ్యుల పదవులు ఉండగా వాటిలో 1161 పదవులను మహిళలకు ఇవ్వడం జరిగింది. గ్రామీణ స్థానిక సంస్థలకు ఎన్నికైనవారిలో సర్పంచ్‌లు మొత్తం 13,097 మంది ఉండగా, వాటిలో 7406 పదవులను మహిళలకు కేటాయించడం జరిగింది. ఈ విధంగా స్థానిక సంస్థల్లోగానీ, నామినేటెడ్ పదవుల్లోగానీ ప్రతిదాంట్లో కూడా మహిళలకు ఎక్కువ అవకాశాలను కల్పించడం జరిగింది. ఈ విధంగా మహిళలందర్నీ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలని శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిగారు సంకల్పించి ప్రభుత్వం తరఫున సపోర్ట్ చేయడం జరిగింది.

మ.12.50

అధ్యక్షా, ఎక్కడో పొరుగు రాష్ట్రంలో ఒక మహిళపై జరిగిన అత్యాచారం, దారుణహత్య సంఘటనపై చలించిపోయిన మన గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో ఏ బాలిక లేదా మహిళకు అటువంటి దారుణమైన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో దిశ చట్టాన్ని తీసుకువచ్చి మన శాసనసభలో ఆమోదింపచేసి, ఆ బిల్లును కేంద్రప్రభుత్వ ఆమోదం కోసం పంపించడం జరిగింది. మన రాష్ట్రంలో ఉన్న

13 జిల్లాల్లో 18 దిశ మహిళా పోలీస్‌స్టేషన్లను ఏర్పాటుచేసి, ఆ పోలీస్‌స్టేషన్లలో రెగ్యులర్ డిఎస్‌పిలను నియమించడం జరిగింది.

మహిళలు మరియు బాలికలపై జరిగే నేరాలకు అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థగా ఆపదలో ఉన్న మహిళల కోసం ఎమర్జెన్సీ SOS దిశా యాప్‌ను తేది.08.02.2020నాడు మన ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. ఈ యాప్ ద్వారా అనేకమంది మహిళలను ఇటీవల కాపాడడం జరిగింది.

మహిళలపై సైబర్ నేరాలను నివేదించడానికి 9121211100 వాట్సాప్ నెంబరును ప్రారంభించడం జరిగింది. ఆ వాట్సాప్ నెంబరు ద్వారా ఇప్పటివరకూ 3620 పిటిషన్లు రాగా, 449 ఎఫ్.ఐ.ఆర్.లు నమోదయ్యాయి. సైబర్ బెదిరింపులను నివేదించడం కోసం 9071666667 నెంబరును మన రాష్ట్రప్రభుత్వం ప్రారంభించడం జరిగింది.

2020 సంవత్సరంలో ఆపరేషన్ ముస్కాన్ క్రింద 689 మంది బాలికలు, 731 మంది బాలికలు మరియు 2860 మంది బాలికలు వరుసగా ఫేజ్-1, ఫేజ్-2 మరియు ఫేజ్-3లో మొత్తం 4280 మంది బాలికలను రక్షించడం జరిగింది.

పాఠశాలల్లో బాలికల డ్రాపౌట్ నిష్పత్తిని తగ్గించడానికి మరియు అన్ని విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు రుతుక్రమ పరిశుభ్రతను కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం 2021 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా YSR స్వేచ్ఛ పథకాన్ని ప్రారంభించింది.

ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల్లో 7వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువు తున్న 10 లక్షలమంది కిశోర బాలికలకు ప్రభుత్వం ప్రతి విద్యార్థినికి నెలకు 10 చొప్పున సంవత్సరానికి 120 ఖరీదైన శానిటరీ న్యాప్‌కిన్లను ఉచితంగా అందజేయడం జరుగుతోంది.

ఈవిధంగా రాష్ట్రంలో ఉన్న మహిళలందరి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ,వారందరికీ అండగా ఉంటూ, కొంతమందికి ఒక అన్నలా, మరి కొంతమందికి ఒక తండ్రిలా, ఇంకొంత మందికి ఒక మనవడిలా అందరికీ అందుబాటులో ఉంటూ గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా చక్కని పాలన అందిస్తున్నారు.

గౌరవ ముఖ్యమంత్రి గారి పాలనలో మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం మరియు మహాత్మా జ్యోతిరావు పూలే ఆలోచనలు, ఆశయాలు, ఆచరణలో కనిపిస్తున్నాయి. రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు పెద్దపీట వేస్తూ వారందరూ నేడు తల ఎత్తుకుని తిరిగే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు పరిపాలించడం జరుగుతోంది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

అధ్యక్షా, మహిళలకు గౌరవం, రక్షణ, స్వేచ్ఛ మరియు ఆర్థిక స్వాతంత్ర్యం గురించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ రచనలో ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. అదే రకమైన ప్రాధాన్యతను గౌరవ ముఖ్యమంత్రి గారు మహిళలకు ఇస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మా అందరినీ ముందుకు నడిపిస్తున్నారు. మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ గారు ఆనాడు కుల వివక్షత లేని సమాజాన్ని కోరుకున్నారు. ఈరోజు మన ముఖ్యమంత్రి గారు కూడా ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కొరకు బాబు జగ్జీవన్ రామ్‌గారి బాటలో పయనిస్తున్నారు.

ఈ విధంగా అన్ని వర్గాల ప్రజల కష్టనష్టాలు, సమస్యలు, ఇబ్బందులను తెలుసుకుంటూ, వారిని ఆపదలో ఆదుకుంటూ, ఒక పక్క కరోనావ్యాధి, మరోపక్క రాష్ట్రం ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఏమాత్రం లెక్కచేయకుండా మహిళలందరికీ అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలని, పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, దివంగత నేత శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా, తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్రంలోని మహిళలందరినీ ఎంతగానో ప్రోత్సహిస్తున్నందుకు రాష్ట్రంలోని మహిళలందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA) (నగరి): అధ్యక్షా, నేడు సభలో మహిళా సాధికారతపై మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందుకు ముందుగా మీకు, గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి మీద్వారా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడిచింది. ఈ రెండున్నర సంవత్సరాల్లో మన రాష్ట్రప్రభుత్వం ముఖ్యంగా మహిళలకు ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసిందో రాష్ట్రంలోని మహిళలందరికీ మీద్వారా నేను తెలియజేయాలని అనుకుంటున్నాను.

అధ్యక్షా, బాధనైనా, గాయాన్నైనా తట్టుకునే శక్తి ఒక తల్లికే ఉంటుంది. అటువంటి అమ్మ మనసు ఎంతో గొప్పది. ఇక్కడున్న మా జగనన్న మనసు కూడా అంతే గొప్పది. గర్భంలో ఉన్న ఆడ శిశువు నుంచి వృద్ధాప్యంలో ఉన్న అవ్వ వరకూ మహిళకు ప్రతి దశలోనూ అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారని నేను కచ్చితంగా చెప్పగలను. ఎందుకంటే, ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ, ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇన్ని పథకాలను, ఇన్ని పాలసీలను ప్రవేశపెట్టిన దాఖలాలు లేవు. ఆ ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది. ఒక సీనియర్ సభ్యునిగా మీరు కూడా ఎన్నో ప్రభుత్వాలను చూడడం జరిగింది. జగనన్న ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని రాష్ట్రంలో ఉన్న మహిళలంతా ఎంతో గర్వంగా చెప్పుకుంటుంటే మాకు కూడా చాలా గర్వంగా ఉంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యురాలిగా నేను ఈ విషయం చెప్పడం లేదు. ఇది మన అన్న ప్రభుత్వమనే విషయాన్ని రాష్ట్రంలో ఉన్న మహిళలంతా గర్వంగా చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా మనం ఈ విషయాన్ని స్వయంగా చూడగలమని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 'గాయం బాధ తెలిసిన వారే సాయం చేయగలరు, ఆకలి విలువ తెలిసిన వారే అన్నం పెట్టగలరు, కష్టం విలువ తెలిసిన వారే కన్నీళ్లు తుడవగలరు' అని చెబుతారు. నేడు మహిళల కోసం ఇంత గొప్ప ఆలోచన చేయడానికి ప్రత్యేకమైన కారణం కూడా లేకపోలేదు. ఇద్దరు ఆడపిల్లల తండ్రి అయిన జగన్మోహన్‌రెడ్డి గారు ఈ రాష్ట్రంలో 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రను చేయడం జరిగింది. జగనన్న తన పాదయాత్ర సందర్భంగా కాలులో ముల్లు గుచ్చుకున్నా, ఒంట్లో కత్తి దిగినా ఏనాడూ చెక్కు చెదరలేదు, ధైర్యాన్ని వీడలేదు. కానీ, ఆనాడు తన పాదయాత్రలో ఆడపిల్లల కష్టాలు విని, కన్నీళ్లు చూసి జగనన్న ఎంతో చలించిపోయారు.

మ.1.00

ఆరోజే తన ఇంట్లోని ఆడవాళ్లతో సహా, ఈ రాష్ట్రంలో ఉన్న ఆడ బిడ్డలందరికీ కూడా మనం అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నారు, అండగా నిల్చున్నారు కూడా.

అధ్యక్షా, అమ్మ జన్మను ఇస్తే – అన్న జీవితాన్ని ఇచ్చాడంటారు. కనుక ఈ రాష్ట్రంలో ఎంతమంది అన్నలు తమ అక్కచెల్లెళ్లకు అండగా ఉన్నారో లేరో నాకు తెలియదు గాని, జగనన్న మాత్రం ప్రతి ఇంటిలో ఉన్న ఆడపడుచుకి ఒక అన్నలాగా అండగా ఉంటూ అన్ని విధాలా ఆదుకుంటున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యులు బల్లలు చరిచారు)

అందుకే అధ్యక్షా, ఆకాశంలో నక్షత్రాలు ఎన్ని ఉన్నా సూర్యుడికి సరి రావు, ఈ రాష్ట్రంలో ఎంతమంది నాయకులు ఉన్నా మా జగనన్నకు సరి రారు అని గట్టిగా చెప్పగలను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మహిళల కోసం జగనన్న అమలుచేస్తోన్న పథకాలను చూడండి. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ పింఛను కానుక, డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ, 30లక్షల ఇళ్ల పట్టాలు, 28లక్షల పక్కా ఇళ్ల నిర్మాణం, దిశ చట్టం, నామినేటెడ్ పదవుల్లో 50శాతం, వాలంటీర్ ఉద్యోగాల్లో 50శాతం, నామినేటెడ్ పనుల్లో 50శాతం, జెడ్పీ ఛైర్మన్ల పదవుల్లో సగం మహిళలకే.

అధ్యక్షా, ఇవన్నీ పథకాలు మాత్రమే కాదు, మహిళల తలరాతలను మార్చే శిలా శాసనాలు. ఇక్కడున్న మనం గాని, ఇతర రాష్ట్రాల్లో వారు గాని, అంతెందుకు, కేంద్రప్రభుత్వం కూడా మహిళల కోసం ఇన్ని పథకాలను అమలుచేయలేదు. మనం ఎన్నో ప్రభుత్వాలను చూశాం. ఏ ప్రభుత్వం అయినా మహిళల కోసం ఒకటో, రెండో పథకాలను పెట్టి ప్రచారం చేసేసుకుంటారు. కానీ, పథకాలను పెట్టడమే కాదు, వాటి అమలు తీరులో కూడా జగన్మోహన్‌రెడ్డిగారు రికార్డు సృష్టించారు. మహిళల ఖాతాల్లోకే

నేరుగా నగదు చేరేవిధంగా చేసిన ఘనత ఈరోజు జగనన్న ప్రభుత్వానికి దక్కిందని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఆడ బిడ్డకు మాట ఇచ్చి తప్పకూడదన్న సంకల్పంతో ముఖ్యమంత్రిగారి నాన్న డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ప్రతి ఆడ బిడ్డను లక్షాధికారిణి చేస్తానంటే, మా అన్న వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు ఈరోజు ప్రతి ఆడ బిడ్డను లక్షాధికారిణి మాత్రమే కాదు, సాధికారిణి కూడా చేశారని గర్వంగా చెప్పగలను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అదీ, జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం గొప్పతనం అని కూడా ఈ సందర్భంగా అందరికీ తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మహిళలకు అమలుచేస్తోన్న పథకాలు గాని, వాళ్లకు అందిస్తోన్న రాజకీయ పదవులు గాని, అలాగే వాళ్ల కోసం చేస్తోన్న రిజర్వేషన్లు గాని, ఈ రాష్ట్ర చరిత్రలో ఎవరైనా అమలు చేశారా అని ఇక్కడున్నవాళ్లని అడుగుతున్నాను. ఈ దేశంలో ఏ ఇతర రాష్ట్రంలో అయినా, లేదా ఊరికే తిన్నది అరగక అరుస్తూ ఉన్న ఇక్కడి ప్రతిపక్షం వాళ్లు అయినా చేశారా లేదా చూశారా చెప్పమనండి.

అధ్యక్షా, ఈరోజు గర్వంగా చెప్పగలను. రాష్ట్ర చరిత్రలో మహిళలకు ఎన్నడూ దక్కని రాజకీయ గౌరవం, సామాజిక గౌరవం ఒక్క జగన్మోహన్‌రెడ్డిగారి పరిపాలనలోనే దక్కిందని కూడా ఘంటాపథంగా చెప్పగలను.

అధ్యక్షా, ఈ రోజు ఫిగర్స్‌తోపాటు మీముందు కొన్ని అంశాలను ప్రస్తావించాలని అనుకుంటున్నాను. ఇక్కడ చెప్పే ప్రతి అక్షరం మా జగనన్న మహిళా సాధికారత పాలనకు సాక్ష్యాలు. నేను చదువుకున్నప్పటి నుండి, రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి మహిళా సాధికారత గురించి ప్రతిఒక్కరూ చెప్పడం విన్నానే గాని చూసింది లేదు. కానీ, జగనన్న ముఖ్యమంత్రి అయిన తరవాత మొదటిసారి మహిళా సాధికారతను సాకారం చేయడం కళ్లారా చూస్తున్నాను. ఆయనకు పాదాభివందనం కూడా చేస్తున్నాను.

అధ్యక్షా, అమ్మ జన్మనిస్తే – అన్న జీవితాన్ని ఇస్తాడు అంటారు. ఇంతకముందే చెప్పాను. నాకు ఇద్దరు అన్నలు ఉన్నారు. ఈ రాష్ట్రంలో ఎంతమంది అన్నలు వారి తోబుట్టువులకు జీవితాలను ఇచ్చారో లేదో గాని, కష్టంలో అండగా ఉంటూ, ప్రతి చెల్లి అవసరాలను తీరుస్తూ, వారి జీవితాల్లో వెలుగు నింపుతున్న గొప్ప అన్న జగన్మోహన్‌రెడ్డిగారు అని కూడా ఈ సందర్భంగా చెబుతున్నాను.

నాకు ముగ్గురు అన్నలు అధ్యక్షా. ఇద్దరు అన్నలతోపాటు దేవుడిచ్చిన మరో అన్న జగన్మోహన్‌రెడ్డి గారు. నా విషయంలోనే నేను చెప్పగలను. నమ్మి పది సంవత్సరాలు పైసా తీసుకోకుండా పని చేస్తే చెల్లెలని కూడా చూడకుండా అడ్డంగా నా గొంతు కోసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక అన్న. అయితే, అన్నా అని పిలిస్తే ఆ పిలుపుకి అర్థం తెలిసిన వ్యక్తి కాబట్టి, నన్ను ఒక చెల్లెలిగా భావించి అసెంబ్లీలో నాకు అన్యాయం జరుగుతుంటే, నా చెల్లి తప్పు చేయలేదు అని చెప్పి నాకు అండగా నిలిచి, ఎమ్మెల్యే అయి ప్రజలకు సేవ చేయాలనుకున్నాను అన్నా, నువ్వు నన్ను ఆశీర్వదించాలి అని నేను అడిగిన మొదటి కోరికను సాకారం చేస్తూ నన్ను రెండుసార్లు ఎమ్మెల్యేను చేయటమే కాకుండా, ఏరోజూ ఆడవాళ్లకు ఇవ్వని ఒక పవర్‌ఫుల్ APIIC Chair Person పదవిని నాకు కట్టబెట్టిన ఘనత మా అన్న జగన్మోహన్‌రెడ్డిగారికే దక్కింది. కాబట్టి అలాంటి అన్నను నాకు దేవుడు ఇచ్చినందుకు ఈ సభ ద్వారా ఆ దేవుడికి కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలకు రూ.1,07,000కోట్లను వివిధ పథకాల రూపంలో జమచేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిగారికి దక్కింది. ఈ రాష్ట్రంలోని అత్యంత పేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా సహాయం అందించారు. ఎందుకింత గట్టిగా చెబుతున్నానంటే, ఈ రాష్ట్రానికి 17మంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఎవరైనా రెండు సంవత్సరాల్లో ఇన్ని వేల కోట్ల రూపాయలను మహిళలకు ఇచ్చి వారికి ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాన్ని ఇచ్చారా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో, డబ్బులు బాగా ఉన్న రాష్ట్రాలు సైతం ఇలా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పాటుపడ్డ ప్రభుత్వం గాని, ముఖ్యమంత్రి గాని ఎవరైనా ఉంటే వారి పేరు మీరు చెబితే వినాలని ఆశ పడుతున్నాను.

అధ్యక్షా, మొదట అమ్మ ఒడి గురించి చెప్పాలి. ఎందుకంటే ఈ దేశంలో మహిళా ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇలాంటి ఒక గొప్ప పథకాన్ని పెట్టలేదు. అంత గొప్ప ఆలోచన జగన్మోహన్‌రెడ్డిగారికి వచ్చింది. ఈ పథకం ఎంతోమంది పిల్లలకు చాలా ఉపయోగపడింది. ఈ రోజు ప్రతి ఆడబిడ్డ కూడా తను కన్న బిడ్డలు బడిలో ఉండాలని, రెండు సంవత్సరాల్లో 44లక్షల మంది తల్లులకు రూ.13,022కోట్లను అందించిన ఘనత మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికే దక్కింది. అమ్మ ఒడి ద్వారా 84లక్షల మంది పిల్లలను జగనన్న ప్రభుత్వం చదివిస్తోంది. ఇలా పిల్లలను చదివిస్తోన్న ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరైనా ఉన్నారా? అడ్డదిడ్డంగా పెరిగిన అచ్చెన్నాయుడుగారు అక్కడ కూర్చున్నారు, వారు చెబితే వినాలనుకుంటున్నాను.

అధ్యక్షా, ఇంకొకటి, వైఎస్సార్ ఆసరా పథకం. రుణమాఫీ పేరుతో మహిళలకు మాటలు చెప్పి మోసం చేసిన చంద్రబాబునాయుడుగారిని మీరు చూశారు కదా అధ్యక్షా? అలా రుణమాఫీ పేరుతో వాళ్లను వంచించి ఓట్లు దండుకొని అధికారంలోకి రావాలని, ఆర్థికంగా ఎదుగుతున్న మహిళల

జీవితాలతో చెలగాటమాడిన చంద్రబాబునాయుడిని చూసిన జనాలకు, జగనన్న తన పాదయాత్రలో చెప్పిన మాట ప్రకారం 78,76,000మంది డ్వాక్రా మహిళలకు 2019 ఏప్రిల్ 11నాటికి ఉన్న అప్పును రూ.25,516లక్షలను నాలుగు విడతలుగా వారి ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. ఇప్పటికే రెండు సంవత్సరాల్లో రెండు విడతల్లో రూ.12,750కోట్లను అందించి ఈరోజు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి ఆర్థిక భరోసాను కల్పించిన ముఖ్యమంత్రిని కూడా ఈ రాష్ట్ర ప్రజలు చూశారు.

అధ్యక్షా, ఈ రాష్ట్ర చరిత్రలోనే ఇంతమంది మహిళలకు ఇన్ని వేల కోట్ల రూపాయలను ఇచ్చే పథకాన్ని ఇచ్చిన ఒకే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. ఆ చరిత్రను సృష్టించిన మహిళాపక్షపాతి అయిన జగనన్నను మహిళలందరూ కూడా ఈరోజు ఆశీర్వదిస్తున్నారు, అండగా నిలిచారు.

అధ్యక్షా, వైఎస్సార్ చేయూత మరొక పథకం. అసలు ఆ ఆలోచన కూడా ఎవరికీ రాలేదు. చిన్న వయసులో మొదటిసారి ముఖ్యమంత్రి అయిన జగనన్నకు ఇలాంటి గొప్ప గొప్ప ఆలోచనలు ఎలా వస్తున్నాయో నాకైతే నిజంగా అర్థం కావట్లేదు. నిరంతరం కష్టపడి పనిచేసే 45 నుంచి 60సంవత్సరాలు వయసు ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లో ఉన్న మహిళలకు ఈ పథకాన్ని ఇవ్వాలి అని ఆయన ప్రకటించిన రోజే మేమందరం షాక్ అయ్యాము. ఎందుకంటే ఇదొక సంచలన నిర్ణయం. ఇలాంటి ఆలోచనలు 40సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకునే ఆ చంద్రబాబునాయుడుకు ఎందుకు రావో నాకు అర్థం కాదు. ఎంతసేపు కుట్రలు, కుతంత్రాలు, తనకు అనుకూలంగా ఉండే ఎల్లో మీడియాతో దాడిచేయాలన్న ఆలోచనే తప్ప, ఒక మంచి పథకాన్ని పెడదాం, ఒక మంచి పనిచేసి ప్రజల హృదయాన్ని కొల్లగొడదామన్న ఆలోచన వాళ్లకు రాకపోవడం నిజంగా ఈ రాష్ట్ర ప్రజల దురదృష్టం అధ్యక్షా.

మ.1.10

అందుకే వారిని ఇంటికి తరిమి తరిమి కొట్టారనటంలో ఎటువంటి సందేహం లేదు .

ఈ రాష్ట్రంలోని 24,55,000 మంది మహిళలకు రూ.75,000 చొప్పున వైఎస్సార్ చేయూత పథకం కింద ఇచ్చి వారు స్వయం ఉపాధి కల్పించుకొనే విధంగా అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా నిలిచింది. ఇలాంటి ఆలోచన ఎవరికీ రాలేదు, జగనన్నకు వచ్చింది కనుకే మా జగనన్న బంగారం, ఆయన ఎప్పుడూ కూడా నిండు ఆయుష్షుతో సుఖంగా, సంతోషంగా ఉండి ఇంకా ముప్పై, నలభై సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి ఈ రాష్ట్రంలో ఉండే మహిళలందరి జీవితాల్లో వెలుగు నింపాలని మనస్ఫూర్తిగా మహిళలందరం కోరుకుంటున్నాం.

వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద కాపు, బలిజ, తెలగ, ఒంటరి వర్గాలకు చెందిన మహిళలకు ఈ రెండు సంవత్సరాల్లో 3,27,000 మందికి దాదాపు రూ.982 కోట్లను అందించారు. ఐదేళ్లలో ప్రతి మహిళకు రూ.75 వేలు ఆర్థిక ప్రోత్సాహం అందించే విధంగా ఇన్నాళ్లు ఎవరైనా చేశారా అంటే ఎక్కడా సమాధానం దొరకదు.

జగనన్న వసతి దీవెన కింద విద్యార్థులకు జగనన్న ఒక భరోసా ఇచ్చారు. ఐటీఐ విద్యార్థులకు రూ.10,000, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15,000, డిగ్రీ, ఇతర విద్యార్థులకు రూ.20,000 ప్రతియేటా అందిస్తున్నారు. ఈ పథకం కింద 15,56,000 మంది తల్లుల ఖాతాల్లో రూ.2,269 కోట్లను జమ చేశారు.

జగనన్న విద్యా దీవెన కింద ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పేరుతో అప్పటి ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో చదువుకు దూరమైన తెలివైన సరస్వతి పుత్రులందరికీ వైఎస్సార్ గారు ఆనాడు అండగా నిలిచి ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా రాష్ట్రంలో అందరూ చదువుకోడానికి అవకాశం కల్పించారు. మధ్యలో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను రూ.35,000కే పరిమితం చేసి పేద విద్యార్థులను ఉన్నత విద్యకు ఏవిధంగా దూరం చేశారో ఐదు సంవత్సరాల్లో మనం కళ్లారా చూశాం. ఫీజు రీయింబర్స్‌మెంటును తగ్గించే సరికి ఆడ పిల్లలు, మగ పిల్లలు ఉండే ఇళ్లల్లో ఫీజు కట్టాలంటే మగ పిల్లలకు కట్టి ఆడ పిల్లలను చదువుకు పంపించకుండా చదువును దూరం చేశారు. దీనిని గమనించి ఆడపిల్ల అయినా, మగపిల్లవాడైనా ఫీజులు కట్టలేక ఆ బిడ్డ చదువు మానకూడదని పెద్ద మనసుతో ఒక తల్లిలాగా ఆలోచించి జగనన్న విద్యా దీవెన పథకంతో అందరూ విద్యను పొందాలని జగన్మోహన్ రెడ్డి గారు భావించారు కనుకే 18,80,000 మంది తల్లుల ఖాతాల్లో వారి పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంటు కోసం రూ.5,573 కోట్లు అందించారు. చదువును ఎవరూ దొంగలించలేరు, చదువుకుని ఒక మంచి ఉద్యోగంలో సెటిల్ అయితే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని ఇటువంటి గొప్ప నిర్ణయాన్ని జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్నారు.

ఈ రాష్ట్రం అవతరించిన తరవాత ఎన్నడూ ఎవరూ ఇవ్వని విధంగా జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ కానుక కింద 63,73,000 మందికి పింఛన్లను అందిస్తోంది. వృద్ధాప్య, వికలాంగ, చేనేత, వితంతు, ఒంటరి మహిళా పెన్షన్లల్లో 36,70,000 మహిళలే లబ్ధిదారులుగా ఉండడం గమనించాలి. ఇప్పటివరకు రూ.21,899 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఇంతమంది మహిళలకు ఇంత మొత్తం ఇంతకు ముందు ఎప్పుడైనా పెన్షన్లు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా అని ఒకసారి మనమందరం ఆలోచించుకోవాలి.

వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం గురించి చెప్పాలంటే గతంలో చంద్రబాబు నాయుడు గారు సున్నా వడ్డీ పథకానికి పెద్ద సున్నా పెట్టారు. డ్వాక్రా మహిళలపై వడ్డీ భారాన్ని మోపాడు. ఈ ప్రభుత్వం 98 లక్షల మంది స్వయం సహాయక మహిళలకు రూ.2,354 కోట్లను సున్నా వడ్డీ కింద చెల్లించింది. ఆనాడు పావలా వడ్డీకి రుణాలు ఇచ్చిన రాజశేఖర్ రెడ్డి గారిని గానీ, ఈనాడు సున్నా వడ్డీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి గారిని కానీ డ్వాక్రా మహిళలంతా నెత్తిన పెట్టుకుని కీర్తిస్తున్నారనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

ఒక సొంత ఇల్లు ఉండాలని ప్రతి పేదవాడి కల, ముఖ్యంగా ప్రతి మహిళ కల, భర్త, పిల్లలతో గౌరవంగా ఆ ఇంట్లో ఉండాలని కోరుకుంటుంది. మా పుట్టింటివాళ్లు చేయలేని సహాయం మీరు

ముఖ్యమంత్రి అయిన తరవాత చేయాలని జగన్మోహన్ రెడ్డి గారి పాదయాత్రలో లక్షలాది మహిళలు కోరగా దానిని గుర్తుపెట్టుకొని తన డైరీలో రాసుకొని ముఖ్యమంత్రి అయిన వెంటనే దాదాపు ఈ రాష్ట్రంలో 30,22,000 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అందులో దాదాపు 28 లక్షల మందికి ఇళ్లు కట్టే ప్రక్రియ కూడా జరుగుతోంది. అందులో 82 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఉన్నారని మనం గమనించాలి. సొంత అన్నలు కూడా చేయలేని విధంగా ఈనాడు జగన్మోహన్ రెడ్డి గారు తనకు రాఖీ కట్టకపోయినా తనతో రక్తం పంచుకొని పుట్టకపోయినా ఈ రాష్ట్రంలోనున్న ప్రతి మహిళకు ఒక సొంత అన్నలా నిలబడి ఈ ఆస్తి కల్పించారన్న విషయాన్ని మహిళలు ఏరోజు కూడా మరచిపోరన్న విషయాన్ని అందరూ గమనిస్తున్నారు. దీని కోసం రూ.27 వేల కోట్ల విలువైన 71,811 ఎకరాల భూమిని పేదల ఇళ్ల పట్టాల కోసం పంచారు. అంతేకాక 17,624 ఇళ్ల స్థలాల లేఅవుట్లను అభివృద్ధి చేస్తున్నారు. పట్టాలు ఇచ్చి వదిలేయలేదు, ఇళ్లు కూడా పక్కాగా కట్టించి ఇవ్వాలని దృఢంగా నిశ్చయించుకున్నారు, అది కూడా జరుగుతుంది. ఎందుకంటే ఈ భూమిపై పుట్టిన ఏ ముఖ్యమంత్రి అయినా మహిళలకు ఇన్ని లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చింది లేదు, ఇవ్వబోతారని ఎవరూ ఆలోచించరు. ఎందుకంటే అలాంటి పనులు చేయాలంటే అది వైఎస్సార్ కుటుంబానికి మాత్రమే సాధ్యం, మనసున్న ముఖ్యమంత్రులు, అది వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారికి, జగన్మోహన్ రెడ్డి గారికే సాధ్యమని ఈ సందర్భంగా తెలయజేసుకుంటున్నాను.

(సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

ఆకాశానికి సూర్యుడొక్కడే, అలాగే ఆంధ్రాకి మనసున్న రారాజు మా జగనన్న ఒక్కడే. ఆయనకు తిరుగులేదు, ఆయనకు ఎవరూ సాటిరారు. జగనన్న మహిళలకు ఆర్థికంగా చేయూత ఇవ్వడమే కాకుండా రాజకీయ చరిత్రలో కూడా ఎవరూ ఇవ్వని గుర్తింపు, గౌరవం ఇస్తున్నారు. ఈ దేశంలో రాజ్యాంగం అమలైనప్పటి నుండి ఇంతవరకు మహిళలకు రాజకీయ ప్రాధాన్యం జగనన్న ఇచ్చినంతగా ఎవరూ ఇవ్వలేదని నేను గట్టిగా, గర్వంగా చెప్పగలను. ఈనాడు మహిళలకు పదవులు ఇవ్వడంలో జగన్మోహన్ రెడ్డి గారు సరికొత్త రికార్డును సృష్టించారు. ఈ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నామినేటెడ్ పదవుల్లో యాభై శాతం నామినేటెడ్ పనుల్లో యాభై శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది.

ఈ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒక గిరిజన మహిళకు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడమే కాకుండా పవర్‌ఫుల్ హోంమంత్రి పదవికి ఒక దళిత మహిళను ఎంపిక చేసి అందరూ శభాష్ అనే విధంగా జగన్మోహన్ రెడ్డి గారు అడుగులు వేయడం మనం చూశాం.

(అధికార పక్ష సభ్యుల హర్ష ధ్వానాలు)

అక్కడితో ఆగిపోలేదు, ప్రతి పల్లెలోనూ, ప్రతి పట్టణంలోనూ మా మహిళలకు పదవుల పట్టాభిషేకం చేసిన మా అన్న జగనన్న గురించి ఎంత చెప్పినా తక్కువే, ఎంత పొగిడినా తక్కువే అని ఈ సందర్భంగా చెబుతున్నాను.

ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత కార్పోరేషన్ చైర్మన్లుగా 202 మందిని ఎంపిక చేస్తే అందులో 102 పదవులను మహిళలకు ఇచ్చిన ఘనత మా అన్న జగనన్నకు దక్కింది. అలాగే కార్పోరేషన్ డైరెక్టర్లుగా 1154 మందికి ఇస్తే అందులో 586 మందికి అంటే 51 శాతం మహిళలకు ఇచ్చారు.

రాష్ట్రంలో 12 కార్పోరేషన్లకు ఎలక్షన్లు జరిగాయి, మేయర్లు మరియు డెప్యూటీ మేయర్లుగా 36 మంది ఉంటే అందులో 18 మహిళలకు ఇచ్చిన ఘనత జగనన్నకు దక్కింది. మునిసిపల్, నగర పంచాయతీ ఎన్నికలు 75 చోట్ల జరిగాయి, 75 మంది చైర్మన్లలో 65 శాతం మహిళలకు ఇవ్వడం మనమంతా గమనించాలి.

మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ)లుగా 648 మంది ఎన్నికైతే అందులో 343 మంది అంటే దాదాపు 53 శాతం మహిళలకు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారిది. జెడ్పీటీసీలుగా 638 మంది ఎన్నికైతే అందులో 337 మంది అంటే దాదాపు 52.80 శాతం మహిళలకు ఇవ్వడం మనమంతా గమనించాలి.

మ.1.20

జడ్పీ చైర్మన్లుగా 13మంది ఉంటే అందులో 7మంది అంటే దాదాపు 53.85శాతం మహిళలకు ఇవ్వడమనేది చరిత్రలో ఎప్పుడూ చూడలేదు, వినలేదు కూడా.

201 వ్యవసాయ మార్కెట్ కమిటీలుంటే అందులో దాదాపుగా 99మంది మహిళలను చైర్మన్లుగా చేసి అందరూ సంతోషపడే విధంగా చేశారు. అంతేకాదు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో కూడా మహిళలకు ఏ ముఖ్యమంత్రి ఇవ్వని గొప్ప అవకాశాలు మా జగన్మోహన్‌రెడ్డిగారు ఇచ్చారు. ఈ రాష్ట్రంలో 2,50,985 మంది వాలంటీర్లు పనిచేస్తుంటే అందులో 1,33,000 మంది మహిళలు అంటే 53శాతం మహిళా వాలంటీర్లు ఉండటం గర్వించవలసిన విషయం.

ప్రతి గ్రామం, వార్డులలో ఉన్న సచివాలయాల్లో 1,37,000 మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పించారు. అందులో 1,21,446 మంది సచివాలయ ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తుంటే వారిలో 60,919 మంది మహిళలు ఉన్నారు. నిజంగా జగన్మోహన్‌రెడ్డిగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినందుకు మేమందరం గర్విస్తున్నాం, అదృష్టంగా కూడా భావిస్తున్నాం.

జగనన్న మహిళల కోసం ఇంత గొప్పగా ఆలోచిస్తున్నారు కదా, మరి మహిళలు జగనన్న గురించి ఏమి ఆలోచిస్తున్నారో చూడాలని అనుకున్నాం. మేము ఆలోచించామో లేదో, వెంటనే స్థానిక ఎన్నికలు

రావడం జరిగింది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పోరేషన్, మునిసిపల్ ఎన్నికలు ఇలా ప్రతి ఎన్నికల్లో కూడా మహిళలే పెద్దయెత్తున ఓట్లు వేశారు. ఎవరికి ఓటు వేశారని అడగాల్సిన అవసరం లేదు. రిజల్ట్ చూస్తే వార్ వన్‌సైడ్ అని అర్థమౌతుంది.

(అధికార పక్షసభ్యులు హర్షం వ్యకం చేశారు)

అధ్యక్షా, అన్నీ చెప్పుకునే బదులు కుప్పం గురించి చెప్పుకుందాం. ప్రతిపక్ష సభ్యులు చాలా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. పాత వైన్‌ని కొత్త బాటిల్‌లో పోస్తే ఎట్లా? కొత్తగా చెప్పమన్నారు కాబట్టి చెబుతున్నాను.

నిన్న వచ్చిన కుప్పం మునిసిపల్ ఎన్నికల ఫలితాలు నా బర్త్‌డే గిఫ్ట్‌గా నేను భావిస్తున్నాను. ఎందుకంటే మా జిల్లాలో ఆయన్ని "ఛీ" కొట్టారు. కుప్పంలో కూడా వారిని "ఛీ" కొట్టారు. చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే, కోడలు మగపిల్లాడిని కంటే అత్త సంతోషించదా అని ఆడ పుట్టుకనే అగౌరవ పరచిన చంద్రబాబునాయుడు గారు మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి పనిచేసినా కూడా మహిళలకు ఎటువంటి గౌరవం ఇవ్వకుండా, మహిళా సాధికారత దిశగా అడుగులు వేసే పనులు గానీ, రాజకీయంగా గానీ, మహిళలకు అండగా లేకుండా, మహిళా ద్రోహి అయిన చంద్రబాబునాయుడుగారిని కుప్పం మహిళలు కచ్చితంగా శిక్షించాలని ప్రార్థించాను. కుప్పం మున్సిపాలిటీ ప్రజలు కూడా మహిళా ద్రోహి అయిన చంద్రబాబునాయుడు గారికి బుద్ధి చెప్పి మహిళా పక్షపాతి అయిన జగన్మోహన్‌రెడ్డిగారికి అండగా నిలబడినందుకు కుప్పం మహిళలందరకీ సాష్టాంగ పాదాభివందనం చేస్తున్నాను. ఎందుకంటే 40సంవత్సరాలుగా కుప్పం ప్రజలను కూడా చంద్రబాబునాయుడుగారు మోసం చేస్తూనే వచ్చారు. కానీ వాళ్లకు భయంతోనే.. మీరు నిన్నటివరకు చూశారు కదా. తండ్రీ కొడుకుల బాడీ లాంగ్వేజ్. ఒక వీధి రౌడీల్లాగా, వాళ్ల వాడిన లాంగ్వేజ్ గానీ, బూతులు మాట్లాడటం, రౌడీయిజం చేయడం, మీటింగ్‌కు వచ్చిన అధికారులను చితకబాది అలాగే ఆర్వోలను భయపెట్టి డబ్బులు చూపించి ఏదేదో చేయాలనుకున్నారు. అలాంటి భయంలో ఉండిపోయిన ఆ కుప్పం ప్రజలకు జగనన్న అనే ధైర్యం దొరికింది. జగనన్న అనే అండ దొరికింది. కాబట్టి తండ్రి కొడుకులిద్దరికీ ఇవ్వాల్సిన కోటింగు మొత్తం ఇచ్చేశారు. ఎందుకంటే మూడుసార్లు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించినా కుప్పం ప్రజలకు ఆయన ఏమి చేశారని వారు ఒకసారి ఆలోచన చేశారు.

లోకేశ్ ప్రచారంలో "మానాన్న మీకోసం ఎంతో చేశారు", "జగనన్న ఏం చేశారు" ఒక్కసారి ఆలోచించుకోండి అని అన్నారు. వారు బాగా ఆలోచించుకున్నారు. 40సంవత్సరాల్లో వాళ్ల నాన్న ఏం చేశారు, రెండు సంవత్సరాల్లో జగనన్న ఏం చేశారని బాగా ఆలోచించగానే " టిడిపి ఖేల్ ఖతమ్ దుకాన్ బంద్". తట్టా బుట్టా సర్దుకొని తండ్రీ, కొడుకులు హైదరాబాదుకి పరిగెత్తే పరిస్థితి వచ్చేసింది ఈరోజు. నిజంగా ఆయన 14 సంవత్సరాలు మంచి పని చేసి ఉంటే... జగన్‌గారు అధికార పక్షంలో కూర్చొని తన

పరిపాలనతో ఎన్నికలు జరిపించారు. వాళ్ల నాయకుడు కూడా పధ్నాలుగు సంవత్సరాల్లో తాను చేసిన అభివృదిని చెప్పుకొని కుప్పంలో ఓట్లు అడిగి ఉండొచ్చు. చంద్రబాబుగారు ఏమీ చేయలేదు కాబట్టే ఆయన, ఆయన కొడుకు గల్లీ గల్లీలో తిరిగి పరిగెత్తారు. కానీ జగన్ గారు ఇక్కడే కూర్చొని తన పాలనలోని కంటెంట్‌తో, తన ఫోటోతో ఉన్న కటౌట్‌తో, ఏవిధంగా చంద్రబాబునాయుడుగారికి, లోకేష్‌కి దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యేలా చేశారో ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనించారు.

కుప్పంలో కూసాలు కదిలిపోయాయి. 40ఏళ్లుగా వారు కట్టుకున్న కోటను మా జగనన్న సింగిల్ కటౌట్, సింపుల్ స్మైల్‌తో కొట్టేయగానే ఈరోజు నిరాశతో అసెంబ్లీలో కూడా అడుగుపెట్టే ధైర్యం చాలక చంద్రబాబునాయుడు ఎక్కడ దాక్కున్నాడో అర్థం కావడం లేదు, పిలిపిస్తే చూద్దామనుకుంటున్నాను. ఎందుకంటే, ఆయన ఎన్నికల్లో ప్రచారం చేసినప్పుడు మీరు కూడా గమనించారు. ఆయన గానీ, ఆయన కొడుకు గానీ, ఏం పీకుతారని మాట్లాడారు. ఇలా పధ్నాలుగు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి, ఒక సీనియర్ రాజకీయ నాయకుడు మాట్లాడొచ్చా ? ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు ఏమి చేశారనేది స్పష్టంగా తండ్రీ, కొడుకులకు అర్థం అయి ఉంటుంది. ఇంకా ఈయనకు ఎందుకు రాజకీయం? ఈయన కొడుకైన చిట్టినాయుడుకు ఎందుకు రాజకీయం అవసరం ఉందో అర్థం కావడం లేదు. ఈరోజు ఇంత జరిగినా కూడా ఇంకా చిటికెలు వేసుకుంటూ “దమ్ముంటే రాజీనామ చేయండి” అని తిరుగుతారు. మేము ఎందుకు రాజీనామా చేయాలి? ఈ రోజు రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా కూడా మేము ధైర్యంగా నిల్చొంటున్నాం. మేము ఎలాగైతే జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన పథకాలు చెప్పుకొని ప్రజలల్లోకి వెళుతున్నామో మీరు కూడా చంద్రబాబునాయుడు గారు చేసిన అభివృద్ధిని చెప్పుకొని వెళ్లవచ్చు కదా? వారికి వెళ్లే ధైర్యం లేదు. జగన్మోహన్‌రెడ్డిగారి మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈమధ్య జగన్‌గారిని బీట్ చేయాలని స్లిమ్‌గా తయారుకావడానికి ఒంట్లో కొవ్వు తీయించుకున్నారు. కొవ్వుతోపాటు ఏమేమి తీసేశారో నాకు అర్థం కాలేదు. అసలు తిక్కతిక్కగా, పిచ్చి పిచ్చిగా, వింత, వింతగా మాట్లాడుతున్నారు. వారు కుప్పంకి వెళ్లారు “ ఈ కుప్పం గడ్డ చంద్రబాబు అడ్డ ” అంటూ ఒక డైలాగ్ చెప్పారు. కుప్పం గడ్డ చంద్రబాబునాయుడు అడ్డ కాదు, ఐస్‌గడ్డ అని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే 2019 ఎన్నికలు తరవాత ఏ ఎన్నికలు వచ్చినా ఐస్ కరుగుతూ కరుగుతూ పోయి కుప్పం మునిసిపల్ ఎన్నికలతో పూర్తిగా కరిగిపోయిందని కూడా వారు తెలుసుకోవాలని ఈ సందర్భంగా చెబుతున్నాను.

ఈ రోజు కుప్పం మునిసిపల్ ఎన్నికల్లో చంద్రబాబునాయుడుగారి నాయకత్వమే కాదు ఈ యువ నాయకుడు లోకేశ్ నాయకత్వం కూడా మాకు వద్దని మురికి కాలువలో కలిపేశారని తెలుసుకోవాలి. ఎందుకంటే చంద్రబాబునాయుడుగారికి, లోకేశ్‌కి ఈ సభ ద్వారా ఒకటి చెప్పాలనుకుంటున్నాను. “సింహంతో వేటాడటం, జగన్‌తో ఆట ఆడటం అంత ఈజీ కాదని” తెలుసుకోవాలి. ప్రతీ ఒక్కరికి ఛాంపియన్ అయిపోవాలని ఉంటుంది కానీ విజేత అయ్యేది ఒక్కరే. ఆ ఒక్కరూ మన జగనన్న అని నేను గర్వంగా చెప్పగలను. ఆట ఆడినా, ఓడినా రికార్డులలో ఉంటాం. కానీ

గెలిస్తే చరిత్రలో ఉంటాం. అలాంటి చరిత్రను సృష్టించిన మా జగనన్నకి శభాష్ చెబుతున్నాను. ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి కూడా సాధించని రికార్డును జగన్మోహన్ రెడ్డిగారు సాధించి చంద్రబాబునాయుడుకి చూపించారు. ప్రజలకోసం తపించే నాయకుడు జగనన్నకి చంద్రబాబునాయుడు నియోజకవర్గంలోని ప్రజలు కూడా అండగా ఉంటామని ఒక స్ట్రాంగ్ మెసేజ్‌ను రాష్ట్రమంతా పంపించారు. ఆ మహిళలందరికీ సెల్యూట్ చేస్తున్నాను. దిల్లీలో చక్రం తిప్పాను, దిల్లీలో చక్రం తిప్పాను అనే చంద్రబాబునాయుడు గల్లీగల్లీలో తిరిగి ప్రచారం చేసుకున్నా మున్సిపాలిటీ ఎన్నికల్లో బొక్కబోర్లా పడటం మనం చూశాం. ఎందుకంటే కుప్పం ప్రజలు కసితీరా కుమ్మేశారనేది కూడా అందరూ గమనించాలి. కుప్పం గడ్డ కూడా మా జగనన్న అడ్డ అని ఈ సందర్భంగా గర్వంగా చెబుతున్నాను. ఎందుకంటే పులివెందులలో గానీ, పుంగనూరులో గానీ ఎన్నికల్లో పోటీ చేయమనండి. అక్కడున్న ప్రజలే చితక్కొడతారు. ఎందుకంటే ప్రజలకు అండగా ఉంటూ, ప్రజల మనసు దోచుకునే విధంగా ప్రజల కోసం ఆలోచించి నిరంతరం అండగా ఉండే నాయకుల ఊర్లోకి అడుగుపెట్టే అవకాశం ఉండదు. కానీ కుప్పంలోకి అందరం వెళ్లాం, ప్రజలందరూ సాదరంగా ఆహ్వానించి మాకు అండగా నిలిచారు.

మ.1.30

తిరుగులేని మెజార్టీతో ఈరోజు కుప్పం మున్సిపాలిటీని జగనన్నకు గిఫ్ట్‌గా ప్రజలు ఇచ్చారు. వాళ్లందరికీ ధన్యవాదాలు చెబుతున్నాను. (బెల్) ఒకే ఒక మాట అధ్యక్షా! నిన్ననే అచ్చెన్నాయుడు గారి ప్రెస్‌మీట్ చూశాను. ఆయనకు చంద్రబాబునాయుడి గారి మీద బాగా కోపం ఉన్నట్టుంది. అసలు కుప్పం ఎన్నిక ఒక ఎన్నికే కాదు. అదేదో గొప్పగా మీరు గెలుపు అనుకుంటున్నారని చిటిక వేశారు. ఆ మాట ఆయనను గట్టిగా చెప్పద్దని చెప్పండి. చంద్రబాబునాయుడు గారు ఫీల్ అవుతారు. ఎందుకంటే నలభై సంవత్సరాలుగా ఆయన కోట కట్టుకుంటే ఈరోజు జగన్మోహన్‌రెడ్డి గారు ఆ కోటను ఎలా బద్దలు కొట్టారో మనం చూశాం. నిజంగా అచ్చెన్నాయుడు గారికి మళ్లీ ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచన ఉంటే నేను ఆయనకు మూడు ఆఫర్లు ఇస్తాను. ఒకటి ఆయన ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లి గెలుస్తారో, ఓడిపోతారో చూపించాలి. రెండవది ఆయన, ఆయన కొడుకు ఎంపీగా ఉన్నారు. ఆయన కూడా ఎక్కువగా మాట్లాడతారు. వాళ్లిద్దరు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లి వాళ్ల సత్తా ఏమిటో నిరూపించుకోవచ్చు. లేదా మూడవది కుప్పంలో చంద్రబాబునాయుడు గారు ముసలి వారు అయిపోయారు. మన లోకేశ్ చాలా ఎగురుతున్నారు. ఆయనని ఎమ్మెల్యేగా నిలబెట్టి ఎన్నికలకు వెళ్లమనండి. ఎవరి దమ్ము ఏమిటో తెలిసిపోతుంది. దీనికి అందరూ కూడా రాజీనామా చెయ్యాల్సిన అవసరం లేదు. ఎందుకంటే 2019 తరువాత జరిగిన ఎన్నికలలో ఈ రాష్ట్రంలో ఒకే జెండా, ఒకే ఎజెండా అది వైఎస్సార్‌సీపీ జెండా, జగనన్న అజెండా అనేది స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజలందరూ కూడా జగనన్న సుపరిపాలనకు అండగా ఉన్నారనేది మనం కళ్లారా చూస్తున్నాం. అందుకే వాళ్లకు చెప్పేది కుప్పం

నుంచి కురుపాం వరకు, ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు ఎక్కడ ఏ ఎన్నిక జరిగినా కూడా మా అన్నకే విజయం అందిస్తారు. దాని క్రెడిట్ కూడా మాకే ఇవ్వాలని జగన్మోహన్‌రెడ్డిగారిని అడుగుతున్నాం. ఎందుకంటే ప్రతీ మగవాడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందంటారు. జగనన్న విజయం వెనుక విజయమ్మ, భారతమ్మతోపాటు ఈరాష్ట్రంలో ఉన్న రెండు కోట్ల మంది అక్కాచెల్లెళ్లు కూడా ఉన్నారనే విషయాన్ని జగనన్న గుర్తు పెట్టుకోవాలి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అలాగే మా అందరి బంగారు కొండ ఆడబిడ్డలకు అండ అయిన జగనన్నకు ఈ రాష్ట్రంలోని మహిళలందరూ ఇప్పటిలాగే ఎప్పటికీ అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ (SMT. K.V. USHASRICHARAN) (కళ్యాణదుర్గం)ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు మహిళా సంక్షేమం కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఈరోజు బడ్జెట్‌లో సింహభాగం రూ. 1,05,130 కోట్లు విడుదల చేసి శరవేగంగా మహిళాసాధికారత వైపు అడుగులు వేస్తున్నారు. మహిళాసాధికారత గురించి మాట్లాడాలంటే ఇది చాలా పెద్ద సబ్జెక్ట్. మహిళాసాధికారత జరగాలంటే ఒక మహిళ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మహిళ రక్షణ గురించి, భరోసా గురించి, భద్రత గురించి, ఆరోగ్యం గురించి వీటన్నింటి గురించి మాట్లాడుకుంటేనే ఖచ్చితంగా మహిళాభ్యున్నతి జరుగుతుందని మన ముఖ్యమంత్రిగారు బలంగా నమ్మి పెద్ద మనసుతో, తల్లి ప్రేమతో, చిత్తశుద్ధితో మహిళా సాధికారత వైపు అడుగులు వేస్తున్నారు. ఈనాడు మహిళ రాజకీయంగా ముందుకు రావాలి ప్రతి ఒక్క కార్యక్రమంలో పాలుపంచుకోవాలని 50శాతం రిజర్వేషన్ ఇచ్చారు. మహిళ రక్షణ కోసం దిశ యాక్ట్, దిశ బిల్లు, దిశ యాప్, మద్యపాన నిషేధం, స్వేచ్ఛ వంటి ప్రోగ్రాంలు ఇచ్చారు. మహిళల ఆరోగ్యం కోసం జగనన్న సంపూర్ణ పోషణ, జగనన్న సంపూర్ణ పోషణ ప్లస్ వంటి పథకాలు, మహిళలు ఆర్థికంగా ఎదగాలని వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, సున్నా వడ్డీ పథకం, బ్యాంక్ లింకేజ్ అదేవిధంగా యునైటెడ్ నేషన్స్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కోసం ఏదైతే చెప్పారో వాటిని పాటిస్తూ జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, అమ్మఒడిని ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనిచేస్తోంది. జగనన్న సుదీర్ఘమైన పాదయాత్రలో చాలామంది మహిళలు వచ్చి ఆయనను కలవడం జరిగింది. వాళ్లందరూ ఉండడానికి ఇల్లు లేదంటే మహిళ యొక్క ఆత్మగౌరవం పెంచేలాగా ఈరోజు నవరత్నాలలో భాగంగా మహిళ పేరిట ఇల్లు మంజూరు చేసి, రిజిస్ట్రేషన్ చేస్తూ వాటిని కట్టిస్తున్నాము. అదేవిధంగా మహిళా సంక్షేమంపై మాట్లాడాలంటే ‘women welfare is a sign of socialism’ అని జగనన్న బలంగా నమ్ముతున్నారు కాబట్టి ఈరోజు బాలింతలకు, గర్భవతులకు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్‌తో బాలింతలకు, గర్భవతులందరికీ కూడా బియ్యం, పప్పు, కూరగాయలు, పాలు, బాలామృతం

ఇస్తున్నారు. గణాంకాలు చూసినట్లైతే సంవత్సరానికి రూ.1956కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వంలో సంవత్సరానికి రూ.500కోట్లు మాత్రమే మహిళ పోషణ కోసం ఖర్చు చేశారు. మనం ప్రతీ సంవత్సరం రూ.1900కోట్లు ఖర్చు పెడుతున్నాం. అంటే వాళ్లు గతంలో ఐదు సంవత్సరాలలో ఎంతైతే ఖర్చు పెట్టారో దానిని మనం ఒక్క సంవత్సరంలోనే ఖర్చు పెడుతున్నామని తెలియజేస్తున్నాను. ఎందుకంటే ప్రతిపక్షసభ్యులు ఎప్పుడు మహిళాభ్యున్నతి కోసం ఏమి చేశారని మమ్మల్ని టార్గెట్ చేస్తూ మాట్లాడుతుంటారు. గత ప్రభుత్వం మహిళల పోషణ కోసం నాలుగు సంవత్సరాలలో ఖర్చు చేసినది మనం ఒక సంవత్సరంలోనే ఖర్చు పెడుతున్నామని చాలా గర్వంగా చెబుతున్నాను. అదేవిధంగా గత ప్రభుత్వంలో ప్రతీ ఒక లబ్ధిదారునికి రూ.210 మాత్రమే ఖర్చు పెట్టారు. ఈరోజు మనం గిరిజన ప్రాంతాలలో ఒక లబ్ధిదారునికి రూ.1100, మైదాన ప్రాంతాలలో రూ.850లు ఖర్చు పెట్టి మహిళా పోషణ గురించి చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నాం. అదేవిధంగా మహిళా భద్రత గురించి, మహిళా రక్షణ గురించి, మహిళల్లో ధైర్యం నింపాలని మన ముఖ్యమంత్రిగారు దిశ యాక్ట్, దిశ బిల్లును కేంద్రప్రభుత్వానికి పంపించారు. దిశ యాప్ గురించి మనం ఈరోజు మాట్లాడాలంటే గ్రామ స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు గ్రామ మహిళా కార్యదర్శి, మహిళా పోలీసు, అంగన్‌వాడీ వర్కర్లు, టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, సిడిపిఓ, డిసిపి ఒక అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేసి ఆడపిల్లలను కాపాడుతున్నాం. అదేవిధంగా మహిళల హక్కులను కూడా కాపాడుతున్నాం. One stop Disha Centre ద్వారా ఒక లేడీ ఎస్సై, లేడీ డాక్టర్, కౌన్సిలర్, లీగల్ అడ్వైజర్ వల్ల మహిళలకు పరిపూర్ణమైన న్యాయం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో చాలావరకు ప్రైమరీ విక్టిమ్స్ కానీ, సెకండరీ విక్టిమ్స్ కానీ బయటకు రాలేదు. ఎక్కడ కూడా కంప్లైంట్స్ రైజ్ చేసే ధైర్యం లేదు. ఎందుకంటే shame of divorce, shame of rape and shame of dishonour అని వాళ్లు ఇంట్లోనే ఉండిపోయారు. మన ప్రభుత్వంలో ఒక confidentiality maintain చేస్తూ women privacy ని గౌరవిస్తూ ఆమెకు రేప్ లేదా ఇంకొక ఇబ్బంది కలిగిన వెంటనే లేడీ ఎస్సై, డాక్టర్, కౌన్సిలర్ ఆమెకు ధైర్యం నింపుతూ, ఆమెలో ఆత్మవిశ్వాసం నింపడానికి లీగల్ అడ్వైజర్ (లా) ద్వారా ముందుకు తీసుకువెళుతున్నాం. ఇటువంటి వ్యవస్థ భారతదేశంలో ఎక్కడా లేదని చాలా గర్వంగా చెప్పుకుంటున్నాం. ముఖ్యమంత్రిగారు దిశ యాప్ ద్వారా మహిళలకు, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే ఆడపిల్లలకు తక్షణ న్యాయం చేస్తున్నారు. ఉదహరణకి నెల్లూరులో ఒక అమ్మాయి ఆటో ఎక్కిన వెంటనే ఆ ఆటో డ్రైవర్ వేరే దారిలో వెళ్లడం గుర్తించి ఆమె దిశ యాప్‌లో ఎస్ఓఎస్ నొక్కగానే ఏడు నిమిషాలలో మన పోలీసు ఆ అమ్మాయిని రక్షించడం జరిగింది. అదేవిధంగా కర్నూలులో ముగ్గురు సభ్యులు గల కుటుంబం విషం తీసుకున్న తరువాత వారి మనసులో పరివర్తన కలిగి మేం బ్రతకాలని ఎస్ఓఎస్ నొక్కితే ఎనిమిది నిమిషాలలో పోలీసు అక్కడికి వెళ్లి వాళ్లందరినీ ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. అనంతపురం జిల్లాలో ఒక అమ్మాయిని ఒక అబ్బాయి మోసం చేస్తే ఆమె విషం తీసుకున్న తరువాత ఆమెలో పరివర్తన కలిగి ఆమె పోలీసులకి వెంటనే ఫోన్ చేస్తే ఏడునిమిషాలలో పోలీసులు దిశ యాప్ ద్వారా ట్రేస్ చేసి ఆమెను రక్షించడం జరిగింది.

మ.1.40

అధ్యక్షా, అనంతపూర్ టు విజయవాడ ఒక మహిళా ఉద్యోగిని అర్ధరాత్రి ప్రయాణిస్తున్నప్పుడు ఒక అబ్బాయి మిస్‌బిహేవ్ చేస్తుంటే నంద్యాల దగ్గర ఆమె ఎస్ఓఎస్ నొక్కితే 8 నిమిషాల్లో పోలీసులు అక్కడకు వెళ్లి ఆ అబ్బాయిని అరెస్టు చేయడం జరిగింది. అంటే దిశ యాప్ ద్వారా ఈరోజు జీరో ఎఫ్ఐఆర్, పోక్సో కేసులు, గర్ల్ ట్రాఫికింగ్, చైల్డ్ మ్యారేజెస్ ఇవన్నీ చాలా బాగా అరికడుతున్నామని చాలా గర్వంగా చెప్పుకుంటున్నాము. This also leads to women empowerment because women given lot of self confidence leads to women empowerment అని మనం ఈరోజు చెప్పుకోవచ్చు. No woman can be empowered if she is not financially stable. Financially stable అనేది కూడా మనం గ్రాస్ రూట్ లెవల్లో తీసుకుని పోతేనే మనం నిజంగా సక్సెస్‌ఫుల్ అవుతామని మన ముఖ్యమంత్రి గారు చాలా బాగా తెలుసుకున్నారు కాబట్టి వై.ఎస్.ఆర్. ఆసరా ప్రోగ్రామ్‌ని ప్రవేశ పెట్టారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో పసుపు, కుంకుమ పేరుతో రూ.10,000 ఇచ్చి మహిళలందర్నీ మోసం చేసే ఒక కార్యక్రమం చూశాము. ఆ సమయంలో డ్వాక్రా సంఘాలన్నీ సీ గ్రేడ్, డీ గ్రేడ్‌గా వచ్చాయి. అయితే మన ప్రభుత్వంలో ఎవరైతే డ్వాక్రా సంఘాల్లో మహిళలు అర్హత కలిగివున్నారో వాళ్లందరికీ దాదాపు రూ.12,750 కోట్లు ఇచ్చి వారికి న్యాయం చేశాము. ఎందుకంటే ఆసరా ప్రోగ్రామ్‌ని నియోజక వర్గాల వారీగా చేసుకున్నాము. నవరాత్రి ఉత్సవాలతోపాటు ఆసరా ఉత్సవాలు కూడా మనకు జరిగాయి. ప్రతి ఒక్క మహిళ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అరగంట కార్యక్రమంలో కూర్చుని తాను పాలుపంచుకుని మేము సైతం అని ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేసుకున్నారు.

అధ్యక్షా, బీసీలను కేవలం ఓటుబ్యాంకుగా చూసిన టీడీపీ గవర్నమెంటు నిజంగా వాళ్ల అభ్యున్నతి కోసం ఏమీ చేయలేదు. అయితే మన జగనన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలందరికీ వై.ఎస్.ఆర్.చేయూత అనే కార్యక్రమం ద్వారా వారు ఆర్థికంగా బలపడాలని మల్టీ నేషనల్ కంపెనీలతో ఎం.ఓ.యు.లు చేసుకున్నారు. Procter & Gamble, Dairy farming, చిన్న చిన్న కిరాణా వ్యాపారాల ద్వారా గ్రాస్‌రూట్ లెవల్లో మహిళలను ఆర్థికంగా బలపరచే విధంగా చేస్తున్న కార్యక్రమాలు ఈరోజు మనం చూస్తున్నాం. It is a point to be noted sir, India is in villages. కాబట్టి గ్రామాల్లో అభ్యున్నతి జరిగితేనే, మహిళ ఆర్థికంగా బలపడితేనే ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది, సురక్షితంగా ఉంటుంది, చాలా సంతోషంగా ఉంటుంది అని మన ముఖ్యమంత్రి గారు పసిగట్టారు కాబట్టి నిజంగా యావత్ ఆంధ్రప్రదేశ‌లోని మహిళల తరఫున ముఖ్యమంత్రి గారికి నిండు హృదయంతో మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

If women has to be empowered, self confidence has to be in smaller ages. అంటే గర్ల్ ఎంపవర్‌మెంట్ జరిగితేనే కచ్చితంగా విజయవంతంగా విమెన్ ఎంపవర్‌మెంట్ జరుగుతుందని మన ముఖ్యమంత్రి గారు బలంగా నమ్మారు. United Nations has suggested Right to Survival, Right to Development, Right to Protection, Right to Participation -

Right to survival లో కచ్చితంగా మనం భ్రూణ హత్యలని తగ్గించాము. Right to Development లో అమ్మఒడి ద్వారా, జగనన్న విద్యా దీవెన ద్వారా, జగనన్న వసతి దీవెన ద్వారా కచ్చితంగా మంచి ఎడ్యుకేషన్‌ని అందిస్తున్నాము. Mental and physical health కోసం మంచి ఫుడ్ కూడా మనం పెడుతున్నాము. Right to Protection లో ఏవైతే యాక్ట్సు ఉన్నాయో, Child Labour Act, POCSO Act, 2012, ITP Acts ఇవన్నీ కూడా చాలా బాగానే మనం నిర్వహిస్తూ యాక్షన్ తీసుకుంటున్నాము. Right to Participation Act కి సంబంధించి ఎన్నో రాష్ట్రాలను చూస్తే చాలా తక్కువగా పార్టిసిపేషన్ ఉంటుంది. మన రాష్ట్రంలో జగనన్న girl child development కోసం మంచి కార్యక్రమాన్ని అంటే International Girl Child Day was celebrated as బాలికల దినోత్సవం అని మనం జరుపుకుంటున్నాము. Girl is the future అంటూ అనంతపూర్ జిల్లాలో బాలికలే భవిష్యత్తు అని ఒక ప్రోగ్రామ్ చేశాము. ఈ ప్రోగ్రామ్‌లో 11 –16 సంవత్సరాల బాలికలను అంటే గ్రామస్థాయి పరిపాలన నుంచి కలెక్టర్ లెవల్ పరిపాలనలో రోజూ వాళ్లను కూర్చోబెట్టడమే కాకుండా ఒకరోజు అఫీషియల్‌గా బాలికలకు డ్యూటీస్ వేయడం వలన వాళ్లందరూ చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. ఈ విధంగా అనంతపూర్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 513 మంది బాలికలు ఒకరోజు అధికారికంగా డ్యూటీల్లో ఉన్నారు. అనంతపూర్ జిల్లా వెనుకబడిన జిల్లా. ఇక్కడ బాల్య వివాహాలు ఎక్కువగా ఉంటాయి. టీనేజి ప్రెగ్నెన్సీస్ ఎక్కువగా ఉంటాయి. Teenage pregnancy is a very threat to women empowerment. అనంతపూర్ జిల్లాలో బసవిని పద్ధతి గానీ, చైల్డ్ మ్యారేజెస్ ఎక్కువగా ఉంటాయి. అవన్నీ కూడా మనం పసిగట్టేందుకు "బాలికలే భవిష్యత్తు" అనే ప్రోగ్రామ్ ఎట్లా తోడ్పడిందంటే 513 మంది బాలికలు ఎవరైతే పార్టిసిపేట్ చేశారో వాళ్ల నిర్ణయం కూడా we had recommended to the Government. ఎందుకంటే పిల్లలకి వాళ్ల మనసులో ఆత్మవిశ్వాసం పెరగాలని, those girl children were very much happy, delighted and at the end of the day వాళ్లు చాలా సంతోషంగా ఫీల్ అయ్యారు.

"తెలుసుకో– ఎదుగు" అనే ప్రోగ్రామ్ to protect the interest of children చేయడం జరిగింది. దాంట్లో గ్రీవెన్సెస్‌లో పాఠశాల బాలికలు, బాలురు వచ్చి కూర్చుని ఆ గ్రీవెన్సెస్‌ని చూసి they get into the thought process how to develop the society, how to I participate in the society అనేది ఒక వినూత్నమైన ప్రోగ్రామ్. ఇది కేవలం వై.ఎస్.ఆర్.సి.పి. గవర్నమెంటు సొంతం అని నేను చాలా గర్వంగా చెబుతున్నాను.

వై.ఎస్.ఆర్.కిశోరి వికాసం ప్రోగ్రామ్ – This is very important for a girl child development. ఎందుకంటే ఈ programme throughout the State మనం చేశాము. Teenage leads to lot of infatuation కాబట్టి good touch, bad touch, molestation, child marriage గురించి, teenage pregnancy గురించి ఎక్కువగా menstrual hygiene గురించి చెప్పి sanitary napkins కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. We strongly believe that if a girl is empowered, then automatically it leads to women empowerment అని బలంగా

నమ్ముతున్నాము. This was one of the yeoman programmes which was taken up in our Government అనేది చెప్పడానికి చాలా గర్విస్తున్నాను. రాజకీయంగా జగనన్న మహిళలకు అవకాశం ఎలా ఇచ్చారంటే గతంలో భారతదేశ చరిత్ర చూస్తే ఫింగర్స్‌లో లెక్కపెట్టేవాళ్లం. If you take the data from 1960 ఒక మహిళా ప్రధానమంత్రి, మహిళా రాష్ట్రపతి, ఇద్దరు మహిళా లోక్‌సభ స్పీకర్లు అని చెప్పేవాళ్లము. ఇంచుమించుగా 16, 17 మంది మహిళా ముఖ్యమంత్రులని మేము ఫింగర్స్‌లో కౌంట్ చేస్తాము. అయితే ఆంధ్ర రాష్ట్ర సినారియో మనం పొలిటికల్‌గా తీసుకుని చూస్తే it is uncountable. So Andhra Pradesh political scenario Vs. Indian political scenario, opportunities for women అని మనం తీసుకుంటే మనం చాలా అన్‌కౌంటబుల్‌గా ఉంటాము. ఎందుకంటే ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో చూస్తే కూడా మహిళా మునిసిపల్ కార్పోరేషన్లు 67 శాతం, నగర పంచాయతీ మహిళా చైర్‌పర్సన్స్ 60 శాతం, మహిళా సర్పంచ్‌లు 57 శాతం, మహిళా ఎంపీటీసీలు 54 శాతం, మహిళా మార్కెట్‌యార్డు చైర్మన్లు 54 శాతం, మహిళా వాలంటీర్స్ 53 శాతం, మహిళా ఫంక్షనరీస్ 50 శాతం, బీసీ చైర్‌పర్సన్, ఇతర కులాల చైర్‌పర్సన్, జనరల్ చైర్‌పర్సన్, డైరెక్టర్లు చూస్తే 51 శాతంలో మనం ఉన్నాం. ఆకాశంలో సగం అంటూ అవకాశంలో కూడా మనకి జగన్మోహన్ రెడ్డి గారు సగం కల్పించారు కాబట్టి really this idea itself shows the commitment of the Chief Minister, because women in politics will build a better world అని ఆయన నమ్ముతున్నారు కాబట్టి ఇటువంటి అవకాశాలు ఆయన ఇచ్చారు. ప్రతీ రంగంలో కూడా మహిళలు ఎదగాలి, వాళ్లు ముందుకు వచ్చి పాలన పంచుకోవాలన్న మనసు చాలా మందికి ఉండదు. ఇటువంటి మనసున్న మహరాజు దగ్గర మేము ఉంటూ ఈ రోజు ఎమ్మెల్యేగా పని చేస్తున్నాం కాబట్టి this is a very great honour as an MLA to me. I take this opportunity to thank our Chief Minister garu and also yourself for giving me this opportunity to speak. Thank you.

మ.1.50

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI)(చిలకలూరిపేట): Respected Speaker Sir, thank you very much for allowing me to speak on today's topic "Women Empowerment". I would like to start by congratulating the Leader of the House for the emphatic win registered in Municipal polls and also thank him for giving due representation to women in all spheres of governance. Hon'ble Speaker Sir, in the 19th Century, Smt.Savitri Bai Phule garu had given a war cry to all the women stating "awake, arise, educate, smash traditions and liberate." But Sir, unfortunately even today, in the 21st Century, we see women under respected in all spheres of life. I would also like to reiterate that our Hon'ble Chief Minister has given true meaning to the call and has done all that it needs to ensure that women get what they deserve and it is evident that his actions also led to reiterate that.

Speaker Sir, today I am standing in front of you to put forth my opinion that all his actions are a living testimony. I repeat that all his actions are a living testimony for giving due representation to women in the State. Sir, it is a fact that when given an opportunity to women, women have not left any stone unturned to prove their capacity and capability. If you look around, we can get numerous examples to

substantiate this fact. The recently concluded Tokyo Olympics and Para Olympics are classic examples about how women have brought glory to the nation when given an opportunity to them. One of them being one from Telugu land by name P.V.Sindhu.

Sir on behalf of all the women, I thank our Hon'ble Chief Minister for reposing faith in ''nari sakthi'' and giving us the opportunity to prove ourselves. I would just like to high light some of the data from the recently concluded local body polls. Out of the 635 YSRCP MPPs., a whooping 64% are women candidates. Out of 13 YSRCP ZP Chairmen, 54% are women. Out of 12 Corporation Mayors, again 67% of them are women. Out of 74 Municipal Chairmen, again 59% of them are women. Out of 135 nominated Corporation Chairmen, around 50% of them are women. Besides due representation given to women, majority of the schemes introduced by the Hon'ble Chief Minister are women centric. A scheme named "YSR Cheyuta", the brain child of our Hon'ble Chief Minister is a perfect live example of women empowerment, a welfare oriented scheme focussing on building economic sustainability. Around 24 lakh SC, ST, BC, Minority women have been benefitted through this scheme. It has empowered them by guiding into entrepreneurship and helping them to establish a strong business creating their own employment opportunities and to be financially stable by themselves. Also to alleviate women out of debt trap and financial burden, our Hon'ble Chief Minister introduced schemes like 'YSR Aasara' and 'Sunna Vaddi'.

Speaker Sir, in the United Nations, Sustainable Development Goals 2030, gender equality and women empowerment is one of the most important agenda. I feel proud to say that compared to any State or any country, we are far ahead in reaching towards the gender equality through the schemes and initiatives taken by Jagananna Government. Besides these schemes and initiatives, our Hon'ble Chief Minister also gives utmost importance to women safety in our State. Disha app introduced by the Hon'ble Chief Minister is a true blessing for women and girls in distress and who are facing many problems. Several times it proved to be a great source of help and safety for women and girls in the State. There are several cases as thousands of women and girls got the application downloaded and received help many times from police within no time. Speaker Sir, I cannot recollect that there has been any Government in the past that has been so much considerate about giving women what they deserve and what they need. So, now on behalf of all the women in our State, I can proudly say to our Hon'ble Chief Minister that we whole heartedly thank him for embarking this noble tradition.

Speaker Sir, there is a saying in Sanskrit language. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః, యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రఫలాః క్రియాః which means where women are honoured, divinity blossoms there and when they are dishonoured, all actions remain unfruitful. I am sure all these attempts and initiatives taken by our Hon'ble Chief Minister, Sri Y.S.Jagan Mohan Reddy will definitely yield positive results for all of us and also especially to the State. Here Sir, I would like to share one of my experiences with our leader. I was going through a hurdle. During that time, I met our leader. He gave me strength stating that "like a father, like a brother, you are like my sister, trust me. I am with you, be confident." I repeat, our leader gave me strength by stating that "like a father, like a brother, you are like my sister, trust me. I am with you, be confident." Speaker Sir, this is the confidence not only a woman representative like me got from my leader. Today every woman in the State

feels the same. I want this message to reach to the entire women in the State. That is the reason as to why I took the opportunity to repeat as to what has happened. This gives us strength and support and I wish every woman feels very bold in the State and our leader, the Chief Minister of Andhra Pradesh whom we call brother of the State, Jagananna is brother for all the women in the State. I thank the Leader of the House and also the Speaker Sir for giving me this opportunity. Thank you Sir.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT. VISWASARAI KALAVATHI)(పాలకొండ): ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు మహిళాసాధికారత అంశంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలను తెలియజేసుకుంటూ, మహిళల స్థితిగతులు బాగుపడందే సమాజం అభివృద్ధి చెందదు. ఏ పక్షియైనా ఒక రెక్కతో ఎగరలేదని స్వామి వివేకానంద అన్న ఆ మాటను నేను గుర్తు చేస్తున్నాను. ఈ సిద్ధాంతాన్ని నమ్మిన మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు మహిళాసాధికారత కొరకు, వారి అభివృద్ధి నిమిత్తం నిరంతరం ఆలోచన చేస్తూ కొత్త కొత్త పథకాలను ప్రవేశపెట్టడం మనందరం చూస్తున్నాము. మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించడం కోసం, వారి ఆర్థికాభివృద్ధికి భరోసానివ్వడం కోసం, ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందనే మాటను నిజం చేస్తూ మన రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు ప్రవేశపెట్టిన పథకాలైన అమ్మఒడి, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాలు నిజమైన మహిళా సాధికారతకు బాటలు వేస్తున్నాయి. “నిన్ను చూసి చప్పట్లు కొట్టే పదివేళ్లకన్నా కన్నీరు తుడిచే ఒక వేలు మిన్న” అన్న మాటకు ప్రతి రూపంగా జగనన్న ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడి కన్నీటి చుక్కను తుడవాలనే ఒకే ఒక్క గొప్ప ఆశయంతో ప్రజాసంకల్ప యాత్రకు తొలి అడుగు పడి నవంబర్ 6వ తేదీ నాటికి నాలుగు సంవత్సరాలైన సందర్భంగా జగనన్నకు హృదయపూర్వకమైన అభినందనలు, నమస్కారాలను తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఆ రోజు పాదయాత్రలో 3,648కిలోమీటర్ల పాదయాత్రలోనే అన్నివర్గాల తాలూకు ఆకాంక్షలను నెరవేర్చాలన్న తపనతో అందరి తాలూకు అభివృద్ధికి ఆ రోజే బాటలు వేయడం వలన ఈ రోజు ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం ఈ రెండున్నరేళ్ల పరిపాలనలో చూస్తున్నాము. జగనన్న ప్రతి అడుగు ప్రజాహితంగా, ప్రతిశ్వాస ప్రజాధ్యాసగా ఎక్కడా లేనన్ని పథకాలను మన రాష్ట్రంలో అమలు చేస్తూ దేశవ్యాప్తంగా అందర్నీ ఆకర్షిస్తూ, ఆసక్తిని కలిగిస్తున్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమంత్రులు మన రాష్ట్రం వైపు చూసే విధంగా దోహదపడుతున్నాయి.

మ.2.00

ముఖ్యంగా మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం మన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వమని చెప్పక తప్పదు. మహిళలు సాధించిన ప్రగతిని బట్టి సమాజ ప్రగతిని కొలవవచ్చని చెప్పిన అంబేడ్కర్ గారి ఆశయాలను, ఆలోచనలను స్ఫూర్తిగా స్వీకరించి జగనన్న ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడం జరుగుతోంది. మహిళల సమగ్ర వికాసం, సంక్షేమం, మహిళల రక్షణ, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, మహిళలకు అండగా నిలుస్తున్న ఏకైక

ప్రభుత్వంగా మన జగనన్న ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుంది. అమ్మ కడుపులో ఉన్న శిశువు నుంచి అవ్వ వరకూ ప్రతి దశలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తోన్న ప్రభుత్వం మన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని చెప్పవచ్చు.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్షస్థానం వహించారు.)

అధ్యక్షా, ఆనాడు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ, గర్భంలో పడిన నాటినుంచి అమ్మమ్మ దశ వరకూ ప్రతి మహిళ ఈ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని నేను కోరుకుంటున్నానని జగనన్న గతంలో చెప్పారు. ఆ మాటలకు అనుగుణంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాలు గిరిజన ప్రాంతం మరియు ఇతర ప్రాంతాల్లో ఉన్న మహిళల ఆరోగ్యం కోసం తీసుకురావడం జరిగింది. ఈ పథకాల ద్వారా తల్లులు మరియు శిశువులకు పోషకాహారం అందించడం జరుగుతోంది. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందిస్తూ తల్లులకు ఆయన అండగా నిలిచారు. అంతేగాక, పేద తల్లులకు భారం కాకుండా పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, షూలు, బెల్టులను కూడా సకాలంలో అందించడం జరుగుతోంది. పిల్లల చదువులు పేదవారికి భారం కాకూడదనే ఒక గొప్ప మనసుతో విద్యాదీవెన, వసతిదీవెన వంటి పథకాలను జగనన్న అమలుచేస్తూ రాష్ట్రంలోని పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సహకరించడం జరుగుతోంది.

అధ్యక్షా, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించే విధానాన్ని ప్రోత్సహించడానికి, వారిపై వడ్డీ భారాన్ని తగ్గించడానికి మన రాష్ట్రప్రభుత్వం వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని అమలుచేయడం జరుగుతోంది.

అధ్యక్షా, ఆడపిల్లకు ఆస్తి హక్కు అనేది గొప్ప వరం. నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం క్రింద 30.22 లక్షల ఇళ్ల పట్టాలను మహిళా లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ, ఆ కార్యక్రమం ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగించడమనేది గౌరవ ముఖ్యమంత్రి గారి గొప్ప మనస్సును తెలియజేస్తుంది. మా గిరిజన ప్రాంతంలోని కొండపోడు పట్టాలను దరఖాస్తు చేసుకున్న మహిళలకు ఇవ్వడం జరిగింది. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడం కోసం జగనన్న విద్యాదీవెన, వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం, జగనన్న పాల వెల్లువ వంటి వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను గౌరవ ముఖ్యమంత్రి గారు అమలుచేయడం ఎంతో సంతోషదాయకం. మహిళల భద్రత విషయంలో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా దిశ చట్టాన్ని ప్రవేశపెట్టి 13 జిల్లాల్లో 18 దిశ మహిళా పోలీస్‌స్టేషన్లను ఏర్పాటుచేసి, ఆ పోలీస్‌స్టేషన్లలో రెగ్యులర్ డిఎస్‌పిలను నియమించడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో మహిళా హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

అధ్యక్షా, నేడు రాష్ట్రంలోని ప్రతి మహిళలో ఆత్మవిశ్వాసం పెరిగి మాకు జగనన్న ఉన్నారనే భరోసాను కలిగి ఉన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో మహిళా సంరక్షణ కార్యదర్శిని ఏర్పాటుచేసి గ్రామంలోని మహిళలు మరియు పిల్లల భద్రత సమస్యలను పరిష్కరించడం జరుగుతోంది. గిరిజన

ప్రాంతాల్లో 30 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను ఏర్పాటుచేసి, అన్నింటిలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించడం ఎంతో సంతోషదాయకం. గత ప్రభుత్వంలో డ్వాక్రా మహిళలకు అన్యాయం జరిగింది. నేడు ఎటువంటి హామీ లేకుండా రూ.20లక్షల వరకూ డ్వాక్రా సంఘాలకు ఇవ్వడం జరుగుతోంది.

అధ్యక్షా, మహిళలకు రావలసిన పెన్షన్లు, పథకాలు ఇంటివద్దకే వచ్చి ఇవ్వడం నిజంగా ఎంతో అభినందనీయం. మేమంతా ఈ ప్రభుత్వంలో పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాము. ఈ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక ఉన్నతమైన పదవులు మహిళలకు ఇచ్చిన ఘనత శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారికే దక్కుతుంది.

అధ్యక్షా, రాష్ట్రవిభజన జరిగిన తర్వాత ఆర్థికలోటు కారణంగా, తెలుగుదేశం ప్రభుత్వం అసమర్థపాలన వల్ల, కరోనా వ్యాధి వల్ల ఆర్థికంగా వెనుకబడినప్పటికీ, గౌరవ ముఖ్యమంత్రి గారు చిరునవ్వుతో అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొంటూ, ఈ రాష్ట్రప్రజల సహకారం మరియు ఆశీస్సులతో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతుందని నేను మీద్వారా తెలియజేస్తున్నాను. ఎన్నో మంచి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవచేయడంలో మాకు కూడా భాగస్వామ్యం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మీద్వారా నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి దాసరి సుధ(SMT. DASARI SUDHA): అధ్యక్షా, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి ముందుగా నా ధన్యవాదాలు. మహిళా పక్షపాతి ప్రభుత్వంలో పనిచేయడం కోసం నాకు అవకాశం ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మహిళా సాధికారత గురించి వినడమే గానీ గతంలో మనం చూడలేదని గౌరవసభ్యురాలు రోజాగారు ఇంతకుముందే చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు పాదయాత్ర చేసిన సందర్భంలో స్వయంగా పేదప్రజల కష్టనష్టాలు చూసిన తర్వాత జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ విద్యాదీవెన, వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం వంటి అనేక పథకాలు మహిళల కోసం అమలు చేయడం జరుగుతోంది.

మ.2.10

ఇది ఒక్కటే కాకుండా స్త్రీల భద్రత కోసం దిశ బిల్లును తీసుకురావడం, దిశ యాప్‌ను ప్రారంభించినప్పుడు కూడా ముఖ్యమంత్రిగారు తన మాటల్లో మీకు ఒక అన్నలా తోడు ఉంటానని ఆ రోజు మన రాష్ట్రంలో ఉన్న మహిళలందర్నీ ఉద్దేశించి చెప్పారు. ఒక సోదరుడిలా ఆలోచించి గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ప్రోగ్రామ్‌ను తీసుకురావడం మనం చూస్తున్నాము. 18మహిళా పోలీసు స్టేషన్లు, 18మినీ బస్సులు, అంటే క్రైమ్ ఇన్వెస్టిగేషన్లు త్వరగా జరిగి, సత్వర న్యాయం జరిగే విధంగా వాటికోసం రూ.3.42కోట్లు పెట్టి ఒక్కో బస్సును ప్రభుత్వం కొనుగోలుచేయడం వంటివన్నీ ముఖ్యమంత్రిగారికి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియచేస్తుంది.

ఇది ఒక్కటే కాకుండా, మహిళలు, మరీ ముఖ్యంగా గర్భిణీ స్త్రీల మరణాలకు రక్తహీనత ప్రధాన కారణం అని మనందరికీ తెలుసు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ స్కీమ్ ద్వారా మహిళలందరికీ లబ్ధి చేకూరుతుంది. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో రూ.2,761కోట్లు ఖర్చు చేసింది. కానీ మన ప్రభుత్వం 2019-20కు వచ్చేసరికి సుమారు రూ.1076కోట్లు మొదటి సంవత్సరమే ఖర్చు చేసింది. గత ప్రభుత్వం యావరేజ్‌గా రూ.500కోట్లు pregnant and lactating women health కోసం, పిల్లల కోసం కేటాయిస్తే, మన ప్రభుత్వం దాదాపు రూ.1900కోట్లు, అంటే దాదాపు నాలుగు రెట్ల కన్నా ఎక్కువ ఖర్చు చేస్తోంది. ఇలా ప్రతి ఒక్క విషయంలోనూ, స్త్రీలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవం పెంచడం, స్త్రీల ఆరోగ్యం, భద్రత, ప్రతి విషయంలో సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతున్న మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వంలో పనిచేస్తున్నందుకు మన రాష్ట్రంలోని మహిళలందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీకు కూడా ధన్యవాదాలు సార్.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT. ADIREDDY BHAVANI) (రాజమండ్రి నగరం): అధ్యక్షా, మహిళా సాధికారత, చైతన్యం, అభ్యున్నతికి పెద్దపీట వేసి ఎంతో కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారికి కూడా ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలని చెప్పి ఆరోజు డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టడం జరిగింది. అలాగే మహిళలందరికీ ఆస్తిలో సమాన హక్కును కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుగారికే చెందుతుంది.

తెలుగుదేశం పార్టీ ద్వారా విద్య, ఉపాధిలో 33శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. మహిళా కండక్టర్లను ఆర్టీసీలో నియమించడం కూడా మొట్టమొదటిసారి చంద్రబాబునాయుడుగారి హయాంలోనే జరిగింది. మహిళల అభ్యున్నతి కోసం అనేక విధాలుగా దశాబ్దాలుగా ఎంతో కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను.

ఇప్పుడు డ్వాక్రా సంఘాల్లో సమయానికి డ్వాక్రా రుణాలు కట్టినవారికి కాకుండా, రుణాలు కట్టనివారికి మాత్రమే ప్రోత్సాహాలు ఇస్తున్నారు. ఇందులో అందరికీ న్యాయం జరిగేలా చూసే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా మేము కోరుకుంటున్నాము.

మహిళల సమస్యలకొస్తే మద్యపాన నిషేధం అని ఈ ప్రభుత్వం చెబుతోంది. ఈరోజు దానిపైన చాలా ఆదాయం ప్రభుత్వానికి వస్తోంది. నాసిరకం మద్యం తాగి చాలా కుటుంబాల్లో మహిళలు వారి భర్తలను కోల్పోవడం కూడా జరుగుతోంది. ప్రభుత్వం ఏదైతే పూర్తి మద్యపాన నిషేధం అని చెప్పడం జరిగిందో ఆ మాటకు కట్టుబడి అది అమలు చేయవలసిందిగా మేము కోరుకుంటున్నాము.

అధ్యక్షా, మహిళలపైన అత్యాచారాలు, హత్యలు రెండున్నర సంవత్సరాల్లో విపరీతంగా పెరిగిపోయాయి. ఇది నేను చెప్పేది కాదు, Crime in India 2020, Ministry of Home affairs నుంచి వచ్చిన నివేదిక ఇది.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

ఇందులో లైంగిక వేధింపుల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండవ స్థానంలో ఉంది. దీనిపైన ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈరోజు ఎక్కడా కూడా మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. ఇక్కడ సీతానగరంలో నాలుగు నెలల క్రితం ఒక మహిళ పైన గ్యాంగ్ రేప్ జరిగింది. ఇంతవరకూ ఆ నిందితులపైన ఏమీ చర్యలు తీసుకోలేదు. ఇలా చాలా కేసులు ఉన్నాయి. గత రెండున్నర సంవత్సరాల్లో మహిళలపై 530కి పైగా అఘాయిత్యాలు, దాడులు జరిగాయి. మహిళలపై ఈ దుశ్చర్యలకు ఎవరైతే పాల్పడ్డారో వెంటనే వారిమీద చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టి పెట్టాలని కోరుకుంటున్నాము.

అదేవిధంగా దిశ చట్టం అని ఈరోజు ఏదైతే చెబుతున్నారో, అది ఇంకా చట్టంగా ఆమోదం అయినట్టు లేదు. ఈ దిశ చట్టం ఆధారంగా ఎంతమందిపై చర్యలు తీసుకున్నారో ప్రభుత్వం తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఇది చాలా మంచి చట్టం. నేను కూడా ఆరోజు ఇదే సభలో దిశ చట్టం గురించి మాట్లాడేటప్పుడు చాలా మంచి విషయాలు చెప్పాను. దిశ చట్టం రావాలని ఒక మహిళగా నేను కూడా ఆరోజు కోరుకున్నాను. ఆ మాటలు మాట్లాడిన వెంటనే నాపైన కూడా సోషల్ మీడియాలో అనేక దుష్ప్రచారాలు, తప్పుడు సమాచారం, రాంగ్ మెసేజ్‌లు పెట్టడం జరిగింది. ఆ మరుసటి రోజు సభలోనే నేను మళ్లీ మాట్లాడటం కూడా జరిగింది. కానీ, ఇంతవరకూ వాటిపైన కూడా చర్యలు తీసుకున్నట్టుగా నాకు సమాచారం లేదు. ఒక ఎమ్మెల్యేగా, ఒక మహిళగా నేను ఫిర్యాదు ఇచ్చినదానిపైనే ఇంతవరకూ ఏమి జరిగిందన్నది నాకు ఎక్కడా సమాచారం అందలేదు. కాబట్టి, ప్రభుత్వం దీనిపైన కూడా దృష్టి పెట్టాలి. ఒక సాధారణ మహిళ ఈరోజు తనకు జరిగిన అన్యాయం ఎవరితో చెప్పుకోవాలన్నది ఒక ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉంది కాబట్టి దీనిపైన కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి.

అలాగే, గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టిన అనేక పథకాలు ఈరోజు లేవు. అప్పుడు వాటిద్వారా చాలామంది మహిళలు లబ్ది పొందారు.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

కొన్ని పథకాలు మీరు పెట్టినవి మంచివే, మహిళలకు అందుతున్నాయి. అలాగే చంద్రన్న పెళ్లికానుక, తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్, స్త్రీ నిధి వంటి పథకాలన్నీ ఎంతోమంది మహిళలకు మేలు చేశాయి. ఇటువంటివి మీరు కూడా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము.

ఈమధ్య రాజమండ్రి నగరంలో పర్యటనకు వెళ్లినప్పుడు నేను చూసిన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలుచుకున్నాను. నేను పర్యటించేటప్పుడు ఎంతోమంది, 70సంవత్సరాలు పైబడ్డ

వృద్ధులు వాళ్లకు పింఛను తీసేశారనో, లేకపోతే ఇతరత్రా కారణాలు వాళ్లు నాకు చెప్పడం జరిగింది. కాబట్టి వాటిపైన కూడా దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే వాళ్లందరికీ పింఛను ఒక్కటే జీవనాధారం. పింఛనుపైనే ఆధారపడి బతుకుతున్నారు. అటువంటి మహిళలకు ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేయాలి. వాళ్లు చాలా చిన్న చిన్న గుడిసెల్లో ఉండే మహిళలు. అనేక కారణాలు చెప్పి వారికి పింఛను లేదా రేషన్ తీసేయడం జరుగుతోంది. దీనిపైన ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాను. మహిళలకు ఈ ప్రభుత్వం పథకాలను ఇంకా బాగా అమలు చేయాలని ఒక మహిళగా కోరుకుంటున్నాను, ధన్యవాదాలు అధ్యక్షా.

మ.2.20

డా.ఉండవల్లి శ్రీదేవి (DR.UNDAVALLI SRIDEVI) (తాడికొండ): ధన్యవాదాలు అధ్యక్షా, మహిళా సాధికారత గురించి మాట్లాడడానికి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మొట్టమొదటగా మీకు నా నమస్కారం.

ఎక్కడో డాక్టర్‌గా పనిచేసుకుంటున్న నాకు జగనన్న ఎమ్మెల్యే టికెట్ ఇస్తే నేను ఎమ్మెల్యేగా గెలిచాను. నాకు కరోన వచ్చినపుడు చాలా సీరియస్ అయింది, కాంటినెంటల్ హాస్పిటల్‌లో నేను వెంటిలేటర్‌పై ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి గారు నాకు చాలా సహాయం చేశారు. నేను ఈరోజు ఇక్కడ ఉండి మాట్లాడుతున్నానంటే ఆయన చలువే. అందుకు మా ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి నా తరఫున, నా కుటుంబం తరఫున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(గౌరవ సభ్యురాలి కళ్లు చెమ్మగిల్లాయి, మాటలు తడబడుతూ ప్రసంగించారు)

ఆరోజు జగనన్న లేకపోతే ఈరోజు నేను లేను, జీవితం అనేది చాలా ముఖ్యం, జగన్మోహన్ రెడ్డి గారు మా కుటుంబానికి ఎంతో సేవ చేసినందుకు నా ధన్యవాదాలు.

మహిళా సాధికారత గురించి మొట్టమొదటగా నేను చెబుతుంది ఏమంటే మహిళలు విద్య, వైద్య, రాజకీయ, సినిమా, క్రీడారంగాల్లో పురుషులకు సమానంగా మేమున్నామని నిరూపించుకుంటున్నారు. అంతేకాకుండా ఆడపిల్ల అంటే అబల కాదు, ఆడపిల్ల అంటే సబల, ఆడపిల్ల అంటే వంటింటి కుందేలు కాదు అని స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటి చెబుతున్నారు.

కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత, శయనేషు రంభ అని ఒక కవి అంటే 'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః' అనే ఆర్యోక్తి ఉంది. ఎక్కడైతే స్త్రీలు స్వతంత్రంగా తిరుగుతారో, ఏ రాష్ట్రంలోనైనా, దేశంలోనైనా స్త్రీల అభివృద్ధిని కొలమానంగా తీసుకొని ఆ రాష్ట్రాన్ని, ఆ దేశాన్ని పరిగణించి అభివృద్ధి అని నేను చెబుతానని డా.బీ.ఆర్. అంబేద్కర్ గారు చెబుతారు.

మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు ముఖ్యంగా మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలు చూస్తే యావత్ భారతదేశం కూడా మన రాష్ట్రంవైపు చూస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

గత ప్రభుత్వంలో స్త్రీలను ఎలా దగా చేశారో ఒకసారి అందరూ వినాలి. 2014లో ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గారు హామీలను ఎలా ఇచ్చారో నేను చిన్న కథ ద్వారా చెబుతాను.

ఒక గ్రామంలో అబద్ధాల రావు అనే వ్యక్తి ఉండేవాడు, ఆయన ఎప్పుడూ మాటలు చెప్పి, గారడి చేసి అందరికీ మాయ మాటలు చెప్పి బురడీ కొట్టిస్తాడు. ఒకరోజు ఆయనకు ప్రయాణం పడ్డది. ఆ కాలంలో బ్రిడ్జీలు కానీ, వంతెనలు కానీ ఉండేవి కావు. నావలో ప్రయాణం చేయసాగాడు. అందులో ఆయన ప్రయాణిస్తున్నప్పుడు హఠాత్తుగా నది మధ్యలో నావ మునిగింది. అదృష్టవశాత్తు అందులో ప్రయాణించే వాళ్లకు ఈత వస్తుంది, కానీ అబద్ధాల రావుకి ఈత రాదు. ఒక గజ ఈతగాణ్ణి పట్టుకొని నీవు నన్ను ఒడ్డుకు చేరిస్తే నీకు నా ఆస్తినంతటినీ రాసి ఇస్తానన్నాడు. ఆ గజ ఈతగాడు ఎంతో సంతోష పడిపోయి, ఎంతో కష్టపడి ఆయనను మోసుకొని వెళుతున్నంతసేపు నేను ఒక తోపుని, నేను తురుంఖాన్ని, మా ఊర్లో నేనే చాలా పెద్ద వ్యక్తిని, నన్ను మించినవాడు లేడు, నేను నీకు మణులిస్తా, మాణిక్యాల్ని ఇస్తా అని అబద్ధాలు చెబుతూ ఒడ్డుకు చేరారు. అప్పుడు గజ ఈతగాడు అంటాడు, నీవు నాకు ఇస్తానన్న ఆస్తి రాసి ఇస్తే నేను వెళతానంటే అబద్ధాల రావు పెద్ద నవ్వు నవ్వి నేను అసలే మోసాలు చేసేవాడ్ని, నేను నీకు ఆస్తి ఎలా రాసి ఇస్తానని అనుకున్నావు, నీవు చాలా పెద్ద పిచ్చోడిలాగా ఉన్నావని చెబుతాడు.

అదే మాదిరిగా చంద్రబాబు నాయుడు గారు రైతులకు రుణమాఫీ విషయంలో ఎలా మోసం చేశాడో, మరీ ముఖ్యంగా డ్వాక్రా మహిళలకు ఎలా శఠగోపం పెట్టారో మనమంతా చూశాం. సాధారణంగా జగన్మోహన్ రెడ్డి గారిది సేవకుడి స్వభావం, కానీ రాజకీయంగా రాముడి స్వభావం, ఎందుకంటే రాముడిది ఒకే మాట, ఒకే బాణం. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారంటే చేస్తాడంతే, బాణంలాగా దూసుకుపోతాడంతే. ఆయన ఎప్పుడూ సామాన్య మానవులకు ఒక సేనాధిపతిగా, మహిళలను కాపాడుకుంటూ వారిని లక్షాధికారులను చేయాలనే తపనతో ఆయన పడ్డ ఆశనే ఈ వైఎస్సార్ ఆసరా.

ఏరు దాటే వరకు ఏటిమల్లన్న, ఏరు దాటిన తరవాత బోడి మల్లన్న అన్న టైపులో చంద్రబాబు నాయుడు గారు ఒక్క పథకం కూడా అమలు చేసిన దాఖలాలు లేవు. మీరు బ్యాంకులకు డబ్బు కట్టకండీ, మీ రుణాలు మాఫీ చేస్తాను, నేరుగా బ్యాంకుకే కట్టేస్తానని చెబితే మహిళలు సంతోషపడ్డారు. రుణాలు కాదు కదా కనీసం వడ్డీలు కూడా కట్టలేకపోయారు. అవి తడిసి మోపెడైనాయి. ఆనాడు మహిళలు వాటిని కట్టలేకపోతే జగన్మోహన్ రెడ్డి గారు తన పాదయాత్రలో వాగ్దానం చేసినట్లు

రూ.14,000 కోట్లు ఆనాడు ఉంటే ఈనాడు రూ.25,000 కోట్లు అయితే వాటిని నాలుగు దఫాలుగా ఇస్తానని, మొదటి రెండు దఫాల్లో రూ.12,000 కోట్లు ఇటీవల మంజూరు చేసినట్లు చూశాం.

గాడి తప్పిన, చేతకాని ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అవి గత ప్రభుత్వాలే అని చెప్పుకోవాలి. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ హయాంలో ఏ పథకాలు వచ్చాయో తెలియదు, డబ్బులు ఎలా పడ్డాయో తెలియదు, అందరూ ఒక **blooming picture** ఇచ్చేవారు. కానీ ఈరోజు ప్రతి పథకం నేరుగా సీఎం మీట నొక్కితే డబ్బులు అకౌంట్స్‌లో పడుతున్నాయి. ఎక్కడా కూడా జన్మభూమి కమిటీలు లేవు, వెయ్యి ఇస్తావా, రెండు వేలు ఇస్తావా అని ఎవరి దగ్గర అడగాల్సిన అవసరం లేదు. అన్నీ పారదర్శకంగా జరుగుతున్నాయి. చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్‌ని అప్పుల ఊబిలో నెట్టేసి ఎంతో నష్టం చేస్తే జగన్మోహన్ రెడ్డి గారు **clean administration**తో ప్రక్షాళన చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారు రుణమాఫీ పేరుతో గొప్ప మోసం చేస్తే దానిని జగన్మోహన్ రెడ్డి గారు గొప్ప మనసుతో మాఫీ చేశారు.

దిశ చట్టం గురించి కొంతమంది సభ్యులు ఇప్పుడే మాట్లాడారు. మహిళల చేతుల్లో ఒక విల్లు దిశ బిల్లు. 2019లో దిశ బిల్లును శాసనసభ సాక్షిగా ప్రవేశపెట్టాం. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలతో కొన్ని మార్పులతో 2020లో దిశ చట్టాన్ని తీసుకొచ్చాం. ఈ చట్టం సరిగా పని చేయకపోతే దిశ చట్టానికి ఏడు జాతీయ అవార్డులు ఎలా వచ్చాయని నేను ప్రతిపక్షాన్ని అడుగుతున్నాను.

మన రాష్ట్రంలో 18 దిశ పోలీస్ స్టేషన్లు, 700 పోలీస్ స్టేషన్లల్లో **Women Help Desks** పెట్టి, త్వరితగతిన విచారణ చేయాలంటే **laboratory test** చాలా అవసరం అని తిరుపతి, విశాఖపట్నం, మంగళగిరిలో **3 forensic labs** పెట్టి, మొబైల్ యాప్ ద్వారా 50 **Disha Cyber safe kiosks** పెడితే రైల్వే స్టేషన్స్‌ల్లో, బస్ స్టేషన్స్‌ల్లో అందరూ ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. దిశ యాప్ చాలా బాగుందని, సూపర్ అని చాలామంది మహిళలు జేజేలు కొడుతున్నారు.

మన రాష్ట్రంలో మార్చి వరకు 12,57,000 మంది మహిళలు దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. లక్ష మందికి పైగా **SOS (Save our Souls)** బటన్ ప్రెస్ చేసి పోలీస్ యంత్రాంగం ద్వారా వారు సహాయం కూడా తీసుకున్నారు.

ఈ దిశ చట్టాన్ని చూసి నిర్భయ తల్లి, దిశ తండ్రి అంతేకాకుండా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య నాయుడు గారు కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంతో అభినందించడం మనం చూశాం. ఏడు రోజుల్లో దర్యాప్తు, పధ్నాలుగు పనిదినాల్లో విచారణ **conclusive evidence** ఉంటే మరణ దండన. ఏ మహిళనైనా, విద్యార్థినైనా టచ్ చేయాలని చూస్తే వారు భయపడేవిధంగా, వెన్నులో వణుకుపుట్టే విధంగా కఠినమైన చట్టాలు తీసుకొచ్చారు. ఇలాంటి చట్టాలు తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్‌ను అభయాంధ్రప్రదేశ్‌గా చేశారంటే అది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఘనత.

అమ్మఒడి పథకం గురించి మాట్లాడాలంటే చదువుకోవాలని ఆశ ఉండి పేదరికంతో అల్లాడుతున్న తల్లులు ఎవరైతే ఉన్నారో వారి ఖాతాల్లో నేరుగా రూ.15,000 వేయడం జరుగుతోంది. 45 లక్షల మందికి రూ.13,000 కోట్లు జమచేయడం మనం గమనించాల్సిన విషయం.

ఈనాడు జగన్మోహన్ రెడ్డి గారిని మనం ఆకాశంలో కూడా చూడవచ్చు. సమస్య సముద్రమంత ఉన్నా కానీ ఆకాశమంత అండగా నేనుంటానని ఆయన చెప్పడం మనం చూశాం. ఆకాశమంటే అందుకోవాలని నిచ్చెన వేస్తే దాన్ని మనం అందుకోలేం, ప్రతిపక్షం అల్లర్లు సృష్టించాలని ప్రయత్నం చేసినా వారు ముందుకుపోలేరు. ఆపాలని పిటీషన్ వేసినా ఆకాశానికి ఏమీ కాదు, ఆకాశం తన పని తాను చేసుకుపోతుంది. ప్రతిపక్షం అనుకున్నది ఏదీ జరగదు. ఒకవేళ కాదు, కూడదు అని ఆకాశానికి ఎదురు తిరిగితే ఆకాశంలో మబ్బులు వస్తాయి, తరవాత వానలు కురుస్తాయి, తదుపరి ప్రళయం వస్తుంది, ఆ ప్రళయంలో తెలుగుదేశం పార్టీ కొట్టుకుపోతుంది, పరిస్థితి ఈవిధంగా ఉంది. కనుక జగన్మోహన్ రెడ్డి గారిని ఎవరూ ఏవిధంగా విమర్శించలేరు. జగనన్న ఎన్నో మంచి పథకాలు ప్రవేశపెట్టారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలు వయసు ఉన్న వారికి సంవత్సరానికి రూ.18,750 నాలుగు సంవత్సరాలకు రూ.75,000 ఇస్తామని చెప్పాం.

మ.2.30

ఎందుకంటే వారు కుటుంబ భారాన్ని మోసి అలిసిపోయి పనిచేసుకోలేని సమయంలో చిరు వ్యాపారాలు చేసుకునేందుకు వారికి ఇస్తున్నారు. ఇదివరకు డబ్బున్న వాళ్లు మాత్రమే వ్యాపారం చేసేవారు. ఈరోజున డబ్బు లేకున్నా వ్యాపారం చేస్తున్నారంటే అది వైసీపీ పార్టీ ఘనత అని ఈరోజు చెబుతున్నాను. 24లక్షల మందికి మొదటి విడతగా రూ. 4,600కోట్లు వేస్తే, రెండవ విడతగా రూ.4,400కోట్లు డిపాజిట్ చేయడం చూశాం.

అదేవిధంగా అమ్మఒడి పథకం ద్వారా చాలామంది పిల్లలను కార్పోరేట్ స్కూల్స్‌లో ఇంగ్లీషు మీడియంలో చదివించడం, నాడు-నేడు పద్ధతిలో నేడు స్కూల్స్‌ని ప్రక్షాళన చేయడం జరుగుతోంది. ఈరోజు ప్రతి బిడ్డ స్కూల్ యూనిఫాం తీసుకొని, జగనన్న గోరుముద్ద తింటూ చాలా సంతోషంగా ఉన్నారు. అలాంటి వాళ్లు రేపు గనుక అమెరికానో, లండనో వెళితే ఆ బిడ్డను నువ్వు ఎక్కడ నుంచి వచ్చావు అని అడిగితే, నేను చిన్న కుగ్రామం నుంచి వచ్చాను, జగన్ మామ చదివిస్తే నేను అమెరికా వచ్చాను అని చెప్పే మాదిరిగా ఈరోజు స్కూల్స్ యొక్క నాడు-నేడు పథకాలు, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన పథకాలు ఉన్నాయి. 18లక్షల మందికి రూ.4,100కోట్లు జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా వారి అకౌంట్లలో డిపాజిట్ చేస్తున్నారు. గతంలో హాస్టల్స్‌లో ఉండాలంటే హాస్టల్ బిల్లు కూడా కట్టుకోలేని పరిస్థితి ఉండేది. ఈ రోజు వసతి దీవెన ద్వారా 50లక్షల మందికి రూ.1200కోట్లు డిపాజిట్ చేయడం జరుగుతోంది. సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేయకుండా

చంద్రబాబునాయుడుగారు ప్రజలకు, మహిళలకు మంగళం పలికారు. అలాంటిది, మన ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రూ.1400కోట్లు వారి అకౌంట్లలో డిపాజిట్ చేస్తున్నాం.

కాపు నేస్తం ద్వారా సంవత్సరానికి రూ.15,000 వారి చేతికి ఇస్తున్నాం. నాలుగు సంవత్సరాలకు రూ.75000లు ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటివరకూ మూడు లక్షల మందికి రూ.500కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది.

అన్ని శాఖల్లో మొట్ట మొదటిగా పేర్కొన దగిన పెద్ద శాఖ అంటే వైద్యశాఖ అని చెప్పాలి. ఈ వైద్య శాఖలో చాలా మందిని పీహెచ్‌సీల్లో, టీచింగ్ ఆసుపత్రుల్లో నియమించడం వలన చాలా ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. గ్రామ వార్డు సచివాలయాల్లో 13వేల మంది ఏఎన్ఎమ్‌లు, ఆశా వర్కర్లు ఉంటే వారికి ఇదివరకు రూ.3000లు జీతం ఉంటే రూ.10,000లకు పెంచడం జరిగింది. అసిస్టెంట్ సివిల్ సర్జన్స్ మొత్తం 680మంది ఉంటే వారిలో 300 ఉద్యోగాలు మహిళలకు రావడం, అదేవిధంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 17 ఉంటే 7 పోస్టులు అంటే సగానికి సగం మహిళలకే రావడం ఈరోజు మనం చూస్తున్నాం.

మాతా, శిశు సంక్షేమం కోసం “ఎమ్ఎస్ఎస్ యాప్”ని డౌన్‌లోడ్ చేయడం వలన సేఫ్ డెలివరీలు జరుగుతున్నాయి. గతంలో డెలివరీకి సమయానికి తీసుకువెళ్లక తల్లి, బిడ్డ చనిపోవడం చూశాం. కానీ పీహెచ్‌సీ సెంటర్స్‌లో కూడా ఈ సేఫ్ డెలివరీ సిస్టంను పెట్టి దానికి కావలసిన మెడికల్ ఎక్విప్‌మెంట్‌ని, వైద్య బృందాన్ని ఏర్పాటు చేయడం చూశాం. గత ప్రభుత్వంలో చేసిన అరాచకాలను, అన్యాయాలను చూసి వాళ్ల కళ్లు మూతపడిపోయాయి.

ఈ రోజు జగన్మోహన్‌రెడ్డిగారు చేస్తున్న “వైఎస్సార్ కంటి వెలుగు” అనే కార్యక్రమం ద్వారా, ఎవరైతే కంటి వెలుగును కోల్పోయారో వాళ్లందరూ కంటి వెలుగు పొందడానికి చాలా సర్జరీలు చేయించాం. వేలాదిమంది అవ్వలు, విద్యార్థులు సర్జరీలతో లబ్ది పొందారు. అందుకే “సర్వేంద్రియానం నయనం ప్రధానం” అని అంటారు. మనకు కళ్లు లేకపోతే ఏమీ చేయలేం. ఇలాంటి సర్జరీలు చేయడం వల్ల ఎంతోమంది లబ్ది పొందారు.

అగ్రిగోల్డ్ బాధితులకు చెక్కులు ఇవ్వడం అయితేనేమి, నామినేషన్ పదవులు, నామినేషన్ పోస్టులు, రిజర్వేషన్లు, ఆరోగ్యశ్రీ, ఆసరా ఇవన్నీ కూడా చూస్తుంటే విజయం ఏవిధంగా ఉందంటే మహిళలు సాధికారత ఈ ప్రభుత్వంలోనే పొందారని చెప్పడానికి ఒక నిదర్శనమని చెప్పవచ్చును. సుమారుగా రూ.1,70,000కోట్లు లబ్ది పొందినట్లుగా డాక్యుమెంట్లు ఉన్నాయి. అయితే గత సంవత్సరాన్ని ప్రపంచం మొత్తం కరోనా నామ సంవత్సరంగా వాళ్లు అభినయిస్తే, 2020–21ని జగనన్న నామ సంవత్సరంగా కూడా పేర్కొనవచ్చు. ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చి, మహిళలకు పెద్ద పీట వేసి, ఆకాశంలో సగం, అవనిలో సగం, పదవుల్లో కూడా సగం అంటూ, జడ్పీచైర్మన్లుగా కూడా మహిళలకు

అవకాశం ఇచ్చి, అందరికీ పెద్దపీట వేసి ఆదరిస్తున్నారు. ఎవరైనా సరే వ్యవస్థలను అడ్డు పెట్టుకొని జగన్మోహన్‌రెడ్డిగారిని, మహిళలను ఇబ్బంది పెట్టాలని చూస్తే వాళ్లకు ఈ రోజు నేను చెబుతున్నాను. ఎందుకంటే ఎల్లో మీడియాను అడ్డు పెట్టుకొని ఏ విధంగా చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. "రామాయణంలో మేఘనాథుడు మబ్బుల చాటునుండి ఏవిధంగా అయితే యుద్ధం చేశాడో, ఏవిధంగా అంతమయ్యాడో చూశారు. కృష్ణుడి మీద 17సార్లు దండయాత్ర చేసిన జరాసంధుడు ఏమయ్యాడో మనకు తెలుసు. అధర్మంగా వెళ్లిన రావణుడు ఏమయ్యాడో అందరికీ తెలుసు. అధర్మ యుద్ధాలు, అధర్మంగా మబ్బుల చాటు నుండి చంద్రబాబునాయుడుగారు చేసిన కార్యక్రమాలన్నీ ప్రజలు చూశారు" అందుకే అన్ని ఎలెక్షన్స్‌లో కూడా వైఎస్సార్‌సీపీ పార్టీకే పట్టం కట్టారు. ఈ రోజు నా ప్రసంగాన్ని ముగించే ముందు ఒక చిన్న సామెత చెబుతున్నాను.

"జబ్ తక్ సూరజ్ చాంధ్ రహేగా, తబ్ తక్ వైఎస్సార్‌సీపీ పార్టీ జిందా రహేగా" అని చెబుతూ మీ అందరికీ మరొక్కసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు "వహ్వా వహ్వా" అని అన్నారు)

శ్రీమతి కంగాటి శ్రీదేవి (SMT KANGATI SRIDEVI) (ప్రత్తిపాడు) ః అధ్యక్షా, ఈరోజు మహిళా సాధికారతపైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు, ముఖ్యమంత్రి జగనన్న గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రతి దాంట్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు ఇస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా మరియు రాజకీయంగా ఎంతో బలోపేతం చేసేందుకు ముఖ్యమైన రెండు చట్టాలను తీసుకువచ్చింది. ఒకటి 50శాతం పనులు, అలాగే 2019 చట్టం, నెం.26 ద్వారా నామినేటేడ్ వర్క్స్, కాంట్రాక్టర్లు మరియు సర్వీసు కాంట్రాక్టర్లలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కూడా సమాంతరంగా ఇవ్వడం మహిళలకు ఎంతో సంతోషాన్నిస్తోంది. అలాగే 50శాతం పోస్టుల్లో, నామినేటేడ్ పోస్టుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సంతోషంగా ఉంది. కేబినెట్‌లో కూడా మహిళా మంత్రులను ముగ్గురిని తీసుకోవడం, అలాగే మహిళా ఎమ్మెల్యేలు 14మంది, ఎమ్మెల్సీలు నలుగురు, ఎంపీలు నలుగురు ఉండటం చాలా సంతోషం. మహిళల రక్షణ కోసం దిశా చట్టాన్ని తీసుకొని వస్తున్నందున ఈరోజు మహిళలంతా కూడా ఎంతో రక్షణతో మా అన్న జగనన్న ఉన్నాడనే ధైర్యంతో బయటికి రావడం ఎంతో సంతోషంగా ఉంది.

అమ్మఒడి అనే పథకం ద్వారా వేస్తున్న డబ్బులతో పేదరికంలో ఉన్న ఎంతోమంది పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో సంతోషంతో ఉన్నారు. అమ్మఒడి పథకాన్ని ఉపయోగించుకుంటూ పిల్లలందరు సంతోషంగా ఉన్నారని తెలియజేస్తున్నాను. ఇవన్నీ చేయడం వలన ఈ విద్యా సంవత్సరంలో సుమారు 2.63లక్షల మంది విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ అయ్యారని చెప్పేందుకు సంతోషంగా ఉందని తెలియజేస్తున్నాను. ఈ విద్యా సంవత్సరం నుంచి 9 నుంచి 12 తరగతి

విద్యార్థులకు కూడా జగనన్న అమ్మఒడి కింద ఆర్థిక సాయమే కాకుండా ల్యాప్‌టాప్‌లను ఎంపిక చేసుకునే అవకాశం కూడా కల్పించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.

గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు ఎంతో సంతోషంగా పోషక పదార్థాలు తీసుకొని బిడ్డకు జన్మను ఇవ్వాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్రవేశ పెట్టడం వలన చాలా మంది మహిళలకు జగనన్న ఒక భరోసా కల్పించినట్లుగా కనిపిస్తోంది.

అదేకాకుండా వైఎస్సార్ ఆసరా పథకం ప్రవేశపెట్టడం జరిగింది. గత ప్రభుత్వంలో మహిళలందరూ కన్నీరు కారిస్తే, జగనన్న చెప్పిన మాట ప్రకారంగా మహిళలందరికీ కూడా ఒక భరోసా ఇచ్చారు. ఈ ప్రభుత్వం చెప్పినవన్నీ చేయడం ద్వారా ఇచ్చిన మాటను నెరవేర్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగనన్నదేనని చెబుతున్నాను.

ఇందాక గౌరవ ప్రతిపక్ష సభ్యులు పథకాలన్నీ ఎక్కడా అమలు పరచడం లేదని అనడం చాలా విడ్డూరంగా ఉంది. ఎందుకంటే ప్రభుత్వం కుల, మత, భేదం చూడకుండా ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్నది, వాటిని ప్రజలంతా గమనిస్తున్నారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో వైఎస్సార్ మనుషులని చెబితే పక్కన పెట్టేసేవారు. ఇప్పుడు అలా కాకుండా ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ నవరత్నాల్లో భాగంగానే కాకుండా ఇంకా ఎక్కువ చేసిన ఘనత మన జగనన్నదేనని తెలియజేస్తున్నాను. ప్రతిపక్ష శాసనసభ్యులు ఆవిధంగా మాట్లాడటం చాలా బాధాకరం.

మ.2.40

జగనన్న వసతి దీవెన ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు, ఐటిఐ చదివిన వారికి రూ.10,000/- చొప్పున, పాలిటెక్నిక్ చదివిన వారికి రూ.15,000/- చొప్పున, డిగ్రీ మరియు ఇతర కోర్సులు అభ్యసించే వారికి రూ.20,000/- చొప్పున రెండు వాయిదాలలో ఎవరితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి బ్యాంకు లింకేజ్‌ల ద్వారా ఆ డబ్బులను వాళ్ల బ్యాంకు అకౌంట్‌లలో జమ చేయడం చాలా సంతోషం. దేశంలో మునుపెన్నడు లేని విధంగా తొలిసారిగా వెనుకబడిన వర్గాల పిల్లలకి కూడా ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావాలనే ఒక ఉదాత్త లక్ష్యంతో ఈ ప్రభుత్వం అర్హులైన ప్రతి విద్యార్థి తల్లుల బ్యాంకు ఖాతాలలో ఫీజు రీయింబర్సుమెంట్ మొత్తాన్ని బకాయిలు లేకుండా వెంటనే జమ చెయ్యడం చాలా సంతోషం. అలాగే మద్యనిషేధం... గతంలో మా పత్తికొండ నియోజకవర్గంలో ఐదు మండలాలు అన్నీ పల్లె ప్రాంతాలు. మేమంతా ఎలక్షన్ల ప్రచారానికి ప్రజల వద్దకు వెళ్లినపుడు ఒకతను కిందపడి ఏడుస్తుంటే ఏమో అయ్యిందని మేము త్వరగా అక్కడికి వెళితే మద్యం తాగి అలా ఉన్నాడని, జగనన్న అధికారంలోకి వస్తే మొదటగా మద్యనిషేధం చేయించమని అక్కడి ప్రజలు కోరారు. జగనన్న వస్తే ఖచ్చితంగా మద్యనిషేధం చేస్తామని మేము కూడా భరోసా ఇవ్వడం జరిగింది. తదనుగుణంగా ఈ ప్రభుత్వం దాదాపు 43,000 బెల్టు షాపులను మూసివేయించారు. ఏ గ్రామంలో కూడా బెల్టుషాపులు ఉండకూడదు అనే ఉద్దేశంతో ప్రైవేటు వర్కర్లను మద్యంషాపుల నిర్వహణ నుంచి తప్పించడానికి

చూస్తున్నాం. అలాగే మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మద్య విమోచన ప్రచార కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కూడా చాలా మంచి విషయం. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి, గ్రామ, వార్డు వాలంటీర్లు తమ ప్రాంతాలలో అక్రమ కార్యక్రమాల గురించి తెలియజేయడానికి బాధ్యత వహించారు. ఇది కూడా చాలా సంతోషం. (బెల్) మహిళా భద్రత కోసం పోలీసు శాఖ చేపట్టిన కార్యక్రమాలు చూస్తుంటే చాలా గర్వంగా ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): ప్లీజ్ కంక్లూడ్.

శ్రీమతి కంగాటి శ్రీదేవి(SMT. KANGATI SRIDEVI): జగనన్న మహిళలకు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఇంకా చాలా ఉన్నాయి. 2017 వ సంవత్సరంలో నేను నా భర్తతో పాటు చనిపోయానని అనుకున్నాను. అప్పుడు ఆయన నీకు తోడుగా నేనుంటాను అని భరోసా కల్పిస్తూ ఎలక్షన్ల కంటే ముందు అన్ని సంవత్సరాల ముందు ఒక మహిళా ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ప్రకటించారు. అది ఎంతో గర్వించదగిన విషయం. ఆ రోజు నాకు పునర్జన్మ ఇచ్చిన వ్యక్తి జగనన్న. నా భర్త బ్రతికి ఉంటే ఈ చట్టసభలో కాలు పెట్టేవారు. కాని ఆయన ఆశలను నెరవేర్చడానికి జగనన్న భరోసాతో ఈ రోజు నేను చట్టసభలో కాలుపెట్టి మీ అందరి ముందు మాట్లాడడం నాకు చాలా గర్వంగా ఉంది. ఈ విధంగా చెప్పుకుంటుపోతే చాలా ఉన్నాయి. జగనన్న మహిళలపై చూపుతున్న శ్రద్ధపై మహిళలు ఎంతో సంతోషపడుతున్నారు. ప్రతి మగవాడి విజయం వెనుక మహిళ ఉంటుందనేది గతంలో మాట. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి మహిళ విజయం వెనుక జగనన్న ఉన్నాడన్నది ఈ రోజు మాట. తల్లిని, చెల్లిని, కూతుర్ని, భార్యని కూడా పట్టించుకోని సొంతవాళ్లు ఉన్న ఈ రోజుల్లో ప్రతి మహిళలో తన అక్క, చెల్లి, తల్లి, అవ్వగా భావించి అందరి బాధ్యతలు తానే స్వయంగా తీసుకుంటున్నది జగనన్నే. మహిళా సాధికారత గురించి అందరిలా మాటలు మాత్రమే చెప్పలేదు. మహిళలకు అన్నింటా సమానావకాశాలు కల్పిస్తూ పంచాయితీ వార్డు మెంబరు మొదలుకుని రాష్ట్ర హోంమంత్రి వరకు అన్ని అవకాశాలు కల్పించారు. మీరు మాపై ఉంచిన ఈ నమ్మకాన్ని నిలుపుకునే శక్తి మాకు ఉందన్న మీ నమ్మకం వమ్ము కాదని కూడా మేము మాట ఇస్తున్నాం. బిడ్డ కడుపులో పడిన దగ్గర నుంచి పండు ముసలి వయసు వరకు మహిళలకు కావలసిన ప్రతి అవసరాన్ని తీర్చడానికి పథకాలను ఏర్పాటు చేశారు. అన్ని స్థాయిల్లో మాకు అండగా ఉంటున్నారు. మీ మేలు ఏ మహిళా మర్చిపోదు. ఎన్నటికి మీ వెంటే ఉంటుందని తెలియజేస్తున్నాం. కుటుంబాలను నాశనం చేస్తున్న మద్యంను అంచెల వారీగా నిషేధం చేసి చూపిస్తున్నారు. మద్య నిషేధం వల్ల రాష్ట్రానికి ఆదాయం తగ్గినా పర్వాలేదు కాని మహిళ వేదనను తీర్చడానికి ముందుకు వచ్చారంటే ఆడబిడ్డల మీద మీకు ఎంతో అభిమానం ఉందని తెలుస్తుంది. మహిళ చేతిలోనే కుటుంబ భవిష్యత్తు ఉంటుంది. అలాంటి మహిళలకు చేరిన ప్రతి రూపాయి ఆ కుటుంబ ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని నగదును నేరుగా వారి బ్యాంకు అకౌంట్లో వేసి,

వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా సముద్రం ఎండదు. అలాగే ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా జగనన్న క్రేజ్ తగ్గదని కూడా తెలియజేస్తున్నాను. జగనన్న లాంటి ముఖ్యమంత్రులు ఉన్నంతకాలం తల్లిదండ్రులు వారికి ఆడపిల్ల పుట్టాలని, ఆడపిల్లే కావాలని అంటారని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI)(పాతపట్నం)ః ధన్యవాదాలు అధ్యక్షా, ప్రజాస్వామ్య ఆలయం అయినటువంటి అసెంబ్లీలో మహిళా సాధికారత గురించి నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన దేవుడికి, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి, పాతపట్నం ప్రజలకు మనసారా నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మహిళా సాధికారత, మహిళాభ్యున్నతి, మహిళా ప్రగతి, మహిళా వికాసం, మహిళాభివృద్ధి, మహిళా సంక్షేమానికి చిహ్నం మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు. మహిళలు చాలా సున్నితమైన మనస్తత్వం గలవారం. మహిళలు అంటే ఒకసారి చెబితే ఆ విషయాన్ని నమ్మి భగవంతున్ని ఎలా నమ్ముకుంటామో అక్కడ వచ్చే అభివృద్ధిని, సంక్షేమాన్ని కూడా అదే భరోసాతో నమ్ముతాం. అలాంటి మహిళలకు 2014 నుంచి 2019 వరకు మహిళల పేరు చెప్పి మహిళలకు నమ్మకం కుదిర్చి మహిళలకు రుణమాఫీ చేస్తాం, ఇంటికి తాకట్టు పెట్టిన బంగారాలు తెప్పిస్తాం, ప్రతి ఒక్కరికి ల్యాప్‌టాప్‌లు ఇస్తాం, అన్ని విధాలుగా ఆదుకుంటాం అని గత ప్రభుత్వం చేసిన వాగ్దానాలు నమ్మి ఆనాడు మహిళలంతా మోసపోయి నమ్మకద్రోహానికి గురయ్యారు. మహిళలు పడుతున్న బాధ, డ్వాక్రా గ్రూపుల రుణమాఫీ అవ్వకుండా రోడ్డు మీద పడిన పేదరికం, మహిళల నిరాశ, నిస్పృహ చూసి ఆనాడు ప్రతిపక్షనాయకుడిగా ఉన్నా మహిళల అభ్యున్నతి కోసం పోరాడుతూ మహిళల సంక్షేమం కోసం అనునిత్యం పనిచేస్తూ, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను లక్షాధికారిని చేస్తానని మా దివంగత నేత డా.రాజశేఖర్ రెడ్డి గారి బిడ్డ జగన్మోహన్‌రెడ్డి గారు ప్రతిపక్షనాయకుడిగా రోడ్డు మీదకు వచ్చి సుదీర్ఘమైన పాదయాత్రలో ప్రతీ గ్రామంలో ఉన్న అక్కాచెల్లెళ్లతో మాట్లాడుతూ వాళ్లు పడుతున్న కష్టాలు, వారి సమస్యలు, ఇల్లు లేని విషయం, అద్దెలు కట్టుకోలేక వాళ్లు పడుతున్న బాధను కళ్లారా చూశారు. పిల్లల్ని చదివించుకోలేక వాళ్లు పడుతున్న తపనను అర్థం చేసుకున్నారు. ప్రతి తల్లి పస్తులుంటుంది, తను కట్టుకోవడానికి రెండు చీరలు ఉన్నా ఫర్వాలేదు కానీ తన బిడ్డ బాగా చదువుకోవాలి, మంచి భోజనం చెయ్యాలి, అందరిలాగా ఇంగ్లీషు మాట్లాడాలి, ఉన్నతమైన స్థానంలో ఉండాలని ప్రతీ తల్లి కోరుకుంటుంది. అలాగే డ్వాక్రా రుణమాఫీ అవ్వక ప్రతి ఒక్కరు పేదరికంతో సతమతమవుతున్న విషయాన్ని, గత ప్రభుత్వం సున్నావడ్డీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన విషయాన్ని జగన్మోహన్‌రెడ్డిగారికి తెలియజేస్తే వెంట వెంటనే ఆయన ప్రతి ఒక్క అక్కకి, చెల్లికి భరోసా ఇస్తూ ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నా అక్క, చెల్లి నాకు ముఖ్యం. రాష్ట్రంలోని ప్రతి అక్కకు, చెల్లికి నేను న్యాయం చేస్తాను. సమన్యాయం అంటే ఏమిటో చూపిస్తాను అని తెచ్చిన ఈ కార్యక్రమాలే అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న

కాపు నేస్తం, జగనన్న చేదోడు. ఈ విధంగా చెబుతూ పోతే ఎన్నో పథకాలు ఉన్నాయి. అలాగే జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, అమ్మఒడి వంటి పథకాల ద్వారా ప్రతి తల్లి మాతృత్వం, మమకారం భద్రపరిచే విధంగా పిల్లల్ని చదివించడానికి పేదరికం అడ్డురాకూడదు అని సంవత్సరం అయ్యే సరికి రూ.15,000/- ఇవ్వడంపట్ల ఒక తల్లిగా మనస్ఫూర్తిగా జగనన్నకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అలాగే 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తూ ఇల్లు కడుతున్నారు. దిశ చట్టాన్ని తీసుకురావడం వలన దిశ యాప్‌ను కోటిమంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. ప్రతీ ఆడబిడ్డ వెనుక కూడా ఒక పోలీసు స్టేషన్ నడవడమే దిశ యాప్.

మ.2.50

అధ్యక్షా, ప్రపంచంలో ఎంతో మంది మహిళా ప్రధానులు ఉన్నారు. దేశంలో ఎంతోమంది మహిళా ముఖ్యమంత్రులున్నారు. అందరూ కూడా మహిళలను పురుషులతో సమానంగా తీసుకుని వెళతాము, పురుషులతో సరిసమానంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని కేవలం వేదిక వరకే ఆ మాటలున్నాయి. కానీ ప్రతీ ఒక మహిళకు మాటలతో కాదు, చేతలతో నిరూపించుకుంటాను, మహిళాభ్యున్నతి కోసం నేను పోరాడతాను, మహిళల కోసం నేను సాహసంగా పని చేస్తాను, ప్రతీ ఒక్క మహిళను నా అక్క, చెల్లిగా దీవిస్తానని వాళ్లందరికీ సంక్షేమాన్ని తీసుకు వచ్చిన జగనన్నకి మరొక్కసారి నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మేము క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నప్పుడు మాకు దేవుడిచ్చిన అన్న జగనన్న, నాకు దేవుడిచ్చిన తమ్ముడు జగన్మోహన్ రెడ్డి గారు అని ఈ రోజు మహిళలు చెబుతున్నారు అందుకు నేను కూడా ఒక మహిళగా గర్వపడుతున్నాను. ఈ విషయంలో అదృష్టంగా భావిస్తున్నాను. కొవిడ్ సమయంలో అగ్ర రాజ్యాలు కూడా చాలా ఇబ్బందులు పడ్డాయి. మన భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఎన్నో సమస్యలతో ఉంటే జగన్మోహన్ రెడ్డి గారు ఎన్ని కష్టాలొచ్చినా, ఎన్ని అడ్డంకులొచ్చినా కూడా సాహసంగా ముందుకు వెళుతూ ప్రతీ ఒక్క పేదవాడింటిలో, ప్రతీ అక్క, చెల్లి ఇంటిలో పొయ్యి వెలిగింది, భోజనం వండుకుని తిన్నారు. అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందంటే కేవలం జగనన్నకే సాధ్యమని మరొక్కసారి ఈ చట్ట సభలో తెలియచేస్తున్నాను. నేను కూడా ఒక మహిళనే. నాకు చిన్నప్పటి నుంచి రాజకీయ నాయకురాలిని అవ్వాలనే కోరిక ఉండేది. ఆ కోరికను మన్నించి పాతపట్నం ప్రజల ద్వారా నన్ను దీవించి ఈరోజు ప్రజాస్వామ్య ఆలయంలో నాకు చోటు కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ఎల్లప్పుడూ నా ఆఖరి శ్వాస వరకూ నేను కృతజ్ఞతగా ఉంటానని మనసారా తెలియచేస్తూ ఈ శాసనసభకు, శాసనసభ సభ్యులకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (SMT. JONNALAGADDA PADMAVATHI) (శింగనమల): ధన్యవాదాలు అధ్యక్ష. మనుస్మృతిలో శ్లోకం ఈ విధంగా ఉంది.

“యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా
యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రఫలాః క్రియాః”

ఎప్పుడో చెప్పిన ఈ మాటలను ప్రత్యక్షంగా మన రాష్ట్రంలో చూస్తున్నాము. జగనన్న వచ్చినప్పటి నుంచి వర్షాలు బాగా పడుతున్నాయి. కరోనా వచ్చినప్పటికీ కూడా సంక్షేమ పథకాలు నేరుగా అర్హత ఉన్న వాళ్లకు కుల, మత, పార్టీల బేధం లేకుండా తలుపుతట్టి అందిస్తున్నారు. వారి బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా డబ్బులు పడుతున్నాయి. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో మేము వర్షాలు చూడలేదు. ముఖ్యంగా మా అనంతపురం జిల్లాలో వర్షపు చినుకు లేక ఎంతో మంది వలసలు వెళ్లిపోయిన పరిస్థితి ఉండేది. మహిళలు జగనన్న పాలనలో పూజింపబడుతున్నారు. అందుకే ఇక్కడ దేవతలు తిరుగుతున్నారు. మాకు వర్షాలు బాగా పడుతున్నాయి. ఇందాక భవానీ గారు మాట్లాడుతూ గతంలో ఉన్న పథకాలన్నీ తీసుకుని రావాలని చెబుతున్నారు. వాటి గురించి ఆవిడ మాట్లాడారు కాబట్టే నేను చెబుదామని అనుకుంటున్నాను. జగనన్న వచ్చాక నామినేటెడ్ పోస్టుల్లో, పనుల్లో, కాంట్రాక్టులలో 50 శాతం మహిళలకు పట్టం గట్టారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందాక రోజా గారు చెప్పినట్లుగా “కోడలు మగ బిడ్డను కంటానంటే అత్త వద్దంటుందా” అని వెటకారంగా నవ్వడం, అంటే మహిళగా పుట్టకూడదని అనడం చేశారు. కానీ ఈరోజు జగనన్న వచ్చిన తరువాత ఎంతో మందిలో మార్పు వచ్చింది. ఆడపిల్లను కనాలనే ఆలోచనని ఆయన ప్రజల్లో తీసుకుని వచ్చారు. దళిత మహిళని హోంమినిస్టర్‌ని చేశారు. వాళ్ల ప్రభుత్వంలో దళిత మహిళలని నడిరోడ్డు మీద బట్టలు ఊడదీసి నిలబెట్టారు.

తెలుగుదేశం పార్టీ వారికి ఓటు బ్యాంకుకి మాత్రమే దళితులు కావాలి, ఓటుబ్యాంకుకి మాత్రమే గిరిజనులు కావాలి. ఎస్సీలుగా ఎవరైనా పుట్టాలనుకుంటారా అని ఒక ముఖ్యమంత్రి అనడం, గిరిజనుల నుంచి వాసన వస్తుంది శుభ్రంగా ఉండరని మాట్లాడటం జరిగింది. ఓటు బ్యాంకుకు మాత్రమే వారిని వాడుకుంటారు. కానీ జగన్మోహన్ రెడ్డి గారు గిరిజన మహిళని డెప్యూటీ చీఫ్ మినిస్టర్‌ని చేశారు. భవానీ గారు కోరుకున్నట్లుగా గతంలో లాగా ఇప్పుడుండదు. జగనన్న వెనుక నిలబడి మహిళలని ముందుకు నడిపిస్తున్నారు. నిజంగా చెప్పాలంటే ఇక్కడ ఉన్న చాలా మంది ఎంఎల్ఏలకు, మినిస్టర్లకు ఒక అనుమానమున్నది. ఈ చట్ట సభలో కూడా జగనన్న 50 శాతం మంది మహిళలు ఉండాలని అంటారేమోనని చాలా మంది అనుమానంతో ఉన్నారు. ఇక్కడున్న ప్రతీ ఒక్కరికీ జగనన్న మహిళా పక్షపాతి అని తెలుసు.

అధ్యక్షా, భవానీ గారు మద్యం గురించి మాట్లాడారు. గతంలో 30 లక్షల మద్యం కేసులు అమ్మితే ఇప్పుడు 22 లక్షల మద్యం కేసులు మాత్రమే అమ్ముతున్నాము. భవానీ గారికి ఈ స్టాటిస్టిక్స్ అన్నీ తెలుసో, లేదో అలా మాట్లాడించారు. అధ్యక్షా ఆమె వాయిస్‌ని కూడా నేను గమనించాను. కొంచెం భయపడుతూనే మాట్లాడారు. ఎందుకంటే ఎలాగూ ఆమె చెప్పినవి సత్యదూరమైన మాటలని ఆమెకు కూడా తెలుసు. పచ్చ డ్రెస్ వేసుకున్నాను కదా తప్పదని మాట్లాడారు. పేదలందరికీ ఇళ్లని ఆరోజు

రాజశేఖర్ రెడ్డి గారు ప్రతీ మహిళని లక్షాధికారిని చేస్తామని ఏదైతే చెప్పారో ఈరోజు జగనన్న దానిని చేసి చూపించారు. రాజశేఖర్ రెడ్డి గారు ఉమ్మడి రాష్ట్రంలో 26 లక్షల ఇళ్లు కట్టిస్తే జగనన్న రాష్ట్రం విడిపోయిన తరువాత 30,22,000 ఇళ్లు కట్టించి ఇస్తున్నారు. హౌస్ సైట్స్ మహిళల పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేశారు. దీనిని కూడా టీడీపీ వాళ్లు ఎన్నోసార్లు ఆపాలని చూశారు. అయినప్పటికీ జగనన్న మహిళలని నిలబెట్టాలి, వాళ్లకు విలువ, గౌరవం ఉండాలి, ఆర్థికంగా ఎదగనీయాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్లారు. భవానీ గారు కోరుకున్నట్లుగా చేయాలంటే మహిళలని ఏమీ లేకుండా రోడ్ల మీద నిలబెట్టాల్సి వస్తుంది.

అధ్యక్షా, విద్యకు సంబంధించి అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాల ద్వారా చదువుకోవడానికి డబ్బులు ఇవ్వడమనేది మొట్ట మొదటిసారి చూస్తున్నాము. పేదల ఇళ్లల్లో చదివించలేక పోవడమే కాకుండా వీళ్లకు చార్జీలు మొదలైన ఖర్చులుంటాయి, ఎందుకులే అని కూలీ పనులకు తీసుకు వెళ్లిన రోజులు చూశాము. అట్లాంటి పరిస్థితుల్లో కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఎవరూ కూడా గవర్నమెంటు స్కూల్స్ వైపు చూడకుండా ఉన్న స్కూల్స్ అన్ని రాష్ట్ర వ్యాప్తంగా వేలల్లో మూసేశారు. జగనన్న వచ్చిన తరువాత నాడు- నేడు కార్యక్రమంలో స్కూల్స్ అన్నీ రీఓపెన్ చేస్తూ మరలా అమ్మఒడిని అందిస్తూ పిల్లలని బాగా చదివించుకోండి అని ఒక ధైర్యాన్ని కల్పించారు. భవాని గారు కోరుకున్నట్లైతే వారి లాగా మొత్తం స్కూల్స్ అన్నీ మూసే విధంగా పేదలు చదవకుండా ఉండాలంటే మాత్రం జగనన్న పాలనలో అది జరగదు. సంపూర్ణ పోషణ పథకం, సంపూర్ణ పోషణ ప్లస్ పథకం ఎంత ఉపయోగపడ్డాయంటే ముఖ్యంగా అనంతపురం జిల్లాలో చాలా మంది పిల్లలు సరైన పోషణ లేకపోవడం వలన హార్ట్‌లో హోల్‌తో పుట్టేవాళ్లు. ఈ రెండున్నర సంవత్సరంలో అది చాలా తగ్గిపోయింది. జగనన్న గోరుముద్ద ద్వారా స్టంటెడ్ గ్రోత్ నుంచి తగ్గించే విధంగా అంటే పిల్లల్లో ఎదుగుదల చాలా తక్కువైపోతుందని దానిని తగ్గించే విధంగా ఉంది.

హెల్దీ బేబీస్ అంటే దాదాపు మూడు, మూడున్నర కిలోల పిల్లలు పుట్టడం మొట్టమొదటిసారి మా నియోజకవర్గంలో మేము చూస్తున్నాము. పేదల ఇళ్లల్లో పిల్లలు పుట్టారంటే ఒకటిన్నర కిలోలు ఉంటేనే గొప్ప అన్నట్లు చూసేవారు. మొట్ట మొదటి సారి సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ పథకాలు అందడం వలన మూడున్నర కిలోల వరకు పిల్లలు ఆరోగ్యంగా పుట్టడం చూస్తున్నాము. మహిళలని ఆర్థికంగా ఎదిగే విధంగా పేదలందరికీ ఇళ్లు, వై.ఎస్.ఆర్.ఆసరా, వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ, వై.ఎస్.ఆర్.చేయూత, వై.ఎస్.ఆర్.పెన్షన్ కానుక, వై.ఎస్.ఆర్.కాపు నేస్తం ఇలా ప్రతీ ఒక్కటీ మనం చూస్తుంటే, మహిళలు ఆర్థికంగా ఎదగాలని జగనన్న ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ వచ్చారు. మహిళల అకౌంట్‌లో డబ్బులు పడుతున్నాయి. మేము నియోజక వర్గంలో తిరుగుతున్నప్పుడు మాకు కూడా ఏదో ఒకటి ఇవ్వండని పురుషులు అడుగుతున్నారు. వాళ్లకి రైతు భరోసా లాంటి పథకాలు అందిస్తున్నారు. (బెల్)

మ.3.00

జగనన్న మహిళల అకౌంటులో డబ్బులు వేస్తుంది వాళ్లు ఆర్థికంగా ఎదగాలని, వాళ్ల చెయ్యిపట్టుకొని నడిపించి, వాళ్లకు శిక్షణనిచ్చి వాళ్లతో ఇవన్ని పనులు చేయించి, వాళ్లను ఆర్థికంగా ఇంటికి పిల్లర్‌లాగా ఉండేలా చేస్తున్నారు.

అలాగే దిశ యాక్ట్ గురించి మాట్లాడారు. దిశ యాక్ట్ వచ్చిన తర్వాత ఎంతో మంది మహిళలు రక్షించబడ్డారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మీరు చూశారు. కాల్‌మనీ కేసులో మహిళలను ఇరికించి వ్యభిచారం చేయించారు. ఆ విషయం గురించి మాట్లాడినందుకు రోజాగారిని సంవత్సరంపాటు సస్పెండ్ చేయడం జరిగింది. అలాంటి పాలన కావాలంటే ఈరోజు ఆదిరెడ్డి భవాని గారు ఇలా మాట్లాడగానే సస్పెండ్ చేసేవారు. కానీ ఆ విధంగా జగనన్న చేయలేదు. ఎందుకంటే అటువంటి పాలన లేదు. మహిళలను రక్షించే విధంగా, మహిళలను గౌరవించే విధంగా ఈరోజు పరిపాలన ఉంది కాబట్టి వాళ్లు ఒక్కసారి ఆలోచించుకోవాలి. బహుశా వాళ్లకు ఇవన్నీ తెలుసు కాబట్టి ఆవిడ గట్టిగా మాట్లాడలేకపోయారు.

అలాగే రూ.74 వేల కోట్లను మహిళలకు అందజేశామని భవానీగారు చెబుతున్నారు. అది కరెక్టు ఫిగరని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే ఒక భూమి విలువ ఈరోజు ఉన్నంత రేపు ఉండదు. రోజురోజుకు పెరుగుతూ ఉంటుంది. ఎన్నో కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తిని జగనన్న నేరుగా పేద మహిళలందరికీ అందించారు. మహిళలందరూ అది గుర్తుపెట్టుకున్నారు కాబట్టి, ఈ రోజు ఏ ఎలక్షన్ జరిగినా అత్యధిక మెజార్టీతో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు గెలవడం మనం చూస్తున్నాం. కుప్పంలో సైకిల్ ముక్కలుముక్కలు అయ్యిందంటకదా అని చాలా మంది చెబుతున్నారు. పంక్చర్ అయితే వేయించుకోవచ్చు, కానీ ముక్కలుముక్కలుగా ఇరిగిపోయిన తర్వాత దానిని రిపేర్ చేయలేము. అలాగే ఈరోజు ఫ్యాన్‌గాలి జోరుకు పాపం ఇక్కడ సభలో కూర్చోవడానికి కూడా వాళ్ల పార్టీ తరఫున ఎవ్వరూ ముందుకు రావడం లేదు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు. అలాగే మహిళలందరు జగనన్న ప్రవేశపెట్టిన ప్రతి పథకానికి నీరాజనం పడుతున్నారు. అందుకే ఈ రాష్ట్ర మహిళాలోకం తరఫున జగనన్నకు ధన్యవాదాలను తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి(SMT. KOTTAGULLI BHAGYALAKSHMI)(పాడేరు)ః ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు మహిళాసాధికారత అన్న అంశం పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలను తెలియజేస్తూ, అదేవిధంగా ఈరోజు ఈ శాసనసభలో ఒక శాసనసభ్యురాలుగా నిలబడి మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఇందాక మా మహిళా సోదరీ మణులందరు చాలా క్లుప్తంగా మహిళాసాధికరత అంటే ఏమిటనే విషయాన్ని చాలా చక్కగా వివరించారు. ఈ రోజు మహిళాపక్షపాతిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి గారు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కావచ్చు,

కొవిడ్ కష్టకాలంలో కూడా ఎక్కడా సంక్షేమ పథకాలను ఆపకుండా కొనసాగించడం కావచ్చు, ఇందాక గౌరవ శాసనసభ్యురాలు చెప్పినట్లు ఈరోజు ప్రతి పేదవాడి ఇంట్లో పొయ్యి వెలిగి వాళ్ల అయిదు వ్రేళ్లు నోట్లోకి వెళ్లి ఎంతో ఆనందంగా ఉన్నారంటే అందుకు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కారణం. ఒక సంక్షేమ కేలండర్‌ను విడుదల చేసి, ఆ కేలండర్ ప్రకారం ప్రతి నెల ఆయా పథకాలను అమలు చేస్తూ ఎంతో చక్కగా పరిపాలన చేస్తున్న విషయం మనందరికీ తెలుసు. మహిళాసాధికారత అనే పదానికి సంపూర్ణమైన అర్థాన్ని ఇచ్చిన ఏకైన నాయకుడు ఈ దేశ చరిత్రలో మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ఒక ఉదాహరణగా నిలబడతారు. ఎందుకంటే, ఈ చట్టసభలో 14 మంది మహిళా శాసనసభ్యులు ఉండగా, అరకు పార్లమెంటు పరిధిలో నలుగురు మహిళా శాసనసభ్యులుగా మేము ఉన్నాము. ఒక మహిళ ఎంపీ ఉన్నారు. మాలోని ఒక శాసనసభ్యురాలికి డిప్యూటీ సీఎం హోదాను కల్పించి, మరొక మహిళకు హోమ్ మినిస్టర్ పదవిని ఇచ్చారు. ఈ రోజు విశాఖపట్నం జిల్లాలో ఒక జెడ్పీ చైర్‌పర్సన్ పదవిని కూడా ఒక మహిళకు కేటాయించడాన్ని నిజంగా మేము చాలా సంతోషిస్తున్నాము. ఎందుకంటే, గత ప్రభుత్వంలో గిరిజనులకు సముచిత స్థానాన్ని కల్పించని దౌర్భాగ్యపు పరిస్థితులను మేము చూశాము. ఈ రోజు ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్. ఎందుకంటే సంపూర్ణ పోషణ పథకానికి, సంపూర్ణ పోషణ ప్లస్ పథకానికి చాలా వ్యత్యాసం ఉంది.

గిరిజన ప్రాంతాల్లోని మహిళలు అక్కడున్న పరిస్థితుల కారణంగా ఎంతో బలహీనంగా ఉండి, రక్తహీనతతో బాధపడుతూ పుట్టబోయే పిల్లలు కూడా చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో పుట్టడం, ఆ విధంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారనే ఉద్దేశంతో ఒక తండ్రిగా ఆలోచనచేసి సంపూర్ణ ప్లస్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రతి గర్భిణీస్త్రీ, ప్రతి బాలింత ఆరోగ్యంగా ఉండాలి, పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా జన్మించాలనే ఉద్దేశంతో, ఎందుకంటే గర్భిణీగా ఉన్నప్పుడు 80 పర్సెంట్ బ్రెయిన్ డెవలప్ అవుతుంది కాబట్టి, తల్లి కడుపులో ఉన్న పిల్లలకు కూడా సంపూర్ణమైన ఆహారాన్ని అందించాలని ఒక తండ్రిగా ఆలోచన చేసి ఈరోజు సంపూర్ణ పోషణ ప్లస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రసూతి మరణాల రేటును తగ్గించాలి, ప్రతి మహిళ కూడా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వాలనే ఉద్దేశంతో, ఈ రోజు సంపూర్ణ పోషణ ప్లస్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి గిరిజన ప్రాంతాల్లో అమలు చేయడం చాలా సంతోషించాల్సిన విషయం.

అమ్మ ఒడి పథకం ద్వారా 15 వేల రూపాయలను మహిళలకు ఇవ్వడంగానీ, మైదాన ప్రాంతాలతో పోల్చినప్పుడు ప్రతి పథకాన్ని గిరిజన ప్రాంతాల్లోని మహిళలు ఎంతగా స్వాగతిస్తున్నారనే విషయాన్ని తమరి నోటీసులో పెడుతున్నాం అధ్యక్ష. ఎందుకంటే మైదాన ప్రాంతంలో ఉండి కాస్తోకూస్తో డబ్బు ఉన్నవాళ్లకు ఇది పెద్ద విషయం కాకపోవచ్చు, కానీ గిరిజన ప్రాంతంలో ఉండి, పిల్లలకు కనీసం చెప్పులను కూడా కొనివ్వలేని తల్లిదండ్రులు ఉంటున్న పరిస్థితుల్లో ఒక తండ్రిగా ఆలోచించి పిల్లలు తొడుక్కునే బూట్లు, వేసుకునే బెల్టు, వాళ్లు ఎలాంటి పుస్తకాలు చదవాలి, ఏ బ్యాగ్‌ను ఉపయోగించాలి, ఏ

బట్టలు వేసుకోవాలనే విషయాన్ని కూడా కూలంకషంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి, ఇలాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం నిజంగా ఇదొక చరిత్రని మేము తెలియజేస్తున్నాము. ఇలాంటి పథకాలను ప్రక్క రాష్ట్రాల్లో ఉన్న అనేక మంది ముఖ్యమంత్రులు టేకోవర్ చేసుకొని, ఈ విధమైన పథకాలను మేము కూడా మా రాష్ట్రాల్లో అమలు చేయాలనే ఆలోచన చేయడం నిజంగా హర్షించాల్సిన విషయం. ఇలాంటి ముఖ్యమంత్రి మాకు ఉన్నందుకు మేము చాలా గర్వపడుతున్నాం అధ్యక్ష.

వైఎస్ఆర్ ఆసరా పథకం గురించి ఆలోచిస్తే, గత ప్రభుత్వంలో గత ముఖ్యమంత్రి ప్రస్తుతం ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న చంద్రబాబు నాయుడుగారు, ఆరోజు మంత్రిగా ఉన్న పరిటాల సునీతగారు ఏ హామీతోనైతే ప్రజల వద్దకు వెళ్లి డ్వాక్రా ఋణమాఫీ చేస్తామని ఆ రోజు ఇచ్చిన మాటను నమ్మి మహిళలందరు కూడా ఆ రోజు వాళ్లకు ఓట్లు వేసి 2014లో వాళ్లకు అవకాశం కల్పించారు. కానీ ఇదే చట్టసభలో ఎట్టి పరిస్థితుల్లో ఋణమాఫీ చేసే పరిస్థితి లేదని వాళ్లంతట వాళ్లే ఒప్పుకున్న పరిస్థితులను మనం చూశాము. నిజంగా అదే మాటతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారు వెళ్లుంటే 2014లోనే మనం అధికారంలోకి వచ్చేవాళ్లం. కానీ 2019 ఎన్నికల ప్రచారంలో డ్వాక్రా ఋణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు. ఆ ఇచ్చిన మాట ప్రకారం తేదీః11.04.2019 నాటికి ఉన్న ఆ ఋణాలన్నీ ఋణమాఫీ చేసి అన్న మాట ప్రకారం మాట నిలబెట్టుకుని, మడమ తిప్పని, మాట తప్పని నాయకుడిగా ఈ రోజు జగన్మోహన్ రెడ్డి గారు మనందరికీ కనిపిస్తున్నారు.

ఈ రోజు జగనన్న విద్యా దీవెన కావచ్చు, జగనన్న వసతి దీవెన కావచ్చు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలను మహిళల పేరు మీద ప్రవేశ పెట్టి, ఈరోజు మహిళలను భాగస్వాములను చేస్తూ మహిళలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి మహిళాలోకం తరఫున ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

మ.3.10

అధ్యక్షా, పాఠశాలకు వెళ్లే విద్యార్థినుల డ్రాపవుట్ రేటు పెరగకుండా ఒక తల్లిగా ఆలోచించి “వైఎస్సార్ స్వేచ్ఛ” కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇటీవల ప్రవేశపెట్టడం జరిగింది. నేడు ప్రతి ఇంట్లో ఒక అన్నగా, ఒక తమ్ముడిగా, చిన్న పిల్లలకు ఒక మేనమామగా ఎంతో మంది హృదయాల్లో మన గౌరవ ముఖ్యమంత్రి గారు స్థానం సంపాదించారు. దివంగత నేత శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ఆనాడు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం, ఆరోగ్యశ్రీ, పేదలందరికీ ఇళ్లు ఇవ్వడం ద్వారా పేద ప్రజల గుండెల్లో ఏవిధంగా చిరస్థాయిగా నిలిచి ఉన్నారో మనందరికీ తెలుసు. అదే తరహాలో నేడు ఒక కుటుంబ సభ్యుడిగా ఆలోచించి పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తోన్న శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు కూడా ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.

అధ్యక్షా, ఆరోగ్యపరంగా ఒక శాశ్వత పరిష్కారం చూపించిన ఒక గొప్ప ఆరోగ్య ప్రదాతగా మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారిని కొనియాడవలసిన అవసరముంది. ఎందుకంటే, గిరిజన ప్రాంతాల్లో విషజ్వరాలతో ఎంతోమంది గిరిజనులు చనిపోతున్న సమయంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి తాత్కాలిక ఏర్పాట్లుచేసిన ముఖ్యమంత్రులను, ప్రభుత్వాలను మనం గతంలో చూశాము. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక శాశ్వత పరిష్కారం కోసం ఆలోచించి నేడు రూ.500కోట్లతో పాడేరు నియోజకవర్గంలో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టడమనేది ఎంతో అభినందనీయమని నేను మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఎన్నికలున్నాయని మెడికల్ కళాశాలను ప్రకటించారని కొంతమంది చెప్పారు. **“Can you expect a medical college in tribal area”** అని మరి కొంతమంది ప్రశ్నించారు. అవును, ఒక మనసున్న ముఖ్యమంత్రిగా ఆయన ఆలోచించారు కాబట్టే నేడు గిరిజన ప్రాంతంలో మెడికల్ కళాశాల కార్యరూపం దాల్చిన విషయాన్ని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మైదాన ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ఏదోవిధంగా సేవ చేసే అవకాశముంది. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ వల్ల నేడు గిరిజన ప్రాంతాల్లోని కొండల్లో, గుట్టల్లో నివాసముంటున్న ప్రజలకు కూడా అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఇటువంటి గొప్ప ఆలోచన చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి గిరిజన ప్రాంత ప్రజలందరి తరఫున, మహిళలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆనాటి ప్రభుత్వంలో ఒక మహిళా తహశీల్దారు శ్రీమతి వనజాక్షిగారిని మహిళ అని కూడా చూడకుండా నేటి ప్రతిపక్షపార్టీ శాసనసభ్యులు ఆనాడు ఆమె జుట్టు పట్టుకుని ఈడ్చిన అరాచకాన్ని మనం చూశాం. నేడు మహిళలను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తోన్న మన ముఖ్యమంత్రి గారిని చూస్తున్నాము. నక్కకు, నాగలోకానికి ఉన్న తేడాను ఈనాటి ప్రతిపక్షనాయకుడికి మన ముఖ్యమంత్రి గారికి ఉందని మనమంతా గమనిస్తున్నాము. ఈ సభలో ఉన్న గౌరవ మహిళా శాసనసభ్యులు, రాష్ట్రంలో ఉన్న మహిళలందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి, మాకు ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి నాగులపల్లి ధనలక్ష్మి (SMT. NAGULAPALLI DHANA LAKSHMI) (రంపచోడవరం): అధ్యక్షా, ముందుగా మహిళా సాధికారతపై ఈ సభలో మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించిన గౌరవ సభాపతి గారికి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్త్రీ గురించి చెప్పేటపుడు స్త్రీకి భూదేవి అంత ఓర్పు ఉంటుందని, ఆకాశంలో సగం అని చెబుతుంటారు. ప్రతి మహిళ భూదేవి ఉన్నంత ఓర్పుతో ఉంటూ ప్రతి కష్టాన్ని భరించడం జరుగుతోంది. కానీ, ఆకాశంలో సగం అనేది గత రెండున్నర సంవత్సరాల నుంచి జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మాత్రమే చూస్తున్నాను. ఆడ, మగ సమానమని చెబుతూ ఉంటారు

కానీ, అమలులోకి వచ్చేటప్పటికి మగాళ్లు కొంచెం ఎక్కువగానే ప్రాధాన్యత పొందుతారు. ఇటువంటి పరిస్థితులను నేను కూడా విద్యార్థిని దశలో, ఉద్యోగిని దశలో మరియు సమాజంలో ఒక మహిళగా ఎదుర్కొన్నాను. శ్రీ జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వం వచ్చేవరకూ మహిళలను ఉన్నతమైన స్థితిలో ఎప్పుడూ చూడలేదు. శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే ఉద్యోగాల్లో, రాజకీయాల్లో మరియు ప్రతి రంగంలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు పక్కాగా అమలుచేయడం జరుగుతోంది. గతంలో స్థానిక సంస్థలు మరియు ఇతర సంస్థల్లో పురుషులు 80మంది ఉంటే మహిళలు 20మంది మాత్రమే ఉండేవారు. ప్రస్తుతం 50మంది పురుషులుంటే 50మంది మహిళలు ఉంటున్నారు. ఈవిధంగా మహిళలకు 50శాతం రిజర్వేషన్లు ఇవ్వడమనేది ఈ ప్రభుత్వంలోనే మనం చూస్తున్నాము. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది ఎవరిపైనా ఆధారపడకూడదనే ఉద్దేశంతో శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు నేడు అమ్మ ఒడి పథకం ద్వారా తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతోంది. గతంలో నేను టీచర్‌గా పనిచేసిన సమయంలో ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగలేక చదువును మధ్యలోనే ఆపేస్తున్నామని చాలామంది మెరిట్ విద్యార్థులు నాతో చెప్పడం జరిగింది. నేడు అటువంటి పరిస్థితి లేకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలను అమలుచేయడం వల్ల చాలామంది పేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు.

అధ్యక్షా, 45 సంవత్సరాలు పైబడిన మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఇస్తోన్న రూ.18750లను పెట్టుబడిగా పెట్టి మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు పెట్టుకోవడం జరుగుతోంది. అంతేగాక, పశువుల కొనుగోలు చేయాలన్నా, పాల కేంద్రాలు పెట్టుకోవాలన్నా మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలిప్పించి వారికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతోంది. ఇటీవల నేను క్షేత్రస్థాయిలోకి వెళ్లినపుడు ఒక మహిళ మాట్లాడుతూ, వారి అమ్మగారు వైస్సార్ చేయూత పథకం ద్వారా వచ్చిన డబ్బుతో ఒక చిన్న షాపు పెట్టుకుని ఎవరిమీదా ఆధారపడకుండా జీవనం కొనసాగిస్తున్నారని చెబుతూ, జగనన్నకు మా తరఫున ధన్యవాదాలు తెలియజేయాలని నాతో చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఆ మహిళలందరి తరఫున మీద్వారా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారు. అప్పుడున్న అప్పులను కూడా జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా సగం అప్పును తీర్చేశారు. మా నియోజకవర్గంలో సుమారు రూ.80కోట్ల అప్పుంటే ఇప్పటికి రూ.40కోట్ల అప్పు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు తీర్చేశారు. ఆ మహిళలంతా నేడు చాలా సంతోషంగా ఉన్నారు. మహిళలు సాధారణంగా రూ.10లు పెట్టి గాజులు, బొట్టు వంటి వస్తువులు కొనుక్కోవాలంటే భర్తనో, తండ్రినో లేదా కొడుకునో అడిగి కొనుక్కుంటారు. అటువంటి ఆధారపడే పరిస్థితి నుంచి భర్త, తండ్రి లేదా కొడుకుకు కావాలంటే రూ.1000లు ఇచ్చే పరిస్థితికి నేటి మహిళలు జగన్మోహన్‌రెడ్డి గారి వల్ల చేరుకున్నారు.

అధ్యక్షా, ఒక ఆడపిల్ల ఏదైనా పండుగకు పుట్టింటికి వెళితే ఒక చీర లేదా సారె పెట్టగలరు. అంతే తప్ప లక్షలకు లక్షలు ఎవ్వరూ ఇవ్వలేరు. నేడు శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు వచ్చిన తర్వాత చిన్న పిల్లల పోషణ నుంచి వారికి విద్య, ఉద్యోగాలు మాత్రమే కాక వారికి స్వంత ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యతను కూడా ఆయన భుజాలపై వేసుకున్నారు.

మ.3.20

మామూలుగా ఒక పేదవాడు ఒక సెంటు స్థలం కొనుక్కోవాలంటే ఎన్నో లక్షలు వెచ్చించాల్సిన పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో కూడా జగన్మోహన్‌రెడ్డిగారు ఎన్నో లక్షలమంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల పట్టాలు ఇవ్వడమే కాకుండా, వాళ్లకు ఉచితంగా ఇళ్లు కట్టించి ఇచ్చే కార్యక్రమానికి కూడా ఈరోజు శ్రీకారం చుట్టి ఆ దిశగా ముందుకు వెళ్తున్నారు. మన రాష్ట్ర అక్క చెల్లెమ్మలందరి తరఫు నుంచి కూడా జగన్మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా, సున్నా వడ్డీ కానివ్వండి, ఇంకా ఇతర సంక్షేమ పథకాల ద్వారా అక్క చెల్లెమ్మలందరూ కూడా ఆర్థికంగా ఈరోజు ఎంతో మంచి స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా ఇప్పటివరకూ చాలామంది దిశ యాప్ గురించి చెప్పారు. గత శాసనసభ సమావేశాల్లో ఆడపిల్లల సంరక్షణ కోసం దిశ చట్టాన్ని సభలో ప్రవేశపెట్టాలని చర్చ జరుగుతున్నప్పుడు ప్రతిపక్షసభ్యులంతా ఉల్లిపాయల ధరలు పెరిగిపోయాయని గొడవ చేశారు. అదీ ప్రతిపక్ష సభ్యులు ఆడపిల్లలకు ఇచ్చిన విలువ. మేము ఇది చేశాము అది చేశాము అని చెప్పి ఈ రోజు వారు మహిళా సాధికారత గురించి చెబుతున్నారు. ఈ రోజు మమ్మల్ని ఎమ్మెల్యేలుగా గెలిపించి, మేము శాసనసభకు వస్తున్నప్పుడు మాకు సెక్యూరిటీగా గన్‌మెన్లను ఇవ్వడం జరిగింది. ఎందుకంటే, మాకు ఎటువంటి పరిస్థితిలో అయినా రక్షణ కల్పించేందుకు వారిని ఇవ్వడం జరిగింది. కానీ 24గంటలూ వాళ్లు మాతో ఉంటారో లేదో తెలియదు గాని, ఈ దిశ యాప్ అనేది ఫోన్‌లో పెట్టుకుంటే ప్రతి ఒక్క ఆడపిల్లకు కూడా 24గంటలూ గన్‌మెన్ పక్కనే ఉన్నట్టుగానే జరుగుతుంది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

నిద్రపోతున్నప్పుడు కూడా ఒక మనిషి పక్కన కాపలా ఉన్నట్లుగానే ఇటువంటి యాప్‌ను తయారుచేయడం జరిగింది. ఎవరైతే ఈ దిశ యాప్‌ను ఉపయోగిస్తున్నారో ఇన్‌టైంలో ఎలా మన పోలీసు శాఖవారు రెస్పాండ్ అయి వారిని సేవ్ చేస్తున్నారో నాకన్నా ముందు మాట్లాడిన మహిళా సభ్యులు చెప్పడం జరిగింది.

అంతేకాకుండా గడచిన రెండున్నర సంవత్సరాల్లో ఒక సంవత్సర కాలం మనం వెనక్కి తిరిగి చూసుకున్నట్లయితే కరోనా కష్ట కాలంలో కనీసం పక్కింటికి వెళ్లి పలకరించలేని పరిస్థితుల్లో కూడా, ఎవరి ఇంటిని వారు పోషించుకోలేని పరిస్థితిలో కూడా, రాష్ట్రంలోని ఆడవారు వారి ఇంట్లోని పిల్లలకు కడుపునిండా వండి పెట్టుకున్నారంటే నిజంగా ఆ సమయంలో జగనన్నే లేకపోతే మా కుటుంబాలతో

మేము ఏమైపోయేవాళ్లమో, మా బిడ్డలకు మేము ఇంత అన్నం పెట్టుకున్నామంటే జగనన్న ఇచ్చిన ఉచిత బియ్యం కారణంగానే అని చెప్పి ఈరోజు మా గిరిజన ప్రాంత ప్రజలంతా జగనన్నను పొగుడుతున్నారు.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

కరోనా వచ్చి క్లిష్ట పరిస్థితిల్లో ఉన్నప్పుడు ఒకపక్క రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది, వ్యాపార సంస్థలు మూతపడిపోయాయి, జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. ఈరోజుకి బ్రతికితే చాలు అనుకున్న పరిస్థితుల్లో కూడా ఇప్పుడు మనం ప్రవేశపెట్టిన ఏ ఒక్క సంక్షేమ పథకం ఎక్కడా ఆగకుండా, జగన్మోహన్‌రెడ్డిగారు ఆ పథకాలు ప్రజలకు ఏవిధంగా అందజేయడం జరిగిందో చూశాము.

అంతేకాకుండా, మన ప్రభుత్వంలో జగనన్న గురించి చెప్పుకోవలసిన ఒక ముఖ్యమైన విషయం ఏంటంటే, ఇప్పటివరకూ రాజకీయ పార్టీలు ఏవైనా సరే ఓటు ఉన్న పెద్దవాళ్ల కోసమే ఏదైనా సంక్షేమ పథకం ప్రవేశపెట్టడం మనం చూశాం. కానీ ఈరోజు జగనన్న ప్రభుత్వంలో ఓటు లేని చిన్న పిల్లలు కూడా, కడుపున పడ్డ బిడ్డ దగ్గరనుంచి బడికి పోయే బిడ్డ వరకూ కూడా చిన్న పిల్లల సంరక్షణ గురించి ఆలోచించి వాళ్లకు సంపూర్ణ పోషణ ప్లస్ అని, అమ్మ ఒడి ద్వారా వాళ్లకు చదువులు అని, విద్యా కానుక ద్వారా వాళ్లకు కావలసిన పుస్తకాలు, షూస్, ఏకరూపదుస్తులు, మాస్కులతో సహా అన్నీ చిన్న పిల్లలకు ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిది.

అంతేకాకుండా, ఇందాక ప్రతిపక్ష శాసనసభ్యులు (శ్రీమతి ఆదిరెడ్డి భవానిని ఉద్దేశించి) మాట్లాడుతూ వాళ్ల ప్రభుత్వంలో మహిళాసాధికారత ఎంతో జరిగిందని అంటున్నారు. దానికి మన పద్మావతిగారు కూడా మాట్లాడటం జరిగింది. మహిళా సాధికారత అంటే అమ్మా, మనం ఆడవాళ్లం, మగవాళ్లతో సమానంగా బయటికొచ్చి కష్టపడుతున్నాము. ఒక విధంగా చెప్పాలంటే వాళ్లకంటే ఎక్కువ. ఇప్పుడు ఆడపిల్ల బయటికొచ్చి ఉద్యోగం చేసి ఇంటికెళ్లి వంట చేసి పిల్లలను చూసుకుంటుంది. అంటే మనం వాళ్లకంటే ఎక్కువ కష్టపడుతున్నాము. అటువంటిది గత ప్రభుత్వంలో ఆడవాళ్ల పరిస్థితి ఏంటి అనుకుంటే ఇప్పుడు సభలో చాలామంది చెప్పారు. వారు చేసిన అక్రమాలను ప్రశ్నించిన ఎమ్మార్వోలను జుత్తు పట్టుకొని కొట్టడం మహిళా సాధికారత అని వారు చెబుతున్నారు. అంతేకాకుండా, అమ్మాయిల సెక్స్ రాకెట్ల గురించి అడిగిన రోజాగారిని ఇదే సభా సాక్షిగా ఏరకంగా అవమానించి ఈ సభ నుంచి బయటకు పంపించేసారు అనేది కూడా గతంలో వారి ప్రభుత్వంలోనే జరిగింది. అది కూడా వారు దృష్టిలో పెట్టుకోవాలి. గత ప్రభుత్వంలో ఆడవాళ్లమీద భౌతికంగా దాడులకు పాల్పడ్డారు. ఇప్పుడు మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పటికి కూడా, మాటల ద్వారా ఇప్పుడు ఏరకంగా ఆడవాళ్లను కించపరుస్తూ ఉన్నారో ఒకసారి మీరు చూసుకోవాలి. అవే మాటలు, అటువంటి పదజాలమే మీ కొడుకు మీద ప్రయోగిస్తే మీరు ఒప్పుకోగలరా? ఇప్పుడు పద్మావతిగారు చెప్పినట్లుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయని మేము అనుకొంటున్నాము. మీకు ఇంకా అని రాలేదు అని

మేము అనుకొంటున్నాము. మీరు ఇంకా గత ప్రభుత్వంలోనే, ఆ పార్టీలోనే ఉన్నారు కాబట్టి మీకు ఇంకా వాక్ స్వాతంత్ర్యం కూడా లేదు అని మేము అనుకొంటున్నాము. ఎందుకంటే ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ పేపర్‌ను పట్టుకుని మీరు అదే చదువుతున్నారు. మీ మనసు అంగీకరించకపోయినా మీరు దానినే చదివి వినిపించాలనే ప్రయత్నిస్తున్నారు కాబట్టి మీరు ఏ పరిస్థితిలో ఉన్నారో మాకు కూడా అర్థం అవుతోంది.

ఇకపోతే మద్యం గురించి మాట్లాడుతున్నారు. మద్యాన్ని దశల వారీగా అరికడతామని ఆరోజే జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పడం జరిగింది. ఆవిధంగానే ఇప్పుడు జరుగుతోంది. అది కూడా ఇప్పుడు మీరు చూస్తున్నారు.

ఇకపోతే పింఛన్ల గురించి మాట్లాడుతున్నారు. పింఛన్లు చాలామందికి తీసేశారు అని ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. మీరు గతంలో ఇచ్చిన పింఛన్లు, ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చిన తరవాత ఇచ్చిన పింఛన్లు ఒకసారి చూస్తే, పింఛన్లు ఇచ్చామో, తీసేశామో అన్నది మీకే తెలుస్తుంది. గతంలో 70, 80సంవత్సరాల ముసలివారు మీ దగ్గరకు పింఛనుకొరకు వస్తే జన్మభూమి కమిటీలను పెట్టుకుని, ఆ ముసలావిడ కొడుకు ఏ పార్టీలో తిరుగుతున్నాడు, వాళ్ల మనవడు ఏ జెండా పట్టుకున్నాడు, వాళ్ల ఇంటికి ఏ జెండా తగిలించి ఉంది అని చూసి అర్హులైన వాళ్లకి కూడా పింఛన్లు ఇవ్వకుండా పక్కన పడేసిన మీ ప్రభుత్వం ఎక్కడ, ఈ రోజు పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా నేరుగా వాళ్ల అకౌంట్లలోకి పథకాలు అందిస్తోన్న మా జగనన్న ఎక్కడ అని మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఈ విషయం మీరు బాగా గమనించుకోవాలి.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

అంతేకాకుండా, కొంచెం ముందు చూపు ఉన్నవారు అని మామూలుగా చెబుతూ ఉంటారు. ఏదో ఒకరోజు ఈ పరిస్థితి వస్తుంది, రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేస్తారు, ఏదో ఒకరోజు ఇక్కడ మూటా ముల్లె సర్దేసుకోవడం గ్యారెంటీ అని పాపం చంద్రబాబునాయుడుగారికి ముందే తెలిసి ఉంటుంది. అందుకే ఇక్కడ కాకుండా ఇల్లు హైదరాబాదులో కట్టుకున్నారు.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

తొందరలోనే వెళ్లిపోతామని ఆయనకు ఈ విషయంలో విజన్ ఉందని అనుకుంటూ ఉన్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఆడవాళ్ల గురించి చెప్పేటప్పుడు మామూలుగా ఆడవాళ్లు తలుచుకుంటే రాజ్యాలు కూలిపోతాయని చెబుతుంటారు. కానీ ఈరోజు నేను చెబుతున్నాను, ఆడవాళ్లు తలుచుకుంటే రాజ్యాలు మాత్రమే కాదు, రాజకీయాలు కూడా కూలిపోతాయి. ఈ రోజు రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలందరూ కూడా చెప్పుతో

కొట్టినట్లుగా సమాధానం చెప్పారు. రానున్న రోజుల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతూ ఉంటుంది. పాపం ఇప్పటికే ఆ ఉత్తర కుమారుణ్ణి చూసుకుని చంద్రబాబునాయుడుగారు ఏడవని రోజు అంటూ లేదు.

(సభలో నవ్వులు)

ఇలాంటి పరిస్థితుల్లో ఈరోజు కుప్పంలోని ప్రజలు మొత్తం ముంచేసిన పరిస్థితి. పాపం చంద్రబాబునాయుడుగారు ఎక్కడ ఉన్నారో, ఎంత బాధలో ఉన్నారో తెలియదు. ఏదేమైనప్పటికి కూడా జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వంలో ఆంధ్రా అక్క చెల్లెమ్మలందరూ కూడా చాలా సంతోషంగా ఉన్నారు. మా నియోజకవర్గంలోని అక్క చెల్లెమ్మలందరూ కూడా ఎప్పటికీ జగనన్నకు మేము ఉంటామమ్మా అని ఘంటాపథంగా చెబుతున్నారు.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

మా అందరి ఆశీస్సులు జగనన్నకు ఇవ్వమని చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర అక్కచెల్లెమ్మలందరి ఆశీస్సులతో, అందరి దీవెనలతో జగన్మోహన్‌రెడ్డిగారు పది కాలాల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఈ ప్రభుత్వంలో నేను ఒక ఎమ్మెల్యేగా ఉన్నందుకు ఒక ఆడపిల్లగా చాలా గర్వపడుతూ జగన్మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. థాంక్యూ సార్.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరుస్తూ జై జగన్ అన్నారు)

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి (SRI Y.S. JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ఈరోజు మహిళా సాధికారత మీద చర్చ జరుగుతోంది. అచ్చెన్నాయుడుగారు బిఏసీ సమావేశానికి వచ్చినప్పుడు చంద్రబాబునాయుడుగారు తొందరగా వస్తారేమోనని మహిళా సాధికారత మీద చర్చ జరుగుతున్నప్పుడు కూడా చంద్రబాబునాయుడుగారు సభలో ఉంటే బాగుంటుంది కదా అని కాసేపు డిలే కూడా చేశారు. అచ్చెన్నాయుడుగారేమో చంద్రబాబునాయుడుగారు ఇక్కడే ఉన్నారు, వచ్చేస్తారు అని చెప్పారు. బాగా డిలే చేసినా కూడా ఆయనైతే రాలేదు. మరి ఆయనకు ఉన్న కష్టమేంటో. మరి ఇక్కడ ఉన్నారో లేరో నాకైతే తెలియదు.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, మావాళ్లందరూ కుప్పం మునిసిపల్ ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్ అని అంటున్నారు. కానీ, మొత్తానికి అయితే ఆయన కనిపించలేదు. ఆ టాపిక్‌ను పక్కన పెట్టేసి ముందుకుపోతే అధ్యక్షా, అక్కచెల్లెమ్మల జీవితాలు బాగుపడాలని, మనసా, వాచా, కర్మణా వాళ్లకు మంచి జరగాలని ఆరాటపడుతోన్న ప్రభుత్వం మనది, మాది అని ఈ సందర్భంగా గర్వంగా చెబుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

మ.3.30

అక్కచెల్లెమ్మలు బాగుండాలని ఒక ఉద్యమంగా, ఒక విప్లవంగా మహిళా సాధికారతకు అర్థం తీసుకొని రావాలని వారు విద్యాపరంగా, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని గట్టిగా అడుగులు వేశాం. ఇందుకు సంబంధించి కొన్ని విషయాలను గౌరవ సభ ముందు ఉంచదలచుకున్నాను.

మహిళా సాధికారత చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఇది సువర్ణ అధ్యాయంగా లిఖించడం జరిగిందని, అక్కచెల్లెమ్మలకు అన్నగా, తమ్ముడిగా సగర్వంగా ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

'జగనన్న అమ్మఒడి' అనే ఒక పథకాన్ని తీసుకొచ్చాం. 44,50,000 మంది తల్లులకు, 85 లక్షల మంది పిల్లలకు ప్రతి సంవత్సరం పిల్లలను బడులకు పంపితే చాలు, వారు పనుల బాట పట్టకూడదు, బడి బాట పట్టాలి, పిల్లలను బడులకు పంపించాల్సిన బాధ్యత ఆ తల్లులపై భారంగా ఉండకూడదని, చిరునవ్వుతో ఆ పిల్లలను బడులకు పంపించాలని జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సంవత్సరానికి రూ.6,500 కోట్లు 44,50,000 మంది తల్లుల ఖతాల్లోకి నేరుగా వేస్తున్నాం. ఎక్కడా లంచాలు లేవు, ఎక్కడా వివక్షత లేదు, మన పార్టీ, వేరే పార్టీ అని ఎక్కడా తేడా కూడా లేదు, రాజకీయాలు లేవు, పారదర్శకంగా చేస్తున్నాం.

పిల్లలను బడులకు పంపించినందుకు ఈ రెండు సంవత్సరాల కాలంలో అక్కచెల్లెమ్మలకు రూ.13,022 కోట్లు వారి ఖాతాల్లో నేరుగా వేశాం. పిల్లలను బడులకు పంపించేలా ఈ పథకం ద్వారా గొప్ప విప్లవానికి నాంది పలికాం.

వైఎస్సార్ పింఛను కానుక గురించి మాట్లాడాలంటే కొద్దిసేపు క్రితం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన రాజమండ్రి ఎమ్మెల్యే గారు పెన్షన్ల గురించి మాట్లాడారు. గతంలో ఎటువంటి దారుణమైన పరిస్థితి ఉండేదంటే ఆనాడు పెన్షన్లు రావాలంటే జన్మభూమి కమిటీ సిఫారసు ఉండాలి, అందులో సభ్యులు సాక్షాత్తు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యకర్తలు. వారు పెన్షన్లు ఇచ్చేముందు అడిగే మొట్టమొదటి ప్రశ్న 'మీరు ఏ పార్టీవారు?'.

గతంలో ఎన్నికలకు ఆరు నెలల ముందు అక్టోబర్ 2018 దాకా ఎంతమందికి పింఛన్లు ఇచ్చారో చూస్తే పేరుకు 44లక్షలు, ఇచ్చింది 90 శాతం అంటే 39 లక్షల మందికి పింఛన్లు ఇచ్చారు. అది కూడా రూ.1,000లు. ఆనాడు నెలకు ప్రభుత్వానికి పింఛన్ల ఖర్చు రూ.400 కోట్లు వచ్చేది. ఈనాడు అక్షరాల 61,73,000 పింఛన్లు ఇస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇంతకుముందు సరాసరి 90 శాతం పెన్షన్లు ఇస్తుంటే ఈనాడు సరాసరి 98 శాతం పెన్షన్లు ఇస్తున్నాం. మేము అధికారంలో వచ్చిన మొట్టమొదటి నుంచి 61,73,000 మందికి రూ.2,250లు పెన్షన్ కింద ఇస్తున్నాం. ఆనాడు నెలకు రూ.400 కోట్లు ఖర్చు ఉంటే ఈనాడు ప్రభుత్వానికి నెలకు పింఛనుల ఖర్చు దాదాపు రూ.15,000 కోట్లు. 61,73,000 పెన్షనర్స్‌లో అక్షరాలా 36,70,000 మంది మహిళలున్నారు. 36,70,000 మంది మహిళల గురించే ఇప్పుడు మాట్లాడుతున్నాం. రూ.21,899 కోట్లు నేరుగా వారి చేతుల్లో పెట్టాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఆ డబ్బుల కొరకు ఎవర్నీ దేహీ అని అడగాల్సిన పని లేదు, నాయకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు, రూపాయి లంచం ఇవాల్సిన పనిలేదు, ఏ పార్టీ వారు అని అడగాల్సిన పనిలేదు. వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ ప్రతి నెలా ఒకటో తారీఖున, ఆ ఒకటో తారీఖు ఆదివారమైనా, సెలవు రోజు అయినా కూడా సూర్యోదయానికి ముందే నేరుగా వాలంటీర్ తలుపు తట్టి గుడ్ మార్నింగ్ అని చెప్పి చిరునవ్వుతో అక్కచెల్లెమ్మల చేతుల్లో, అవ్వల చేతుల్లో డబ్బులు పెట్టి వారి ఆశీస్సులు తీసుకొని బయలుదేరుతారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

మహిళా సాధికారతలో అడుగులు ముందుకు వేస్తూ వైఎస్సార్ ఆసరా పథకాన్ని తీసుకొచ్చాం. ఈ నాలుగేళ్ల కాలంలో 78,76,000 అక్కచెల్లెమ్మలకు జరిగే మేలు అక్షరాల రూ.25,517 కోట్లు నేరుగా స్వయం సహాయక సంఘాలకు వెళుతాయి. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఇప్పటికే రూ.12,750 కోట్లు నేరుగా వారి చేతుల్లో పెట్టాం.

వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా దాదాపు కోటి మంది అక్కచెలెమ్మలకు ఇప్పటిదాకా రూ.2,354 కోట్లు ఇచ్చాం.

ఎన్నికల వేళ గత పాలకులు డబ్బులు ఇస్తామని, రుణాలు మాఫీ చేస్తామని మోసం చేస్తే అప్పటివరకు ఉన్న సున్నా వడ్డీ పథకం సైతం అక్టోబర్ 2016 నుంచి ఇవ్వకుండా ఎగ్గొట్టేస్తే వీటి ఫలితంగా... పొదుపు సంఘాల గ్రూపుల నాన్ పెర్మార్మింగ్ అసెట్ (ఎన్‌పీఏ), ఔట్‌స్టాండింగ్స్ చూస్తే 18.36 శాతం ఎన్‌పీఏ పరిస్థితికి పోయింది. 'ఏ' గ్రేడ్‌లో ఉండాల్సిన సంఘాలు 'సి' గ్రేడ్, 'డి' గ్రేడ్‌కు దిగజారిపోయి మొత్తం పొదుపు సంఘాల వ్యవస్థ పూర్తిగా చతికిలపడిపోయింది. అలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్ ఆసరా పథకం ఆ అక్కచెల్లెమ్మలకు ఆక్సిజన్‌గా తోడుగా నిలిచిందని వారి అన్నగా, తమ్ముడిగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

మ.3.40

వైఎస్సార్ చేయూతః

వైఎస్సార్ చేయూత అనే పథకం ఏదో చేశామంటే చేశామన్నట్టు కాకుండా, ఏదో ఇచ్చామంటే ఇచ్చామన్నట్టుగా కాకుండా ఒకే అక్కకు వరుసగా క్రమం తప్పకుండా రూ.18,750లు ప్రతి సంవత్సరం ఇస్తూ నాలుగేళ్లపాటు ఇవ్వడం వలన ఆ అక్క ఆర్థికంగా వ్యాపారంలో నిలదొక్కుకునే పరిస్థితి క్రియేట్ అవుతుంది. ఈ వైఎస్సార్ చేయూత ద్వారా అక్షరాల 24లక్షల 56వేలమంది అక్కలకు 45సం.ల నుంచి 60సం.ల మధ్య వయసు ఉన్న వారికి ఇవ్వడం వలన వారు అత్యంత బాధ్యతాయుతంగా ఉంటారు. ఈ వయసులో ఉన్న అక్కల చేతుల్లో డబ్బు పెడితే వారి కుటుంబానికి ఎలా మంచి జరగాలి. వారి కుటుంబం బాగుపడటానికి ఏవిధంగా ఖర్చు పెట్టాలని ఆలోచన చేసే వయసు వారిది. అటువంటి అత్యంత బాధ్యతాయుతమైన వయసులో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్కలకు రెండు విడతలుగా ఇప్పటిదాకా 8,944కోట్ల రూపాయలు ఇప్పటికి రెండుసార్లు ఇవ్వడం జరిగింది. కేవలం డబ్బులు ఇచ్చేసి బాధ్యత నుంచి తప్పుకునే ఆలోచన చేయలేదు. వాళ్లు చాలా తెలివైన వాళ్లు. కచ్చితంగా వ్యాపారాలు చేసుకోగలుగుతారు. అయినప్పటికి ప్రభుత్వం తరఫు నుంచి వారికి సూచనలు, సలహాలు ఇచ్చే విషయంలో నాలుగు అడుగులు ముందుకు వేశాం. కేవలం డబ్బులు ఇవ్వడమే కాకుండా వివిధ కార్పొరేట్ సంస్థలతో మాట్లాడి టై అప్ చేశాం. బ్యాంకులతో మాట్లాడి టై అప్ చేశాం. రిలయన్స్, ఐటీసీ, ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్, హిందుస్తాన్ లివర్, అమూల్ ఇలా పెద్ద పెద్ద సంస్థలతో టై అప్ చేసి బ్యాంకులతో టై అప్ చేశాం. ఇలా టై అప్ చేసి గ్రామీణ ప్రాంతాల్లో వీళ్లందర్నీ డీలర్లుగా మార్చి వారితో రిటైల్ షాపులు కూడా పెట్టించాము. హిందుస్తాన్ లీవర్, ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్, ఐటీసీ, ఈ ప్రోడక్టులన్నీ వాళ్లు ఏజెంట్‌కి ఇచ్చే డబ్బులు కన్నా ఇంకా తక్కువ డబ్బుకు ఈ అక్కచెల్లెమ్మలకు ఇస్తూ, వాళ్లని కంపెనీ ఏజెంట్లుగా మారుస్తూ వాళ్లు వాళ్ల ప్రోడక్టులు అమ్మేట్లుగా రిటైల్ షాపులు పెట్టించి, వాళ్లకు అన్ని రకాలుగా తోడ్పాటు ఇవ్వడం వలన ప్రతి అక్క నెలకు అదనపు ఆదాయం రూ.7,000 నుంచి 15,000వరకు సంపాదించుకునే పరిస్థితి ఈరోజు వచ్చింది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి హర్షం వ్యక్తం చేశారు)

1,10,000 మంది అక్కచెల్లెమ్మలతో గ్రామీణ ప్రాంతాల్లో రిటైల్ షాపులు పెట్టారు. ఆవులు, గేదెల పెంపకం ద్వారా దాదాపుగా 1,34,103 మందికి మేలు జరిగింది. మేకలు, గొర్రెల పెంపకం ద్వారా మరో82,556 మందికి మేలు జరిగింది. అక్కచెల్లెమ్మలకు దాదాపుగా 3,40,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించాం. మహిళా సాధికారతను ఇంకా ఒకడుగు ముందుకు తీసుకువెళ్లాం.

వైఎస్సార్ జగనన్న కాలనీలుః

రాష్ట్రంలో దాదాపుగా 13వేల పంచాయతీలు ఉంటే ఈరోజు జగనన్న వైఎస్సార్ కాలనీలు అక్షరాల 17వేలు ఉన్నాయి. అక్షరాల 31,00,000 ఇళ్ల పట్టాలు వీళ్లకు ఇచ్చాం. 31,00,000 ఇళ్ల పట్టాలు అంటే కోటీ ఇరవై ఐదు లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇళ్లు కట్టించే కార్యక్రమం చేస్తున్నాము. ఒకేసారి ఇంతమందికి మేలు చేయడమంటే రాష్ట్ర జనాభాలో ఇది నాలుగింట ఒకవంతు. ఇప్పటికే ఇళ్ల స్థలాలు వారి చేతికి అందించాము. ఇందులో 15,60,000 ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. పనులు జరుగుతున్నాయి. ఒక్కసారి ఇంటి నిర్మాణం పూర్తి అయితే ఇంటి స్థలం విలువ, నిర్మాణం విలువ, ఆ తరవాత ఇంటికి సంబంధించిన మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీలు, కాలనీలు తయారైపోతే ప్రతి అక్కాచెల్లెమ్మలకు చేతిలో ఒక్కొక్కరికి రూ.5,00,000ల నుంచి రూ.10,00,000లు విలువ చేసే ఆస్తిని వారి చేతిలో పెడుతున్నాం.

మహిళా సాధికారత అంటే ఒక లెవల్‌లోకి తీసుకుపోవడం. 31,00,000మంది అక్కచెల్లెమ్మల్లో ఒక్కొక్కరి ఇంటి స్థలం విలువ, ఇల్లు కట్టిన తరవాత ఐదు లక్షలరూపాయల నుంచి పది లక్షల రూపాయలు అని అనుకుంటే దాని అర్థం ఈ అక్కచెల్లెమ్మల చేతుల్లో అక్షరాలా రెండు నుంచి మూడు లక్షల కోట్ల రూపాయల సంపదను వారి చేతిలో పెట్టినట్లు.

ఇలాంటి మంచి పథకం చేస్తున్నందుకు ఆశీర్వదించాల్సింది పోయి ఇంత మంచి పథకాన్ని సైతం అడ్డుకుని ఏకంగా కోర్టులను ఆశ్రయించి ఆపాలని చూడటం ధర్మమేనా అని అడుగుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు షేం షేం అని అన్నారు)

ఎక్కడ జగన్‌కి క్రెడిట్ వస్తుందో, ఇది జరగకూడదన్న దుర్బుద్ధితో ఇన్ని కుట్రలు పన్నుతున్నందుకు నిజంగా దేవుడు కచ్చితంగా మొట్టికాయలు వేయకుండా ఉంటాడా, కుప్పంలో అందుకనే మొట్టికాయలు వేశారు. మహిళా సాధికారతలో ప్రతి అడుగులోను అక్కచెల్లెమ్మలకు తోడుగా ఉన్నాం. పిల్లలను చదివించాలి. ఆ పిల్లలు బాగా ఎదగాలి, బాగా చదువుకోవాలి, పేదరికం నుంచి బయట పడాలి, చదువు ఒక్కటే పిల్లల తలరాతలు మార్చగలదు, పేదరికం నుంచి ఆ కుటుంబాలు బయటపడగలుగుతాయి. ఇది గట్టిగా నమ్మిన ప్రభుత్వమే మన ప్రభుత్వం. అందుకనే ఇంతకుముందు అరకొరగా ఫీజులు ఇచ్చామన్నట్టుగా కాకుండా, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకొచ్చాం. పిల్లలకు ఎంత అయితే ఫీజులు కట్టాలో ఆ మొత్తం ఫీజు అంతా ఎక్కడా కూడా బకాయిలు అనేవి ఏ కాలేజీకి లేకుండా ప్రతి క్వార్టర్‌కు, క్వార్టర్ అయిపోయిన వెంటనే ఫీజులు ఇచ్చేవిధంగా, ఆ ఫీజులు కూడా నేరుగా తల్లులకు ఇచ్చేట్టుగా, ఆ తల్లులే వెళ్లి ఫీజులు కట్టేట్టుగా, ఆ పిల్లల బాగోగులు చూసేట్టుగా, కాలేజీల్లో కూడా వసతులు అన్నీ బాగున్నాయా లేదా కూడా వాళ్లే చూసేట్టుగా జగనన్న విద్యా దీవెన

పథకాన్ని తీసుకువచ్చాం. అక్షరాలా 18,81,000మంది తల్లులకు 5,573కోట్లరూపాయలు ఇవ్వడం జరిగింది.

జగనన్న వసతి దీవెన :

పిల్లలను చదివించడం కోసం, పిల్లల బోర్డింగ్ మరియు లాడ్జింగ్ ఖర్చుల కోసం ఆ తల్లులు ఇబ్బంది పడకూడదు, ఆ పిల్లలు బాగా చదవాలి, ఆ చదువుల కోసం తల్లులు కూడా కష్టపడకూడదనే ఉద్దేశంతో ఆ తల్లులకు మంచి చేయాలనే ఉద్దేశంతో 15,57,000మంది తల్లుల ఖాతాల్లో ఇప్పటివరకు అక్షరాలా 2,270కోట్ల రూపాయలు జగనన్న వసతి దీవెన పథకం ద్వారా నేరుగా వేయడం జరిగింది. ఒక ఇంజనీరింగ్ చదువుతున్న పిల్లవాడికి సంవత్సరానికి బోర్డింగ్ మరియు లాడ్జింగ్ ఖర్చుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ కాకుండా, సంవత్సరానికి రూ.20,000లు రెండు దఫాలుగా ఇచ్చే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

మ.3.50

అధ్యక్షా విద్యార్థులను చదివించాలని, పేదల తలరాతలు మార్చాలని మనసా, వాచా, కర్మణా ఒక పెద్ద ఉద్యమానికి నాంది పలికామని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను. పిల్లాడు పుట్టక ముందు నుంచి అంటే తల్లి గర్భంలో ఉన్న పిల్లాడి గురించి, తల్లి గురించి ఆలోచన చేసి అడుగులు ముందుకు వేసే ప్రభుత్వం మాది. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం తీసుకువచ్చాం. దీని ద్వారా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా ఆరేళ్ల లోపు వయసున్న పిల్లలందరికీ కూడా, ఎందుకంటే ఎదుగుదల ఎక్కువగా ఉండేది ఆరు సంవత్సరాల కాలంలోనే కాబట్టి అటువంటి పరిస్థితుల్లో పిల్లలకు ఎటువంటి బ్రెయిన్ డ్యామేజ్ ఉండకూడదని ఆలోచన చేసి ఆరేళ్ల లోపు పిల్లలందరికీ కూడా పౌష్టికాహారాన్ని అందించడమే ధ్యేయంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం తీసుకువచ్చాం. ఈ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో సంపూర్ణ పోషణ ఇవ్వడమే కాకుండా అంగన్‌వాడీలన్నింటినీ ఫౌండేషన్ స్కూల్స్‌గానూ, శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్‌గానూ, ఫౌండేషన్ ప్లే స్కూల్స్‌గానూ పూర్తిగా మారుస్తూ అక్కడ కూడా ఇంగ్లీషు మీడియం తీసుకువస్తూ పిల్లలకు ఆ వయసులో పునాదులు వేసే కార్యక్రమం చేస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణీలు, బాలింతలు, ఆరేళ్ల వయసు ఉన్న పిల్లలు మొత్తం 30,16,000 మందికి మేలు జరుగుతోంది. ప్రతి ఏటా ఈ పథకం కోసం అక్షరాలా రూ.1990కోట్లు ఖర్చు అవుతోంది. ఇదే పథకానికి గత ప్రభుత్వం రూ.500కోట్లు కూడా ఖర్చు పెట్టేది

కాదు. ఈరోజు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం తీసుకువచ్చి అక్షరాలా రూ.1990కోట్లు ఖర్చు చేస్తున్నామని సగర్వంగా తెలియజేస్తున్నాను.

అంతేకాదు 77 గిరిజన ప్రాంతాలలో అక్కచెల్లెమ్మలకు మరికొంత పౌష్టికాహారం ఎక్కువగా అందించాలనే ఉద్దేశంతో వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ అనే పథకాన్ని తీసుకువచ్చి అక్కడ కూడా మేలు చేసే కార్యక్రమం చేస్తున్నాం. మహిళా సాధికారత, మహిళల గురించి ఆలోచన చేసే కార్యక్రమంలో ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వంగా ఎప్పుడూ అడుగులు ముందుకు వేస్తోంది.

వైఎస్సార్ కాపు నేస్తం అనే పథకం తీసుకువచ్చాం. ఐదు సంవత్సరాలపాటు కాపు అక్కలకు తోడుగా ఉంటూ వారిని నడిపించే కార్యక్రమం చేస్తున్నాం. ఇప్పటివరకు 3,28,000మంది అక్కచెల్లెమ్మలకు అక్షరాలా రూ.9,282కోట్లు ఇచ్చి మేలు చేశామని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఇదే డైరక్షన్‌లో అడుగులు ముందుకు వేస్తూ EBC(Economically Backward Classes), ఓసిలలో కూడా పేదలు ఉన్నారు. వాళ్లందరికీ కూడా మంచి చేయవలసిన అవసరం ఉందని గట్టిగా భావించి ఈ జనవరి 9వ తేది నుంచి అంటే నా పాదయాత్ర ముగిసిన రోజు జనవరి 9వ తేది. జనవరి 9న ఈబీసీ నేస్తం అనే కొత్త పథకానికి కూడా శ్రీకారం చుడుతున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, మహిళలు ప్రతి అడుగులోను ముందుకు రావాలి, మహిళలకు అన్ని రకాలుగా తోడుగా ఉండాలి, వాళ్లు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ప్రతి విషయంలో అడుగులు ముందుకు వేయాలి, వాళ్లకు అన్ని రకాలుగా చేయూత నివ్వాలనే ఉద్దేశంతో ఎప్పుడూ జరగని విధంగా మహిళలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తూ నామినేటెడ్ పదవులలోను, నామినేటెడ్ పనులలోను ఖచ్చితంగా ఇచ్చేట్టుగా చట్టం చేశాం. మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం మనది అని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మనందరి ప్రభుత్వంలోనే ఆంధ్రప్రదేశ్ కేబినెట్‌లో తొలిసారి హోంమంత్రిగా ఒక ఎస్సీ చెల్లికి స్థానం కల్పించాం. ఉపముఖ్యమంత్రిగా ఒక ఎస్టీ చెల్లికి స్థానం కల్పించామని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను. ఎమ్మెల్సీలుగా ఇద్దరు మైనారిటీ మహిళలను, ఒక బీసీ మహిళను కూడా తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చరిత్రలో తొలిసారి రాష్ట్ర ఎన్నికల

ప్రధాన అధికారిగా ఒక మహిళను నియమించాం. ఇది కూడా మన ప్రభుత్వంలోనే అని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, నామినేటెడ్ కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లలో మహిళలకు 51శాతం పదవులు ఇచ్చాం. మొత్తంగా రాష్ట్రంలో నియామకాలు జరిపిన కార్పొరేషన్ చైర్మన్లలో 202 చైర్మన్ల పదవులు ఇచ్చాం. అందులో 102 చైర్మన్ల పదవులు కేవలం అక్కచెల్లెమ్మలకు ఇచ్చాం అని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మొత్తంగా 1154 డైరెక్టర్ పదవులు ఇచ్చాం. వాటిలో 586 డైరెక్టర్ పదవులు అక్కచెల్లెమ్మలకు ఇచ్చాం. అంటే మొత్తం 1356 పదవులలో 688 పదవులు అక్కచెల్లెమ్మలకే ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా సగర్వంగా చెబుతున్నాను. అంతేకాకుండా మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయితీ చైర్మన్లు, మేయర్లు వీటిలో కూడా సగ భాగానికి పైగా అక్కచెల్లెమ్మలకే ఇచ్చామని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

నిన్న వచ్చిన ఫలితాలకు ముందే చట్ట ప్రకారం ఇవ్వాల్సింది 42శాతం అయితే మనం ఇచ్చినది 60.47శాతం అని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా 202 వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులలో సగంమంది అక్కచెల్లెమ్మలే ఉన్నారని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను. వాలంటీర్లుగా గ్రామాలలోను, నగరాలలోను సేవలందిస్తూ ప్రజలందరి మన్ననలు పొందుతున్నారు. వాలంటీర్లు దాదాపుగా 2.50లక్షల మంది ఉన్నారు. వారిలో 53శాతం నా చెల్లెళ్లే అని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఇటీవల జరిగిన జిల్లాపరిషత్తు చైర్మన్ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలోనే ఒక విప్లవం. 13 జెడ్పి చైర్మన్లలో 7మంది అక్కచెల్లెమ్మలే అని తెలియజేస్తున్నాను. 26మంది వైస్‌చైర్మన్లలో 15మంది అక్కచెల్లెమ్మలే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చాలామంది ఎమ్మెల్యేలు మగవాళ్లు ఉన్నారు. కొంచెం ఇబ్బందికర పరిస్థితి అయినా కూడా అందరూ మనసారా ఆశీర్వదిస్తారు, దీవిస్తారు అని అడుగులు ముందుకు వేస్తున్నాం.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం మనది అని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

సా.4.00

అధ్యక్షా, దిశ చట్టం చేసి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపడం జరిగింది. ఇది concurrent list లో ఉంది కాబట్టి చట్టం అన్నది పూర్తిగా మన చేతుల్లో ఉండదు. మనం చట్టం చేసి కేంద్రానికి పంపాలి. కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. వాళ్లు కొర్రీలు వేస్తున్నా కూడా ఆ కొర్రీలకు మనం రిప్లై ఇస్తున్నాం. It will take its own course, its own time. కానీ మనం చేయగలిగింది అంతా పూర్తి చేసి పంపించాం. దిశ చట్టం చేయడమే కాకుండా మొత్తంగా 18 దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాము. జిల్లాకు ఒకటే కాకుండా ఎక్కువ ఉండాలన్న ఉద్దేశంతో 18 దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాము. ప్రత్యేకంగా ప్రతీ జిల్లాలోనూ కోర్టుల్లో ప్రత్యేక ప్రాసిక్యూటర్లను నియమించాము. వేగవంతంగా పనులు జరిగేందుకు ఫోరెన్సిక్ ల్యాబ్‌లను తీసుకు వచ్చే కార్యక్రమం, ప్రత్యేక కోర్టులను నియమించే కార్యక్రమంలో అగ్రెసివ్‌గా అడుగులు ముందుకు వేశాం. ప్రతీ జిల్లాకు ఒక ప్రత్యేక కోర్టు ఉండాలనే ఉద్దేశంతో అడుగులు ముందుకు వేస్తున్నాం. ఇది పూర్తిగా మన చేతుల్లో ఉన్న అంశం కాదు. హైకోర్టు చీఫ్ జస్టిస్ గారి చేతుల్లో ఉన్న అంశం కాబట్టి చీఫ్ జస్టిస్ గారిని కూడా పలు సందర్భాల్లో కలిసి ఆయనను కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని వేగవంతంగా అడుగులు ముందుకు వేస్తున్నాం.

దిశ యాప్ తీసుకుని వచ్చాము. ఈరోజు దాదాపుగా 90 లక్షల మంది అక్క చెల్లెమ్మల సెల్‌ఫోన్లలో దిశ యాప్ ఉంది. ప్రతీ అక్క, చెల్లెమ్మ బయటకు పోయేటప్పుడు ఫోన్ తీసుకుని వెళితే వారితోబాటు దిశ యాప్ చేతుల్లో ఉంటే ఏకంగా ఒక అన్న తోడుగా నడిచినట్లుగానే ఉంటుంది. ఏ అక్క చెల్లెమ్మ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నా ఒక ఎస్‌ఓఎస్ నొక్కినా లేదంటే ఫోన్‌ని ఐదుసార్లు షేక్ చేసినా పది నిమిషాల్లో పోలీసులు వచ్చేస్తున్నారు. ఇప్పటిదాకా దిశ యాప్ ద్వారా 6880 మందిని పోలీసులు ఇంటర్వీన్ అయి కాపాడగలిగారని ఈ సందర్భంగా సగర్వంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, మహిళా సాధికారతలో ఇంకా అడుగులు ముందుకు వేశాము. మద్య నియంత్రణ తీసుకుని వచ్చాం. లాభాపేక్ష ఉంటే బెల్ట్ షాపులు తీసేయలేమని ఏకంగా ప్రైవేటు షాపులు లేకుండా చేశాము. గత ప్రభుత్వ హయాంలో వీధికొకటి దాదాపుగా 44,000 బెల్టుషాపులు ఉంటే అవన్నీ పూర్తిగా తీసివేశాం. మద్యం దుకాణాల సంఖ్య ఇంతకు ముందు 4,380 ఉంటే దానిని 2934కి తగ్గించడం జరిగింది. గతంలో మద్యం దుకాణాల పక్కనే పర్మిట్ రూములు ఉండేవి. అక్కడే కూర్చుని తాగేవాళ్లు. అక్కచెల్లెమ్మలెవరైనా ఆ దారిలో 20, 30 మంది తాగే వాళ్ల మధ్యలో నుంచి వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడే పరిస్థితి అప్పట్లో ఉండేది. అటువంటి పర్మిట్ రూములన్నీ పూర్తిగా రద్దు చేశాం. మహిళలకు ఇబ్బంది కలిగించే పరిస్థితి నుంచి పూర్తిగా మార్చే దిశలో అడుగులు వేస్తున్నాము. మద్యం దుకాణాలు రాత్రి 8.00 గం.లు దాటితే మూసేసే కార్యక్రమం కూడా ప్రస్తుతం జరుగుతోంది.

అధ్యక్షా, ఇవన్నీ కాకుండా ఇంకా అడుగులు ముందుకు వేసి మద్యాన్ని నియంత్రిస్తూ మద్యం తాగించే కార్యక్రమం తగ్గించాలనే ఉద్దేశంతో మద్యం ముట్టుకుంటే షాక్ కొట్టే విధంగా రేట్లు పెంచాం.

వీటి ఫలితంగా గతంలో చంద్రబాబు నాయుడు గారి హయాంలో నెలకు 34 లక్షల IMFL కేసులు అమ్మే పరిస్థితి ఉంటే ఈరోజు కేవలం నెలకు 21 లక్షల నుంచి 22 లక్షల మధ్యలో అమ్మకాలు జరుగుతున్నాయి. గతంలో బీర్లు 17 లక్షల కేసులు అమ్ముతుంటే ఈరోజు కేవలం 7 లక్షల కేసులు మాత్రమే అమ్మే పరిస్థితి ఉంది. ఇవన్నీ చేశాము కాబట్టే మద్యాన్ని నియంత్రించగలిగామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ప్రతీ అడుగులో అక్క చెల్లెమ్మలకు మంచి జరగాలి, అక్క చెల్లెమ్మలకు ఏమి చేస్తే మంచి జరుగుతుందనే దిశలోనే అడుగులు వేస్తూ ముందుకు పోవడం జరిగింది. మహిళల భద్రత కోసం ప్రతీ గ్రామ సచివాలయంలోనూ, ప్రతీ వార్డు సచివాలయంలోనూ మహిళా పోలీసులు గ్రామాల్లోనే ఉన్నారు. ఇదొక పెద్ద విప్లవాత్మకమైన మార్పు. మన గ్రామంలోనే మహిళా పోలీస్ మనకు కనిపిస్తున్నది. లా అండ్ ఆర్డర్‌కి టాప్ మోస్ట్ ప్రయారిటీ ఇస్తున్నాం కాబట్టే మహిళలపై జరిగే నేరాల మీద వేగంగా స్పందించి అరికట్టగలుగుతున్నాము. మహిళలమీద నేరాలపై చర్యలు తీసుకునే విషయంలో గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి మహిళా భద్రత విషయంలో ఎంతటి వ్యత్యాసం ఉందో కొన్ని ఉదాహరణలు చెబుతాను.

దేశంలోనే ఒక విప్లవంగా దిశ యాప్‌ను రూపొందించి ఇప్పటి వరకూ దాదాపుగా 90 లక్షల డౌన్‌లోడ్స్ జరిగేలా చేసిన ప్రభుత్వం మనది అని ఈ సందర్భంగా సగర్వంగా తెలియచేస్తున్నాను. గత ప్రభుత్వంలో 60 రోజుల్లో సెక్సువల్ నేరాల మీద పోలీసు దర్యాప్తు చేసిన సందర్భాలు కేవలం 14.50 శాతం మాత్రమే కానీ మన ప్రభుత్వంలో 93.60 శాతం అని సగర్వంగా తెలియచేస్తున్నాను. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే నెం.1 గా ఉంది. ఈ విషయంలో జాతీయ సగటు ఎంతని చూస్తే కేవలం 40 శాతం మాత్రమే ఉంది. అంటే జాతీయ సగటు కన్నా ఎక్కువ ఉంది. మహిళల మీద ఎవరైనా అకృత్యాలు చేస్తే వేగవంతంగా నిందితులపై చర్యలు తీసుకునే దిశలో అడుగులు ముందుకు వేసే కార్యక్రమం జరుగుతోంది. 2014–2019 మధ్య కాలంలో రేప్, మర్డర్ కేసుల్లో దర్యాప్తు ఏకంగా సగటున 318 రోజులు పడితే మన ప్రభుత్వంలో కేవలం 42 రోజులకే తగ్గించామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అంటే ఎక్కడైనా పొరపాటున రేప్ జరిగితే 42 రోజుల్లోనే విచారణ పూర్తి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గ్యాంగ్‌రేప్ విచారణకు గత ప్రభుత్వంలో సగటున 257 రోజులు పడితే ఈరోజు మన పరిపాలనలో కేవలం 42 రోజులకు తగ్గిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, పోక్సో చట్టం ప్రకారం దర్యాప్తునకు గత ప్రభుత్వంలో సగటున 175 రోజులు పడితే ఇదే పోక్సో చట్టం ప్రకారం దర్యాప్తునకు ఈరోజు మన ప్రభుత్వంలో 41 రోజులకు తగ్గిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రేప్ కేసుల మీద విచారణ గత ప్రభుత్వంలో సగటున 261 రోజులు పడితే మన ప్రభుత్వంలో అది కేవలం 47 రోజులకు తగ్గిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వంలో సెక్స్యువల్ అఫెండర్స్ జియోట్యాగింగ్ అనే మాట లేదు. ఆ ప్రసక్తే లేదు. ఈరోజు

2,17,647 మంది సెక్స్యువల్ అఫెండర్స్‌కి జియోట్యాగింగ్ చేశామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మ.4.10

అంటే వాళ్లు ఎక్కడికిపోతున్నాకూడా పోలీసులు చూస్తున్నారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్క పోలీసు స్టేషన్‌లో కూడా ఉమెన్ హెల్ప్ డెస్క్‌లు లేవు. మహిళలు ఎక్కడైనా పోలీసు స్టేషన్లకు వెళితే ఎక్కడా కూడా ఆడవాళ్లతో ఎట్లా మాట్లాడాలి, ఎక్కడా కూడా ఉమెన్ హెల్ప్ డెస్క్‌లు లేవు. ఈ రోజు ప్రతి ఒక్క పోలీసు స్టేషన్‌లోనూ మహిళా అధికారి రిసెప్షన్‌లో ఉండి, అక్క చెల్లెమ్మలకు తోడుగా అన్ని రకాలుగా వాళ్లకు అండగా నిలిచే కార్యక్రమాలను చేస్తున్నాము. గత ప్రభుత్వంలో క్రైమ్–సి మేనేజ్‌మెంటు కొరకు ఒక్కటి కూడా ఎక్విప్డ్ వెహికల్ లేదు. ఈరోజు మన ప్రభుత్వంలో క్రైమ్–సి మేనేజ్‌మెంటు కొరకు ఏకంగా 18 వాహనాలను తీసుకొచ్చాము. ఆ 18 వాహనాలు ఈరోజు డెడికేటెడ్‌గా పోలీసు స్టేషన్లలో ఉన్నాయి. మహిళాపక్షపాత ప్రభుత్వంగా మనం అమలు చేస్తున్న కార్యక్రమాల ద్వారా 21వ శతాబ్దపు భారతీయ మహిళ మన రాష్ట్రం నుంచే ఆవిర్భవిస్తుందని సగర్వంగా తెలియజేస్తున్నాను.

స్వేచ్ఛా కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 10,388 పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అక్షరాలా 10 లక్షల మందికి పైగా టీనేజ్ బాలికలు అంటే నా చిట్టి తల్లులకు, నాణ్యమైన బ్రాండెడ్ శానిటరీ న్యాప్‌కిన్స్‌ను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం కూడా మన ప్రభుత్వంలోనే ప్రారంభించామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా 56,703 ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు ఇతర విద్యా సంస్థలు వీటన్నింటిలో కూడా 'మన బడి – నాడు నేడు కార్యక్రమం' ద్వారా ముమ్మరంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల నాణ్యతను పెంచుతున్నాము. ఆ కార్యక్రమంలో భాగంగా ఒక క్రిటికల్ ఐటెమ్ ఏమంటే టాయిలెట్లు. ఎందుకంటే ఈ టాయిలెట్లనేవి సరిగ్గా లేకపోతే ఆడపిల్లలు బడులు మానివేసే పరిస్థితిని గతంలో చూశాము ఎప్పుడూ చూస్తూనే ఉన్నాం. కానీ ఎవ్వరూ పట్టించుకున్న పరిస్థితి లేదు. దానిని పూర్తిగా మార్చాలనే దృక్పథంతో అడుగులు వేసిన ప్రభుత్వం మన ప్రభుత్వం. ఈరోజు నిరంతర నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లను నాడు నేడు కార్యక్రమంలో భాగంగా బాలికల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్నాము. అందులో భాగంగా ఇప్పటికే మొదటి దశలో 15,715 పాఠశాలల్లో నాడు నేడు కార్యక్రమం క్రింద కార్యక్రమాలన్నీ చేయడం మొదలు పెట్టాము. మొదటి దశ పూర్తయ్యింది. జూలై 2023 నాటికి అన్ని పాఠశాలల నిర్మాణాలు పూర్తవుతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. టాయిలెట్ల నిర్వహణ విషయంలో కూడా పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ పర్యవేక్షణలో హెడ్ మాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాము. ఇదంతా మనసుతో చేశాము. మహిళలు ప్రతి రంగంలోనూ ఎదగాలన్న సంకల్పంతో చేశాము. కాబట్టే దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనల వల్ల ఏ ఎలక్షన్‌కి వెళ్లినా కూడా ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ గొప్పగా విజయం సాధించే పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. కుప్పం లాంటి చోట కూడా అక్కచెల్లెమ్మలు ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకే బ్రహ్మారథం పట్టారు, దీవించారనడానికి

ఇదొక్కటే నిదర్శనం. కనీసం చంద్రబాబు నాయుడుగారికి ఇప్పటికైనా అర్థమైతే అక్కచెల్లెమ్మల విషయంలో తానెలా ఉన్నాడు, మనమెలా ఉన్నాము, ఎలా ఉండాలనేది తనకు ఇప్పటికైనా అర్థమైతే సంతోషం. ఈ మాట నేను ఎందుకు చెబుతున్నానంటే కుళ్లు, కుట్రలతోనూ ఇళ్ల పట్టాలు సైతం అక్కచెల్లెమ్మలకు ఇవ్వకుండా, కేసులు వేయించి ఇబ్బందులు పెట్టే పరిస్థితుల నుంచి ఇప్పటికైనా జ్ఞానోదయం అవుతుందేమో, దేవుడు మొట్టికాయలు వేశాడు కాబట్టి ఇప్పటికైనా బుద్ధొస్తుందేమో, కనీసం ఇప్పటికైనా తను చేసిన తప్పులు తనకు అర్థమవుతాయోమోనని ఆశిస్తున్నాను.

మొన్న 13 చోట్ల ఎన్నికలు జరిగాయి. 12 మునిసిపాలిటీలు, ఒక కార్పొరేషన్ పరిధిలో ఎన్నికలు జరిగితే 12 చోట్ల వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ, కేవలం ఒక్క చోట మాత్రమే తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. ఒక్కచోట కొండపల్లిలో టై అయ్యింది. మిగిలినవన్నీ క్లీన్‌స్వీప్. టై అయినది ప్రక్కన పెడితే 12లో ఒకటి వాళ్లు గెలిచారంటే దాని అర్థం 97 శాతం లేక 93 శాతం ఓట్లు మాకు వచ్చాయి. 14 చోట్ల వార్డు సభ్యులకు ఎన్నికలు జరిగితే కేవలం రెండు చోట్ల మాత్రమే తెలుగుదేశం పార్టీ గెలిచింది. ఓట్‌షేర్ చూసినట్లయితే, గతంలో 2019లో మనం అధికారంలోకి వచ్చినప్పుడు 50 శాతం ఓట్‌షేర్ వస్తే, వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ వీక్‌గా ఉందని తెలుగుదేశంపార్టీ అనుకుంటున్న నగర పంచాయతీల్లోనే ఈరోజు ఓట్‌షేర్ 55.77 శాతం నిన్న జరిగిన ఎన్నికల్లో మనకొస్తే, తెలుగుదేశం పార్టీకి కేవలం 34.2 శాతం వచ్చినట్లు కనిపిస్తోంది. ఈ విషయాలన్నీ ఎందుకు చెబుతున్నామంటే ఇప్పటికైనా ఒక ప్రతిపక్షంగా కన్‌స్ట్రక్టివ్ అపొజిషన్ పార్టీగా ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు నాయుడు గారు గుర్తిస్తారేమోనని, ప్రజలను ఇబ్బంది పెట్టకుండా, ప్రతి సందర్భంలో కోర్టులను ఉపయోగించకుండా, కోర్టుల ద్వారా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా, కనీసం ఇప్పటికైనా ఆయనకు జ్ఞానోదయం కలుగుతుందేమోనని ఈ విషయాలన్నీ చెప్పడం జరిగింది. ఆయన కూడా ఇక్కడ సభలో ఉంటే బాగుండేది. ఇవన్నీ ఆయన కూడా వినుంటే బాగుండేది. కానీ, దురదృష్టవశాత్తూ ఆయన ఇక్కడ లేడు. ఆయన లేకపోయినా ఖచ్చితంగా టీవీలో చూసే ఉంటాడు, చూస్తుంటాడని అనుకుంటున్నాను. కనీసం చూస్తే జ్ఞానోదయం కలుగుతుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9.00AM tomorrow.

(The House then adjourned at 4.18PM to meet again at 9.00AM on Friday, the 19th November, 2021)

***

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”